


16-2-68
ఆంధ్ర
సచిత్రవార
పత్రిక
40 పైసలు


కుటుంబసమేతంగా చూడతగిన చిత్రం
వస్తూంది!
మాటలు..
భమిడిపాటిరాధాకృష్ణ
సంగీతం...
సుదర్శనం
పాటలు...
కొసరాజు
సి.నారాయణరెడ్డి
దాశరథి
ఛాయ...
బాలకృష్ణ
AZAM ARTS
MADRAS
ఆజేమ్ ఆర్ట్సు
తల్లిప్రేమ
CH.E.PRASAD
నిర్మాత. M. ఆజేమ్. దర్శకత్వం. శ్రీకాంత్
పూర్ణా రిలీజ్
GOTETI

మా రంగుల చిత్రము

మా అనుభవపూర్వకమైన నిజమైన ఈచిత్రములను ప్రవేశపెట్టియున్నాము. నిజమైనదని కనిపెట్టవలెనన్న మా రంగుల చిత్రమును చూడండి. ఈ చిత్రము ఇండియాలో అన్ని స్థలములలో ప్రవేశపెట్టియున్నాము. జి.కె. మూర్తి విజయవాడలో ప్రవేశపెట్టబడినది. మేము ప్రవేశపెట్టిన చిత్రములను చూడండి. ఆ స్నేహితుని చిత్రమును క్రింద ప్రచురించియున్నాము.



వాడుటకు పూర్వము — 20 దినముల అనంతరము — 40 దినముల అనంతరము — 70 దినముల అనంతరము

K. భీమరాజు
మద్రాసు.

నా స్నేహితుల ఆలోచనపూర్వకముగా మీ "జీవన్‌టోను"ను 7డబ్బాలు (70 దినములకు) వాడినపిమ్మట నా బరువు 110 పౌనులనుండి 165 పౌనులవరకు హెచ్చినది. దానికి మిగుల కృతజ్ఞుణ్ణి. మీరు చెప్పినట్లు వాడుటకు ముందును వాడిన తరువాతను తీసిన చిత్రములను పంపియున్నాను.

జీవన్‌టోనులో మాంసపుక్రొవ్వు చేరియుండుటవలననే మంచి పుష్టియు, బరువును, యిచ్చుచున్నదని చెప్పబడుచున్నది. అది చాల పొరపాటు. దీనిలో మాంసపుక్రొవ్వు చేరి వుండదు. మంచి విలువగల మూలికలు మాత్రము చేర్చబడినది. "జీవన్‌టోన్" వాడుటవలన తటాలున ఎక్కువ పుష్టియు, బరువును ఏర్పడుచున్నది. కాని అది ఆరోగ్యకరమైనదికాదని కొంతమంది చెప్పుచున్నారు.


జీవన్‌టోన్ వలన లాభములు

ఎంత మంచి ఆహారము భుజించినప్పటికిని శరీరము పుష్టిగా లేకున్నను, పెరుగుదల లేనప్పటికిని, అజీర్ణము, అలసట, శక్తిలేకుండుట, యౌవనము మారి ముసలివారుగా కనబడుట, శరీరము చెడుట, స్పృహ తప్పుట, మొదలగు వానికి "జీవన్ టోనును" వాడి మంచి ఫలమును పొందవచ్చును. జీవన్‌టోనును కొన్ని దినములు వాడుచు వచ్చిన అతి త్వరలో లావు, బరువు మంచి పుష్టియు కలుగుట నిశ్చయము. (కొంతమంది చెప్పినట్లుగా ఇది అన్నిరకముల వ్యాధులకు ఉపయోగపడదు.) అవసరమైన బరువును, లావును లభించినపిమ్మట వెంటనే వాడుటను నిలుపవలెను. ఎక్కువ లావును, బరువును వున్నవారు దీనిని వాడకుండుట మంచిది. అనేక మందులు ఉపయోగించియు ప్రయోజనము లేనివారు ఒకసారి జీవన్‌టోనును ఉపయోగించండి. ... ... 454 గ్రాముల వెల రూ. 10/-

పురుషులు మాత్రము వాడవలసిన మాత్రలు:— దీనిని వాడిన 10 రోజులకే ఫలమును యిచ్చును. ఎక్కువ శక్తిగల మాత్ర 60 ఏండ్ల వయస్సుగలవారికి కూడ ఈ మాత్రల మూలముగా లాభము కలుగుచున్నది.... కోర్సు వెల రూ. 15/- ఈ మాత్రలను జీవన్‌టోనును ఒకేసారి వాడిన మంచి ఫలమును యిచ్చును.

"స్కిన్‌లీవ్స్" "స్కిన్‌లీవ్స్" ఉపయోగించి, మొటిమలు, తెగిన గాయము, అమ్మవారి మచ్చలు, తేమలు, చెమటకాయలు...... మొదలగువానిని పోగొట్టి అందమైన ముఖమును పొందండి. 1 సీసా వెల రూ. 12/-

జ్యోతి హాస్పిటల్. రిజిస్టర్డు నెం. 218726—పోస్టు బాక్సు నెం. 1413 — ఫోన్ 440206
32. వెంకటనారాయణరోడ్డు, టి. నగరు, మద్రాసు-17.


పద్మశ్రీ N.T. రామారావు
నటించిన చిత్రం!
పత్రికలు ప్రశంసించిన
మేటి చిత్రం!
ఆంధ్రసచిత్రవార పత్రిక
ఆంధ్రప్రభ వారపత్రిక
జనశక్తి
శ్రీ లక్ష్మీనారాయణ ప్రొడక్షన్స్ వారి
చిక్కడు దొరకడు
నిర్మాతలు:
పొట్లూరి వెంకటనారాయణరావు, కుదరవల్లి సీతారామస్వామి
దర్శకత్వం: బి. విఠలాచార్య

ఉత్తరాలు

క థ లు

5—1—68 నాటి పత్రికలోని "ఇది సమయం కాదు" కథగా తోచదు. 'నా పూరు నాకేమి యిచ్చింది?' అని అంతరాత్మని ప్రశ్నించుకున్నప్పుడు కొందరిలో ఉద్భవించే మూగవేదనకి రూపకల్పన. వ్యక్తావ్యక్తంగా ఆ విషాదాన్ని పఠితలోకానికి పంచిపెట్టడంలో— కొలకలూరి— ప్రతిభచూపడం ఈ నాడు కొత్త విషయం కాదు. కాకపోతే రచనలో, సెంటిమెంటలిజం పాలు ఎక్కువై కొన్ని ఘట్టాలు కొంచెం అతిగా ఉన్నట్లనిపించడం మినహా— రచయిత అభినందనీయుడు.

శ్రీపాద రామమోహనశాస్త్రి, (విశాఖ)

* * *

5—1—68 పత్రికలో అన్ని కథలు చాల బాగున్నాయి. ఈవారంతో సీరియలు కథ 'ఆడది' సుఖాంతంతో సమాప్తం చేశారు. నాకొక సందేహం. ప్రశ్నావళి కె. రామలక్ష్మిగారూ, 'ఆడది' రచయిత్రి కె. రామలక్ష్మిగారు ఒకరేనా. కథ మొదటినుంచి నవ్వినవ్వుగా బాగా నడిచింది. రచయిత్రిగారికి మాకు నా ధన్యవాదాలు. పోతే ఈ వారం కార్టూన్సు ముఖ్యంగా 2 బాగున్నాయి. బాలాజీగారిది, ఇ.వి.ఆర్. గారి కార్టూన్లు కడుపుబ్బ నవ్వు తెప్పించాయి. మళ్లీ సంక్రాంతికోసం ఎదురుచూస్తున్నాం.

కె. ఎస్. కాంతి, (మహాభ్ ఖండ్ (గోకిడ్కు)

* * *

వ్యా సా లు

ఈవారం ముఖచిత్రం కూడ బాగుంది. ఇటువంటి ముఖచిత్రాలకు పత్రికయే ప్రముఖస్థానం సంపాదిస్తుంది.

కొత్త శీర్షిక "నా అనుభవాలు" మాలాంటి కాలేజీ విద్యార్థులు చదవటానికి చాల యింటరెస్టింగ్‌గా యుంటుంది. మిస్ వరల్డ్‌గా ఎన్నికైన తరువాత ఆమె ఎంతగా మారిందో ఆమె అనుభవాలే తెలియచేస్తున్నయ్. ఆమె తన బాయ్‌ఫ్రెండ్స్‌తో గడిపిన పడకగది రహస్యాలు, క్లబ్ రహస్యాలు, ట్రైనులో ఒంటరిగా వున్నప్పటి విశేషాలు చదవటానికి కొంచెం ఎబ్బెట్టుగా తోచింది. రీటాఫరియా అనుభవలన్నీ తన బాయ్‌ఫ్రెండ్స్‌తో జరిగినవే గాని యింకెరితోను లేదనుకుంటాను. ఏమైనా నిర్భయంగా జరిగింది జరిగినట్లుగ వ్రాస్తున్నందుకు ఆమెను అభినందించవలసి యుంది.

బద్ది నాగేశ్వరరావు (అనకాపల్లి)

పై వారం!

కాలం కదిలింది

అధికారి

మరణం ధ్రువమ్

★

ఎన్నో ఇతర ఆకర్షణలు!

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 16—2—'68
శ్రీప్లవంగనామ సం॥ మాఘమా॥ బహుళ విదియ

సంపుటము : 60 సంచిక : 24

స్థాపితము:
1908

గౌరవ సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
4, తంబుచెట్టి వీథి, మద్రాసు-1

పోస్టుద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక


తాష్కెంట్ ఒప్పందాన్ని మీరు గవురవించాలి
తాష్కెంట్ ఒప్పందం
సుస్వాగతం
ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా కేరళ కమ్యూనిస్టుల
నిప్పుల
కల్లోలం
మనం కలిసి ఉండుందామా!
మన అభిరుచులు ఒకటైతేనే
స్వతంత్ర
జనసంఘ్
జనసంఘం, స్వతంత్ర పార్టీలు ఏకమవ్వులా!
దారిద్ర్యం
క్రూర మృగాన్ని తుడిచిపెట్టడం మీద అతని క్షేమం ఆధారపడి వుంటుంది

కాంగ్రెసు నేర్చుకున్న గుణపాఠం ఏమిటి?

ఈ వారం అంతా సంబరమే. శ్రీ కొసిజిన్ రాక మార్షల్ టిటో పర్యటన ప్రాముఖ్యతని తగ్గించిందనే చెప్పాలి. మార్షల్ టిటో ప్రపంచానికి ఆర్థిక, పారిశ్రామిక రంగాలలో మార్గదర్శకులయిన త్రిమూర్తులలో ఒకరయినప్పటికీ ఇంతపని జరిగింది.

కార్యక్రమాలు

రాజధానికి విదేశప్రముఖులు రావటంలో వింతకాదు, వారికి లభించే స్వాగతాలు ఇక్కడ 'అధికార-జీవితం'లో ఒకభాగం అయిపోయాయి. ఇక్కడివారు కూడా వారికి ఒక కార్యక్రమం తయారుచేసిపెట్టారు. రాజఘాట్‌కివెళ్ళి అంజలి సమర్పించటం అత్యవసరకార్యాలలో ఒకటి. ఈమధ్య ఢిల్లీ విశ్వవిద్యాలయంలో డాక్టరేటు ఇవ్వటంకూడా పరిపాటి అయిపోయింది.

టెక్నాలజీ

ప్రధానమంత్రి శ్రీ కోసిజిన్‌ని విమానాశ్రయంలో హిందీ ఉపన్యాసంతో స్వాగతం పలికారు. మధ్యమధ్య 'టెక్నాలజీ' అనేమాట వాడకుండా ఉండలేకపోయారు. శ్రీ కొసిజిన్‌కి ఇంగ్లీషురాదు కాబట్టి రష్యన్‌లో మాట్లాడారు. అనువాదకుడు దానిని వెంటనే చక్కటి ఇంగ్లీషులోకి తర్జుమాచేశారు.

ఖర్చులు ఎందుకు?

లోటుదారీ ద్రవ్యవిధానం రద్దుచెయ్యకపోయినా దానిని ప్రభుత్వం పలుకుబడిని ఎక్కువ చెయ్యటంకోసం విరివిగా వాడటం జరిగింది. రిపబ్లిక్ దినం వేడుకలకి డబ్బుని మంచినీళ్లలాగ వాడారు. కొన్నిలక్షలు ఖర్చు అయి ఉంటాయి. దీపాల అలంకరణలు బ్రహ్మాండంగా జరిగాయి. రిజర్వుబ్యాంకు, స్టేటుబాంకు, ఎల్. అయి. సి. కట్టడాలతోసహా అన్ని ప్రభుత్వభవనాలనీ దీపాలతో అలంకరించేశారు. జాతీయంకానున్న వసుకున్న ప్రయివేటు రంగం బాంకులుకూడా ఈపద్ధతినే అనుసరించాయి. శ్రీమతి గాంధీ ప్రభుత్వం ఏమి సాధించినందుకు ఈ వేడుకలు జరుపుతున్నట్లు? బహుశ, ఆమె కుమారుడు ఒక ఇటాలియన్ అమ్మాయిని వివాహం చేసుకొనపోతున్నందుకా? ఈ సంబరాలు రష్యా సంబరాల అనుసరణలు. కానీ, కొంచెం నకిలీ అనుకరణ అనే చెప్పాలి — ప్రదర్శనలలో మారణయంత్రాలని ఒకవయిపు చూపించారు. మరొకవయిపు జానపద నృత్యాలని చూపించారు. నాగాలుకూడా ఈ ఆటలలో పాల్గొన్నారు.

సోషలిజంలో దొంగలు

ఊరేగింపు ముందు రాష్ట్రపతి కొందరు వ్యక్తులని బందిపోటు దొంగలని ధైర్యసాహసాలతో ఎదుర్కొన్నందుకు పతకాలు బహూకరించారు. సోషలిస్టు విధానం తర్వాతకూడా ఈదేశంలో దొంగలు ఉండటం శ్రీయుతులు కొసిజిన్, టిటోలకి వింతగా తోచిఉండవచ్చు.

ఊరేగింపులలో వాహన ప్రదర్శనలు పరిపాటి అయిపోయాయి. అన్నిరాష్ట్రాలూ తమ ప్రదర్శనలు చూపించాయి. ఒక్క మదరాసువితప్ప తక్కిన వాటి బళ్ళన్నీ హిందీ, ఇంగ్లీషు ఫలకాలని అమర్చుకున్నాయి. మదరాసుమాత్రం తమిళంకూడా చేర్చింది. నాగాలాండ్‌లో హిందీ వ్యతిరేకతగురించి చెప్పనక్కరలేదు. హిందీ సమస్యవిూద పంజాబు రెండు ముక్కలయింది. ఈ విషయాలు శ్రీయుతులు కొసిజిన్, టిటోలకి తెలిసి ఉండకపోవచ్చు.

శ్రీ కామరాజు సూచన

ఇటీవలే నిర్మాణం అయిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశము భాషా సమస్యని చర్చించింది; ప్రధానమంత్రి శ్రీ కొసిజిన్, ఇరాన్‌షాల రాకలవల్ల హాజరు కాలేకపోయారు. శ్రీ చవన్ పార్లమెంటు అమలు జరిపిన చట్టాన్ని ఏమాత్రం మార్చరాదన్నారు.

చర్చలో శ్రీ కామరాజు త్రిభాషావిధానం కావాలనే తీర్మానాన్ని తీసివేయించాలని చూశారు. కాని నెగ్గలేకపోయారు. తమిళనాడుకి ఇది నచ్చదని ఆయన భయం. శ్రీయుతులు బ్రహ్మానందరెడ్డి, నిజలింగప్పలు



ఈవ్స్ వీక్లీ, సాహిబ్‌సింగ్స్ సంయుక్తంగా నిర్వహించిన అందాలపోటీ ప్రాంతీయ ఎన్నికలో మిస్ మద్రాసుగా ఎన్నికైన కుమారి యాస్మిన్, ఆమెకిరువైపుల ఉన్నవారు రన్నర్స్ అప్‌గా [illegible] కుమారి మీనాక్షిసింగ్, డాన్‌పాల్.

ఆయన సూచనని తోసివేశారు. అది అమలు పరిస్తే ఆంధ్ర, మయిసూరు రాష్ట్రాలలో కూడా పేచీలు రావచ్చునన్నారు.

1937 కథ

కొంచెం సింహావలోకనం అవసరం: జూలయిలో 1937 లో ముస్లిమ్ లీగ్ కాంగ్రెసుతో సంయుక్త ప్రభుత్వం ఏర్పరుస్తానన్నది. ఇది జరిగితే తమ సహకారం ఇస్తామని ముస్లిమ్ లీగ్ సభ్యులు చవుదరీ కాలీక్ - ఉద్ – జమాన్, నవాబ్ మహమ్మద్ ఇస్మాయిల్‌లు అన్నారు. 'మత వ్యవహారాల మీద ముస్లిమ్‌లీగ్ సభ్యులు తమ అంతః కరణాన్ని అనుసరించి వోటువేసే హక్కు ఉండా'లని వారు అన్నారు, అప్పటి ఉ. ప్ర. కాంగ్రెసు నాయకులు శ్రీ నెహ్రూ, సంయుక్త ప్రభుత్వంలో తమ పార్టీ చేరటం అసంభవం అన్నారు. నేడు సంయుక్త ప్రభుత్వంలో చేరటానికి కాంగ్రెసు సిద్ధంగా ఉంది, శ్రీ నెహ్రూ కుమార్తె నాయకత్వం కింద.

1937 నుంచి 1947 దాకా మవులానా అబుల్ కలామ్ అజాద్, శ్రీ అసఫ్ అలీ, డా. సయ్యద్ మహమూద్‌లు మహమ్మదీయులంతా ముస్లిమ్‌లీగ్ వ్యతిరేకులనీ, దేశ విభజనకి అంగీకరించరనీ ప్రజలని మభ్యపెట్టారు. నేడు ఆంధ్ర, మయిసూరులలో ఇదేరకం ఆత్మవంచన జరుగుతున్నదనే అనుమానం కలుగమానదు. శ్రీయుతులు సుబ్రహ్మణ్యం, కామరాజులు ఇంతకి ముందే తమ గుణపాఠాలని నేర్చుకున్నారు. శ్రీ కామరాజుని ఓడగొట్టింది ఒక విద్యార్థి.


భాష బలం

భాష తుపాకి మందుకన్నా ప్రమాదకరమయినదని కాంగ్రెసు నాయకులు తెలుసుకోవాలి మహానాయకుడు మహమ్మదాలీ జిన్నాకూడా బెంగాలీ తూర్పు పాకిస్తానీయులని ఉర్దూకి మార్చలేకపోయాడు. వంద సంవత్సరాల తర్వాత కెనడా అయికమత్యం ప్రమాదంలో ఉంది. మన దేశాన్ని వెనుకబడిన ప్రాంతాలవారు పాలిస్తున్నారు. ఇది విషాదకరమయిన విషయం. బీహారు, రాజస్థాను, మధ్యప్రదేశం. ఉత్తర ప్రదేశాలలో వందలకోట్లు రూపాయలు ధారపోసినా వాటి పరిస్థితి అన్యాయంగా ఉంది: బాబూ జయప్రకాశనారాయణగారు ఈ విశేషంతో ఒకసారి అన్నారు - బీహారుకి నేల, నీరు, మనుష్యబలం అన్నీ ఉన్నాయి, భారత దేశానికే ధాన్యాగారం కావలసిన రాష్ట్రం కాని, చురుకుదనం, బుద్ధిబలం తక్కువ అయ్యే ఇలా ఉన్నదని.

రెండుసార్లు పంజాబు విభజన

ఉత్తరప్రదేశం వల్లనే దేశం విరిగి ముక్కలయిపోయింది. దక్షిణంలో మత సమస్యలు లేవు. హిందీ ప్రాంతమే పంజాబుని రెండు ముక్కలు చేసింది, 18 నెలల క్రితం. తిరిగి హిందీ ప్రాంతమే భారత దేశాన్ని ముక్కలు చెయ్యవచ్చు. దక్షిణ రాష్ట్రాలలో హిందీ వ్యతిరేకత చాలా ఉంది. జాతీయ సమయిక్యత, విదేశభాష, రాజ్యాంగాలవంటి మాటలతో వారిని మోసపుచ్చటం కష్టం. రాజ్యాంగాన్ని ఇప్పటికి 20 సార్లు దిద్దారు. ఇంగ్లీషు విదేశభాషే కాని కొందరికి హిందీకూడా అంతే. విద్యార్థుల విషయంలో ఇది మరీ నిజం. ఇంగ్లీషుద్వారా సాంకేతిక జ్ఞానం ఎంతో సాధించవచ్చు. రక్షణశాఖ బళ్లకి హిందీ, ఇంగ్లీషుభాషలు రెండిటిలోనూ ప్లేట్లు రాస్తున్నారు. ఇది అదనపు ఖర్చు. 'రాడార్' అనేమాటకి హిందీ లేదు కాబట్టి దానినే, అలాగే, హిందీలో రాస్తున్నారు.


[శ్రీ కోసిజిన్ గౌరవార్థం ఇచ్చిన విందులో ఆయన రష్యన్ ఉపన్యాసాన్ని అనువాదకుడు హిందీలోకి తర్జుమా చేశాడుట. ఎందరికో ఆయన శిష్టభాష అర్థం కాలేదుట.]



కూర్చోడానికి, వివిధ రకాలుగా పడుకకి ఉపయోగపడే అమర్పు కలిగిన లాంజ్-బెడ్‌ని బ్రిటన్‌లోని అలెగ్జాండర్ క్లింగ్ హార్న్ లిమిటెడ్ సంస్థ తయారుచేసింది. త్వరలో దీనిని ప్రపంచం అంతటా ప్రదర్శిస్తారు.

మూన్ రేకర్ -20

జేమ్స్‌బాండ్ బొమ్మల సీరియల్



గాయాలకి కట్లు కట్టిన తర్వాత మా చీఫ్ 'ఎమ్'ని చూశాను.
—సరే, జేమ్స్ అంతా బాగానే ముగిసింది...

నీకోసం కారు ఏర్పాటు చేశాను. కాంటినెంట్ మీద నెలరోజులు సెలవు తీసుకో..

మిస్ బ్రాండ్ తన సన్మానాన్ని తీసుకున్న తర్వాత



గాలాని పార్కులో కలిసే ఏర్పాటు చేసుకున్నాను..

—సర్జన్లు మంచి పనే చేశారు నీ విషయంలో గాలా.
—అంతా నీ వల్లనే కదా జేమ్స్. నిజంగా అదృష్టవంతురాలిని.
—సెయింట్ జార్జి క్రాస్ వచ్చినందుకు, కంగ్రాచులేషన్స్. తగిన సన్మానమే అది.

కాని నీకు సన్మానం దొరకలేదేమిటి జేమ్స్?
—అంతా సర్వీస్ రూల్స్. అనామకంగా ఉండాల్సిందే.



గాలా నెల సెలవుంది మనకి.
—ఇదే జేమ్స్, నా హనీమూన్.

జేమ్స్ ఈయనే నా కాబోయే భర్త—డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ వివియన్.

ఏముంది గాలాకి గుడ్‌బై చెప్పాను. హఠాత్తుగా ఒంటరితనం అనిపించింది...

(అయిపోయింది)



బెంగుళూరు తెలుగు విజ్ఞాన సమితి సంక్రాంతి నాటికల పోటీలో ఉత్తమ నటునకు ప్రథమ (శ్రీ అక్కినేని నాగేశ్వరరావు) బహుమతి పొందిన శ్రీ పి. వి. రెడ్డి.

ఉజ్జయిని సంక్రాంతి వేడుకలు

ఉజ్జయినిలోని తెలుగువారంతా సంక్రాంతి వేడుకలని ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ కె. సి. రెడ్డి హిందీ, ఇంగ్లీషు, తెలుగు భాషలలో మాట్లాడుతూ సంక్రాంతి ప్రాముఖ్యతని వివరించి తెలుగుభాషలోని తియ్యదనాన్ని చాటి చెప్పారు. తెలుగుదనాన్ని ప్రతిబింబింపజేసే వివిధ రకాల ప్రదర్శనలను నిర్వహించారు. (ఒ. వి.)

* *

శ్రీశైలం ప్రాజెక్టు సాంస్కృతిక సమితి అధ్వర్యంలో 3-1-68 వ తేదీ సాయంత్రం గం. 5-30 లకు ప్రాజెక్టు కాలనీలో ప్రఖ్యాత నాట్య నాట్యకళాధురీణ భారత కళా ప్రపూర్ణ శ్రీ నటరాజ రామకృష్ణగారికి ఘనసన్మానం జరుపబడింది. (ఒ. వి.)

* *

శ్రీశైలం ప్రాజెక్టును శ్రీ దేశ్‌ముఖ్ దంపతులు సందర్శించిన సందర్భాన్ని పురస్కరించుకుని, శ్రీశైలం ప్రాజెక్టు సాంస్కృతిక సమితి 8-1-68 వ తేదీ సాయంత్రం 6-30 గంటలకు స్థానిక హైస్కూలు ఆవరణలో, శ్రీ పి. వి. రాఘవరావుగారి అధ్యక్షతన సభ జరిపినది. (ఒ. వి.)

* *

ఔత్సాహికులతో కూడిన కొత్త సాంస్కృతిక సంస్థ 'సాజ్ ఔర్ అవాజ్', నూతన సంవత్సరం సందర్భంగా, ఇండియన్ నేషనల్ థియేటరు ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో సంగీత, నృత్య, వినోద ప్రదర్శనలు సమర్పించారు. (ఒ. వి.)



నువ్వు ప్రేమించలేవు

డా. సి. నారాయణరెడ్డి

అనకు 'నేను ప్రేమిస్తున్నా'నని
ఆ శబ్దం అరిగిపోయింది.
అనకు 'నేను మనసిస్తున్నా'నని
ఆ పదార్థం అరువు పోయింది.


నువ్వు ప్రేమించలేవు
పువ్వు ప్రేమిస్తుంది
సవ్వడి లేకుండా సమీరానికి
యవ్వనాన్ని సమర్పిస్తుంది.
నువ్వు మనసివ్వలేవు
కొవ్వొత్తి యిస్తుంది.
కన్నీటి చుక్కల్ని హారతి
కర్పూరంలా వెలిగిస్తుంది.
ఎత్తుపల్లాల్ని బేరీజువేసే నువ్వు
ఎన్నటికీ తెగువ చెయ్యలేవు.
గిరి శిరస్సుల్ని దూకే ఝరుల్ని
స్మరించుకుంటే బాగుపడతావు
నీది నిజంగా సహనమంటావా
కాదు: పరాజితుని నిట్టూర్పు
తొలిపొద్దును ప్రసవించిన
తూర్పుదే సుమా అసలైన ఓర్పు.

నాట్యావధానం - ఒక అపూర్వ కళాఖండం

"ధారణ నిల్చునా నిలువ
దానును సందియు మొందుదక్కగా
ధారచనా విధ విధమున
ధార కొరంతయు లోటులేదు...."

వార్ధక్యదశలో శతావధానం చేసి చూపించవలసిందని కోరగా కింకలీంద్రఘటా పంచానన బిరుదాంకితులు, శతావధానులు బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రులు గారు చెప్పిన పద్యమిది. ధారా రామనాథశాస్త్రి గారికి మాత్రం వారి నాట్యావధానంలో ధారణ నిలుస్తుందో నిలువదో అనే సందేహమూ లేదు, ధారకొరతా లేదు. వారి ఇంటిపేరే అటువంటిది కదా.

"పెద్ద గురువుని (బ్రాంది) సేవించి గజ్జె కడితే పరమేశ్వరుణ్ణి అయినా మెప్పిస్తాను" అన్నారట ఒకప్పుడు జగత్ప్రసిద్ధ హరికథ విద్వాంసులు శ్రీ మదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసుగారు. కాని శ్రీ ధారారామనాథశాస్త్రిగారు మాత్రం బ్రాంది సంసేవనం లేకుండానే (బ్రాహ్మీసంసేవనంలోనే) తమ నాట్యావధాన చాతుర్యంతో పరమేశ్వరుణ్ణి కూడా మెప్పించగల ప్రజ్ఞావంతులు.



ఎవరీ రామనాథశాస్త్రి? ఏమిటీ నాట్యావధానం? అసలు ఏమిటి ఈ అవధాన కమామీషులు?.... అని తెలియనప్పుడు నేనున్నూ అనుకున్నదే. ఢిల్లీలో డిసెంబరు 30 వ తేదీ ఫలానా శాస్త్రిగారు ఫలానా నాట్యావధానం చేస్తారని విని, అసలే ఎలి ఎలిగా మబ్బు మబ్బుగా ఉంది. వెళ్లేదేమిటి పోనిస్తూ అని సందేహిస్తూనే, అవధానం అంటున్నారే అదేమిటో చూదామనే కుతూహలంతో బయలుదేరేను. నేషనల్ బుక్ ఫెయిర్ అడిటోరియంలోకి వెళ్లేసరికి అప్పటికే జనం కిక్కిరిసి ఉన్నారు.

"అసలు నాట్యావధానం అంటే ఏమిటండీ?" అని అడుగుతున్నారెవరో. ఈ సభని ఏర్పాటు చేయించిన గోవాడ సత్యారావుగారు సమాధానం ఇచ్చారు.

పృచ్ఛకులు ఫలానా సన్నివేశాన్ని అభినయించవలసిందని కోరిన తక్షణం మూడునాలుగు నిమిషాలలో అలంకరణ ముగించుకుని, రంగంమీదికి వచ్చి, "ఆశువు"గా సంభాషణలు అల్లుతూ ఆ సన్నివేశాన్ని ప్రదర్శించడమే నాట్యావధానం.

"ఆశువుగా డైలాగులు అల్లడమా?!" అని ఒకరి ఆశ్చర్యం.

"కవులు తీరుబడిగా కూర్చుని రాసిన డైలాగులు కంఠస్థం చేసి, పదిసార్లు రిహార్సల్సు వేసినా అక్కడక్కడ మరచిపోయి ప్రాంప్టింగు ఉంటే గాని నాటకం సజావుగా నడవదే. అల్లాంటిది అప్రయత్నంగా అక్కడికక్కడ స్టేజిమీద సంభాషణలు అల్లడం మొదలుపెడితే సజావుగా వస్తుందా అని"— ఒక స్టేజినటుని సందేహం.


"ఫలానా సన్నివేశం ఇస్తున్నామని శాస్త్రుల్లు గారి చెవిలో ముందుగానే ఊదరని గ్యారంటీ ఏమిటి?" అని నొక్కులు నొక్కేడు ఒక పి[illegible].

సత్యారావుగారు ఆ మాటలు వినిపించుకున్నా, నొచ్చుకుంటూ "ఇంకా పృచ్ఛకులెవరో నిర్ణయమే కాలేదు. అప్పటికప్పుడు ఈ సభలోంచి కొందరు వ్యక్తుల్ని పిలిచి తమకు తోచిన సన్నివేశాన్ని కోరుకోమని అడుగుతాం" అన్నారు.

అంతలో వాకాటి పాండురంగారావు పిల్లా మేకాతో సహా టాక్సీదిగివస్తూ ఉండటంచూసి సత్యారావుగారు ఎదురువెళ్లి "అభ్యంతరం లేకపోతే మీరొక పృచ్ఛకుడిగా ఉండాలి" అన్నారు.

"ఎటువంటి సన్నివేశాలు ఇవ్వవచ్చునో?"

"పౌరాణికం, చారిత్రకం, సాంఘికం, రాజకీయం, ఆధునాతనం, సరసం ..... ఏదైనా సరే అడగవచ్చు. కాని ఒక్కటే నియమం. అందులో


తలనొప్పి?
అవేదన్
తీసుకొని చిటికెలో పోగొట్టండి
SQUIBB
SARABHAI CHEMICALS
ఆశ్చర్యకరమైన "ఎపెప్" కల అవేదన్ తలనొప్పి, జలుబు, ఫ్లూ ఇతర శరీర నొప్పులను త్వరగా సురక్షితముగా, విశ్వాసముగా నివారణచేస్తుంది.
Shilpi SC 31A/67 Tel.

నాట్యావధానం...

ఆడపాత్ర లుండకూడదు. ఏమంటే అలంకరణ విషయంలో ఇబ్బందు లుంటాయి''

''సరే అయితే నన్ను ఆలోచించుకోనివ్వండి'' అన్నాడు వాకాటి.

అంతలో వాకాటి నన్ను సత్యారావుగారికి పరిచయం చేశాడు.

''ఈ వూళ్లోనే ఉంటున్నారావీరు? నాకు తెలియనేలేదండీ— అన్నట్లు వీరుకూడా ఒక సన్నివేశాన్ని సూచించాలి''

నేను అంగీకరించాను. ఏమిటి ఇవ్వాలా అని ఆలోచిస్తున్నాను.

అవధానం మొదలు అవడానికి ఇంకా పదినిమిషాలు మాత్రమే వ్యవధి ఉంది.

అంతలో హిందీ పండితులు వేమూరి ఆంజనేయ శర్మగారు, ప్రసిద్ధ కవులు డాక్టర్ ఇలపావులూరి పాండురంగారావుగారు, అగ్రికల్చర్‌మీద చాలా గ్రంథాలు వ్రాసిన ''రారావు''గారు వస్తూ కనిపించారు.

''వారిని కూడా పృచ్ఛకులుగ చేస్తే బాగుంటుందేమో'' అన్నాను నేను.

సత్యారావుగారు వెంటనే అంగీకరించి వారు ముగ్గురినీ కూడా ఒక్కొక్క సన్నివేశం ఆలోచించి ఉంచుకోవలసిందిగా కోరేరు.

సాయంకాలం సరిగ్గా ఆరున్నరకి తెర వెనుక అవధానులు ధారా రామనాధశాస్త్రిగారి మధుర గంభీరమైన కంఠం ప్రార్థన శ్లోకాలు చదువుతూ వినిపించింది. పులకింపుకి అదే మొగలు. అప్పుడు కలిగిన ఆపారవశ్యమూ ఆరోహించమూ రాత్రి తొమ్మిదిన్నరకి అవధానం ముగిసేదాకా పోలేదూ, చలి అరికాళ్లని కొరికేస్తోందన్న పరిజ్ఞానమూ కలగలేదు.

మొట్టమొదట వాకాటి స్టేజిమీదకి వచ్చారు. నైనిస్పూలులో ఆటల పోటీల్లో నెగ్గినవారికి బహుమతులిస్తూ మంత్రివర్యులు చేసే ఉపన్యాసాన్ని ప్రదర్శించవలసిందిగా కోరేరు. భేష్! చక్కని సన్నివేశం.

మూడు నాలుగు నిమిషాలలో పంచె, కోటు, ఖద్దరు టోపీ, కళ్లజోడు, చేతిలో ప్రీఫ్‌కేసుతో రామనాథశాస్త్రిగారు రంగంమీదికి వచ్చారు. మంత్రిగారు తాను చిన్నప్పుడు పోటీలలో తుపాకీ గుళ్లకి రొమ్ము ఎదురొడ్డిన సంఘటన మొదలు విద్యార్థులలో క్రమశిక్షణ తగ్గిపోతోంది అన్నంత వరకూ ఇరవై నిమిషాలపాటు వారు చేసిన ప్రసంగం, తడుము గుణమైన ఆంగిక విన్యాసాదికమూ విని, చూసి ప్రేక్షకులు ముగ్ధులైపోయారు.

'తెలుగువాడి గొప్పతనాన్ని తెలుగువాళ్లెన్నడూ గుర్తించరు. ఇతరులు గ్రహించి మెచ్చుకున్న తరువాత అతడు మావాడే నంటారు.' ఈ భావం స్ఫురించేటట్లు ప్రదర్శించమన్నారు రారావుగారు.

అభిజ్ఞాన శాకుంతలంలో దుష్యంతుడు శకుంతలా చిత్రపటాన్ని చూస్తున్నప్పటి దృశ్యాన్ని ప్రదర్శించవలసిందిగా ఇలపావులూరి వారు కోరేరు.

తిమ్మరుసు మంత్రి కళ్లు పొడిపించవలసిందని కృష్ణరాయలు విధించిన శిక్షకోసం ఎదురుచూస్తూ ఆనాటి రాత్రి కైదులో గడిపిన తిమ్మరుసు హావభావాలను అభినయించవలసిందని నేను కోరేను.

ఏకలవ్యుని బొటనవేలుకోసి గురుదక్షిణగా సమర్పించవలసిందని కోరే ఘట్టంలో ద్రోణాచార్యుని మనోభావాలు ఎల్లా ఉండేవి ప్రదర్శించవలసిందని వేమూరివారు కోరేరు.

ఈయా ఘట్టాలలో రామనాథశాస్త్రిగారు ప్రదర్శించిన నైపుణ్యం వేరువేరుగా వివరించడం మొదలుపెడితే ఈ పత్రిక అంతా నిండుతుంది. వైదుష్యం, నటనా నైపుణ్యం, అనేక వస్తు పరిజ్ఞానం, అన్నింటినీ మించిన వారి ''ఆశుధార'' అపూర్వమూ, అమోఘమూ నైనా ఇన్ని అద్భుత శక్తుల సమ్మేళనాన్ని చూడగలిగిన ప్రేక్షకుల ఆనంద పారవశ్యం అనుభవైకవేద్యం.

ద్రోణాచార్యునివంటి ధనుర్విద్యా పారంగతుడు శరీష్మి శిష్యుని బొటనవేలు కోసివ్వమనే తుచ్ఛమైన కోరికను వెలిబుచ్చడంలో ఆయన పడిన మథనను చూపిస్తూ, దానిని సహేతుకంగా సమర్థిస్తూ శాస్త్రిగారు చేసిన అభినయం వ్యాస భారతానికి ఒక అద్భుతవ్యాఖ్యానం అనవచ్చు.

ఒక్క ఆంధ్రలోనే కాదు యావద్భారతదేశంలోనూ ఇటువంటి నాట్యా ధానానికి శ్రీ ధారా రామనాధశాస్త్రిగారిదే వరవడి. 1954 లో గుంటూరు కాలేజీలో విద్యార్థి దశలో మొదలైన వీరి అవధానపు ఎక్స్‌పెరిమెంటు ఫలించి, ఆంధ్రదేశం నలుమూలలా విజృంభించి, అనేకుల ప్రశంసల నందుకుంది. ఆశ్చర్యం ఏముంది! చేతనోన్మేషకరీ శిరోనతకరీ విద్యానవద్యాప్తి. అనన్యసాధ్యమూ అపూర్వమూ అయిన ఈ కళలో వీరి కీర్తి పతాక బహుకాలం బహుదేశాలలో రెపరెపలాడుతుంది అనడంలో సందేహం లేదు.

రామనథశాస్త్రి రమణీయ నాట్యావ
ధాన శక్తిచూచి తనువుమరచి
మెచ్చుకుండు వాడు మృగమో? గిరీశుడో?
హృదయమర్తి యితా మహీధరోక్తి.

—మహీధర నళినీమోహన్.

బొంబాయిలో నాట్యావధానం


బొంబాయి ఆంధ్రులు సంక్రాంతి సందర్భంగా ఆంధ్ర మహాసభ ప్రాంగణంలో శ్రీ ధారా రామనాధశాస్త్రి నాట్యావధానాన్ని ఏర్పాటు చేశారు. మహాసభ అధ్యక్షులు శ్రీ పి. ఎస్. మూర్తి పృచ్ఛకులకు స్వాగతం పలికారు. శ్రీ నాగప్పన్ కళాకారుల్ని సభికులకి పరిచయం చేశారు. శ్రీయుతులు మన్‌మోహన్‌కృష్ణ, శ్రీ మనోహర్ కొత్వాల్, కుమారి జీవన్‌కళ ఆదిఇతరులు సూచించిన సన్నివేశాలని శ్రీ శాస్త్రి అభినయించారు. కార్యదర్శి శ్రీ పి. కృష్ణశర్మ వందన సమర్పణ చేశారు. (ఒ. వి.)


క్రొత్త అమూల్ సమర్పణ

అమూల్‌స్ప్రే

ప్రోటీనులు అధికంగాగల శిశువాహారం

ఇతర క్షీరాహారమేదందులోను శరీర నిర్మాణక ప్రోటీనులు ఇంతకు మించి లేవు






పెరుగుదలకు ప్రోటీనులు

మొదటి రెండేళ్ళలో, బిడ్డ తన బరువును నాలుగురెట్లు అధికం చేసుకొంటూ త్వరత్వరగా పెరగాలి ఈ పెరుగుదలలో ఎక్కువ భాగం ప్రోటీనులవల్లనే వస్తుంది. మీ బిడ్డ పుష్టిగా, బలంగా పెరుగుటకు కావలసినశరీర నిర్మాణక ప్రోటీనులన్నీ అమూల్ స్ప్రేలో ఉన్నాయి.

సులభంగా జీర్ణమవుతుంది

అమూల్ స్ప్రే తయారు చేయబడిన స్ప్రే-డ్రయింగ్ పద్ధతి ద్వారా ప్రతి యొక్క పాలచుక్క అతి సూక్ష్మపుటణువుగా (తల్లిపాలవలెనే) మారుతుంది. ఇందువల్ల, అమూల్ స్ప్రే తేలికగా జీర్ణమవుతుంది. బిడ్డ కూడా దాని మధురమైన రుచిని ఇష్టపడి... మొదటి నుండే దాని పుచ్చుకొంటాడు'





విటమినులు, తదితర మంచి పదార్థముల చేరిక


అమూల్ స్ప్రేలో మీ బిడ్డకు కావలసిన విటమినులన్నీ ఉన్నాయి. పిండి పదార్థాలు, క్రొవ్వు పదార్థాలు ఇంకా భాస్వరము, ఇనుమువంటి ముఖ్య పోషక పదార్థాలు ఇందులో ఆదర్శప్రాయంగా సంతులితముగా నింపబడి యున్నాయి. నైయసిన్, సోడియం అయోడైడ్, ఫోలిక్ ఏసిడ్ మొదలైనవి వాని వాని సహజస్థితిలోనే ఉన్నాయి.

ఆధునిక స్ప్రే-డ్రయింగ్ పద్ధతి

అమూల్ స్ప్రే యూరోపా, అమెరికాలలో ఉపయోగించే స్ప్రే-డ్రయింగ్ పద్ధతి ననుసరించి చేయబడుతుంది. ఈ మెరుగు పద్ధతి వలన తక్కువ శీతోష్ణపరిమాణంలో పాలు పొడిగా మారుతుంది. అందుచేత, ప్రోటీను యొక్క నాణ్యత, సమృద్ధి ఎక్కువ శ్రద్ధపఱచబడి యుంటుంది.



అమూల్ స్ప్రే మీకు 500 గ్రాముల మరియు 1000 గ్రాముల డబ్బాలలో దొరుకుతుంది.



సులభంగా కరుగుతుంది

ముందు పేస్టుగా చేసుకోనక్కరలేదు. అమూల్ స్ప్రే సరియైన కొలతలో తీసుకొని కావలసినన్ని వేడినీళ్ళతో చేర్చి బాగా కలపండి. పాలపొడి వెంటనే కలిసిపోతుంది. పాలపైన అడ్డుకోదు.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
వోల్టాస్ లిమిటెడ్, తయారీ: కైరా డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్, ఆనంద్



ప్రజారక్షణ

ధర్మపథం. బులుసు వేంకటరమణయ్య.....నవు

అధర్మమార్గంలో ప్రజలు ప్రవర్తించకుండా చూస్తూ, ధర్మప్రవర్తనంలో ప్రోత్సహించడం పరిపాలకుని ధర్మం. అధర్మంగా ప్రవర్తించినవారికి శిష్ట స్మృతుల ప్రకారం శిక్షలను విధించడం కూడా అతనికి ప్రధానమే!

పరిపాలన చేసేవాడు తన యిష్టం వచ్చినట్లు శాసనాలు ఏర్పరచుకొని వాటిని అమలు జరపడం భారతదేశ సంప్రదాయం కాదు. లౌకిక సంబంధాలు తెంచుకుని అడవుల్లో నివసిస్తూ, తపస్సు చేసుకుంటున్న మహామునులు లోకశ్రేయస్సు దృష్ట్యా సూత్రరూపంగా శాసనాలు తయారుచేసి, వాటిని కోరిన పరిపాలకులకు అందించేవారు. స్వార్థరహితులైన పాలకులు తూ, చా లు తప్పకుండా వాటిని అమలు జరిపేవారు. స్వసుఖాలను లెక్కచేసేవారు కారు. ప్రజల క్షేమమే తమ క్షేమంగా భావించేవారు.


ఈ కారణంవల్లనే ప్రజలను పాలించే నాయకులకు 'రాజు' అనే పేరు వచ్చింది. 'క్షత్రియ' పదం కూడా ఆ అభిప్రాయాన్నే తెలియజేస్తుంది.

'రంజయతీతి రాజా—ప్రజలను సంతోషపెట్టువాడే రాజు' అని రాజ అనేదాని అర్థం.

'క్షతాత్ త్రాయతే ఇతిక్షత్రియః—ప్రాణులను ఆపదలనుండి తప్పించి రక్షించువాడే క్షత్రియుడు' అని ఆ పదానికి అర్థం!

తన రాజ్యంలో వున్న మానవులనూ, పశుపక్ష్యాదులనూ అపాయంనుంచి తప్పించి కాపాడినప్పుడే క్షత్రియుడు సార్థక నామధేయం కలవాడు అవుతున్నాడు. అంతేకాని, కత్తులు పట్టుకొని యుద్ధరంగంలోకి ఉరికి మానవసంహారం చేయడంవల్ల అతనికి ఆ పేరు రాలేదు. ప్రజల క్షేమం గమనించివుండే రాజ్యమే రామరాజ్యం అనిపించుకుంటుంది.

ప్రాణిరక్షణం విషయం పూర్వకాలపు రాజులు తమప్రాణాలను అర్పించడానికయినా సిద్ధంగా ఉండేవారు.



యుగాలక్రిందటి మాటే కావచ్చు.

రఘు మహారాజు సూర్యవంశపు రాజుల్లో మహావీరుడనీ, గొప్పదాత అనీ పేరుపడ్డాడు. ఆయనతండ్రి దిలీప మహారాజు! దిలీప మహారాజుకు చాలా కాలంవరకూ సంతానంలేదు. ఆ రాజు వసిష్ఠ మహామునిదగ్గరకు వెళ్లి తన సంగతి చెప్పగా, ఆయన తన దగ్గరవున్న నందిని అనే గోవుకు సేవచెయ్యాలనీ, దానివల్ల కోరిక నెరవేరగలదనీ చెప్పాడు! దిలీపమహారాజు ఆ గోవుకు సేవచేస్తూ వసిష్ఠుని ఆశ్రమం వున్న వనంలోనే కొన్నాళ్లు ఉన్నాడు. అడవికి మేతకు దాన్ని తీసుకువెళ్తూ, భద్రంగా చూస్తూ వుండేవాడు. ఒకనాడు ఆ గోవు హిమగిరి గహ్వరప్రాంతంలో మేస్తూ ఉండగా, దానిమీద ఒకసింహంపడి చంపడానికి సిద్ధపడింది! రాజు ఆ సింహాన్ని కొట్టడానికి వింట బాణం సంధించాడు. అయితేనేమి! ఆమీద చెయ్యి కదల్లేదు.

ఆ సింహం పరమేశ్వరుడి కింకరుడనన్నీ ఆ ప్రాంతానికి వచ్చిన జంతువులను తిని, అక్కడి దేవదారు వృక్షాలని వనగజాలు ధ్వంసంచెయ్యకుండా భద్రంగా చూడాలని సింహరూపం యిచ్చి పరమేశ్వరుడే నియమించాడనీ మనుష్యుల భాషలో చెప్పినది అప్పుడు రాజు తన దేహాన్నే సింహానికి ఆహారంగా ఇవ్వడానికి సిద్ధపడ్డాడు. ఆవును మాత్రం విడిచిపెట్టాలని కోరాడు.

ఒక గోవుకోసం సామ్రాజ్యం పాలించే చక్రవర్తి ప్రాణాలు విడవడం భావ్యంకాదని సింహం బోధించింది. రాజు తాను క్షత్రియుడయివుండి—ఈ ప్రాణిని రక్షించకపోతే తన జీవితంవల్ల ప్రయోజనం వుండదనీ, రాజ్యం ఉన్నంతమాత్రాన తృప్తి ఉండదనీ గట్టిగా చెప్పి, తాను సింహానికి ఆహారంగా కావడానికే సిద్ధపడ్డాడు.

తర్వాత ఆ సింహం మాయమైపోయింది. ఆవు సురక్షితంగా వున్నది. ఆ సింహాన్ని కల్పించినదీ, రాజు ప్రవర్తనకు తృప్తిపడి అతడు కోరినవరం యిచ్చినదీ ఆ నందినీ ధేనువే!

స్వార్థాన్ని విడిచి, ప్రాణిరక్షణకోసం తన ప్రాణాల్ని యివ్వడానికి పూనుకోవడమే క్షత్రియ ధర్మం. అట్టివారికి సర్వవిధాలా భగవంతుడే సాయపడతాడు.

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

ఎం. ఎం, కరీంనగరు

ప్రేమ దైవత్వమంటారు. ప్రేమకు దైవానికి గల సంబంధ మేమిటి?

నిజమైన ప్రేమ దైవంలాగే కళంకరహితంగా ఉంటుంది.

కె. డి, కరీంనగరు

నీటిపై చెరలాడునవి చిరు అలలు, మరి జీవితంపై చెరలాడునవి ఏమిటండీ?

పెను కష్టాలూ, చిరు సుఖాలూను.

యస్. బి. ఆర్, సిర్పూరు

మేడమ్! ప్రస్తుత కాలంలో నవలల పై వస్తూండే రాబడి నవలా కర్తవా? లేక భర్తలా?

నవలా కర్త్రే భర్త అయితే గొడవేలేదుకదా సార్, వచ్చినడబ్బు ఇద్దరూ కర్చుపెట్టుకోవచ్చునని తోచలేదామీకు?

పి. ఎస్. మార్కాపురం

వెలిసిపోయిన చీరలకి రంగులు ఎలా అద్దవలెనో, ఏ రంగులు కొనాలో దయచేసి తెలియచేస్తారా?

ఐ. సి. ఐ వారు ఒట్టలరంగులని ప్రత్యేకంగా తయారు చేస్తున్నారు. ఇవికొని వాడిచూడండి. వీటిని సులభంగా వాడుకోవచ్చు.

టి. ఎన్. వి, రామచంద్రపురం

శాశ్వతముగా నిలచేదేది? అశాశ్వతమైనదేది?

మంచి పేరు. మానవశరీరము.

ఎస్. ఎస్, పిఠాపురం

మానవుడు ఈ జీవితం, ధనధాన్యాలూ శాశ్వతంకావని కూడా వాటికోసం ప్రాకులాడుతూ ఉంటాడు. ఎందుకు?

అవిలేకుంటే వర్తమానం గడవదు కనుక.

ఎస్. టి. వి, ఖర్గపూరు

కుసుమకోమలమైన గులాబి పుష్పాన్ని ముళ్లమధ్య వికసింపచేయడంలో సృష్టికర్త ఉద్దేశ్యం ఏమైవుంటుంది?

ముందుజాగ్రత్త.

కె. ఎస్, హైదరాబాదు

నా కోరికలు తీర్చమని భగవంతుని ఎప్పుడూ ప్రార్థిస్తూనే ఉన్నాను. వాటిలో ఏ ఒక్కటీ నెరవేరలేదు.

'పూజ'లోపం తప్పించి వేరు కారణం కనిపించదు.

జి. జి. కె. ఆర్, తిలారు

అందరూ అక్షరాస్యులే అయితే దేశ భవిష్యత్తు, చదువు విలువ ఎలా ఉంటాయి?

బాగుంది! అంచేత కొందరిని నిరక్షరాస్యులుగానూ, విద్యాహీనులుగానూ ఉంచేద్దామంటారా?

బి. ఎస్, కడప

ఈ కాలములో ఆడపిల్లలకంటె మగపిల్లలే పెండ్లిచేయమని తల్లితండ్రులను ఎక్కువ తొందరచేస్తారు ఎందుకండీ?

కట్నం డబ్బునైనా స్వేచ్ఛగా ఖర్చుపెట్టుకోనిస్తారేమోనని.

కె. వి. ఎస్, బరంపురం

ఏమండీ మీ మొదటి రచన కూడా పత్రిక ఆఫీసునుంచి తిరిగివచ్చిందా? అలా వచ్చినప్పుడు మీకు కల్గిన అనుభూతి ఎలాంటిది?

నేను పత్రికాఫీసులో పనిచేయడం ప్రారంభించాకనే రచనలు చేయడం మొదలు పెట్టాను

యస్. వి. పి, ఆమదాలవలస

ఆశకు అంతమెప్పుడు?

నిరాశ ఎదురైనప్పుడు.

కె. ఆర్. డి, తణుకు

ప్రతి పండుగకీ కానుక లివ్వనిదే రానంటారు. నాకేమో పుట్టింటి నుంచి అడిగి పుచ్చుకోవడం తలకొట్టేసినట్టుంటుంది...

'ఎరుగునే యల్లుడత్తవారింటలేమి?' అన్నారు చిట్టితల్లీ!

సి హెచ్. ఆర్. ఆర్ విశాఖపట్నం

నే బాగా సంపాదించినన్నాళ్ళూ తిన్నవాళ్లే ఈ రోజు యిబ్బందుల్లో ఉంటే ముఖం చాటేస్తున్నారు. ఏదో తెలియనివాడెదురైనట్లు తప్పించుకు తిరుగుతున్నారు.

'పెట్టిపోసిన వాడే చుట్టాలరాజు పనియున్న వాడె మావారలను మాట' అన్న సత్యాన్ని ఎప్పుడో మీరు గ్రహించి ఉండవలసింది.

బి. ఆర్. ఆర్, విశాఖపట్నం

మా ఆవిడ అబద్ధాల పుట్ట. నేనేం చేయలేకుండా ఉన్నాను...

'ఉడదాని బొంకు కోడెప్రేమరీతి, పురుషుడాడు బొంకు పూరితడిక, స్త్రీలనేర్పు భువిని జేసిరాజు తపంబు' అన్నారు!

జి. ఎస్. రాజమండ్రి

నా మనస్సులో దయ దాక్షిణ్యాలున్నా, మాటమటుకు పరమ కటువుగా ఉంటుంది నన్ను అందరూ అపార్థమే చేసుకుంటారు—

"అరగించంగ యోగ్యంబు కాకయుండునే పైతొక్క బిరుసైన పనసఫలము?" అనుకుంటారు?

బి. యు. ఆర్ హైదరాబాదు

ఎంతో గొప్పవాడు. పైగా నా అధికారి, ఎంతో స్నేహంగా ఉంటూ సడెన్‌గా నన్ను నిర్లక్ష్యం చేస్తున్నాడు. కారణం ఏమిటో ఊహించలేకుండా ఉన్నాను.

తన్నించుటకు కాదె దొరలు తగని చనవిచ్చుట! అది మనం గ్రహించుకోవాలి!

ఎస్. హెచ్. ఎస్, కోవెలకుంట్ల

వయసు ముదిరిన పెద్దలు 'కృష్ణా రామా' అని అనుకుంటూ ఉండక ఇంకా ఏవేవో పిచ్చి ఆలోచనలు చేస్తూంటారెందుకండీ?

వయసుముదిరినట్లు మనసు ముదరకపోవడం వల్ల భాయీ.

కె. ఆర్. కె, మహబూబ్‌నగరు

అందరివిగాదా లేనిపోనివి కల్పించి ప్రచారం చేయడం తప్ప వేరు పనిలేని వాళ్లని ఎలా మార్చడం?

'ఓర్వగ్గ పాలకడిగి పోవునా మలినంబు' వాళ్ళ అంతే

ఆర్. ఆర్, హైదరాబాదు

ఎన్నెన్నో చేద్దామని, చేసేస్తానని చెప్పాను. ఒక్కటీ జరగదు...

'అప్రయోజనానికి ఆర్భాటాలు గొప్ప' అన్నారందుకే.



'కృష్ణా!'

'అన్నయ్యా! ఆ క్షణంలో అన్నయ్యను అక్కడ చూడడంతో నా మనసు ఊయల లూగింది.

వరండాలో వాలుకుర్చీలో కూర్చున్న వాడు లేచి నన్ను కౌగలించుకొన్నాడు అన్నయ్య — నేను గుమ్మంలోకి అడుగు పెట్టడంతోనే.

'ఏరా. ఇదేనా రావడం?' వాడు అడిగిన దానికి 'ఊఁ' అని 'మరి నీవు ఎప్పుడు వచ్చావురా' అని అడిగాను.

'రెండురోజులైంది.' అని 'ఇందూ' ఎవరొచ్చారోచూడు ... చెల్లెలిని పిలిచాడు అన్నయ్య

చేతులు తుడుచుకొంటూ వస్తూనే అంది ఇందిర. 'చిన్నన్నయ్యా వచ్చావా... వంటింటిదగ్గ కాకి అరవడంతో 'ఎవరో వస్తారనే అనుకొంటున్నాను. నీవు వచ్చావు'

ఇందిర మళ్ళీ అంది. నేనేదో చెప్ప బోయేంతలో,

'పెద్దన్నయ్యా ఒక్కడే వచ్చాడు.. నువ్వూ ఒక్కడివే వచ్చావు ... ఏమిటో ఈ మగాళ్ళు' ఇందిరమాటల్లో నిష్ఠూరం

'వదినను ఎందుకు తీసుకురాలేదు అన్నయ్యా' అడిగింది.

'ఓ అదా. ఏంలేదు...' నవ్వాను.

'సుమిత్ర వాళ్ళన్నయ్య ఇంటికి వెళ్ళిం దేమో.' అన్నయ్య అందుకొన్నాడు నవ్వుతూ.

'ఎంతైనా మీరు మగవాళ్ళులెండి. ఎన్నైనా చెపుతారు...' మగవాళ్ళమనస్తత్వాన్ని ఇందిర ఎత్తి చూపుతుంది,

ఇకఅసలు విషయం దాచడం అనవసరం అనిపించింది.

'ఇందూ! మీ సుమిత్ర వదిన అంటుం టుంది — ఇక్కడికివచ్చి చాలా రోజులైం దని. ఇక్కడికి రావాలని ... కాని నేను ఆఫీసుపనిమీద మద్రాసువెళ్ళి వస్తున్నాను. అందుకే వదినను తీసుకురావడం పడలేదు. పిల్లలూ అత్తయ్యను కలవరిస్తున్నా రనుకో...'

'ఆ సంగతి ముందే ఏడ్వరాదూ...' నవ్వు దాచుకొంది ఇందిర

'అన్నాలు తిందురుగాని సిద్ధంకండి' అని లోపలికివెళ్ళి పోబోయి వెనక్కు తిరిగి అంది... 'పిల్లలు వచ్చేవేళ అయింది.. ఈరోజు వాళ్ళకెంతో సంబరం చిన్న మామయ్యతో కలిసి తింటామని.'

కాకుండానే నలభైవేలార్జించాడు. పదిమంది యెదుటా ప్రతిజ్ఞచేసి పట్టపగలే తల తరిగినా భానుమూర్తిని కుదుర్చుకొంటేచాలు. పదివేలైనా నష్టమేముంది? అట్లా స్పష్టంగా అనేవారు లేకపోయినా అంతటి ధీమా మాత్రం ఆ ప్రాంతమంతా పాదుకపోయింది.

సరస్వతి పేరుకు తగ్గట్టుగా కున్నా కొద్దిగా చదువుకొన్నది. ఆమె పరిజ్ఞానమత్యంత పరిమితమైనది కావచ్చు కాని ఆలోచనలకు మాత్రం అవధుల్లేవు 'న్యాయాన్ని గురించి వాదించినపుడు గదా మీరు న్యాయవాదులు. నాకు తెలిసి మీరు అన్యాయస్థులపక్షమే వహిస్తున్నారు గనుక అన్యాయవాదు' లన్నది సరస్వతి భానుమూర్తికి కాఫీ నిస్తూ.' 'న్యాయవాదంటే న్యాయమును వ్యాఖ్యానించేవాడే వెర్రిదానా' అన్నాడు భానుమూర్తి. 'ఐతే న్యాయ వ్యాఖ్యాత, అనండి. న్యాయవాది నసడం అన్యాయం అంటూ రెట్టించింది సరస్వతి 'ఇదంతా నీ పిచ్చిగానీ...నీ కెందుకే ఊరుకోక' అంటూ నవ్వుతూ ఆఫీసు గదికి వెళ్ళిపోయాడు భానుమూర్తి.

భానుమూర్తి అన్నట్లు సరస్వతికా ధర్మసందేహం పిచ్చిగానే పరిణమించింది. రోజూ వేంకటేశ్వరుని పటం ముందు రెండు మూడు నిమిషాలు మాత్రమే నిలబడేది రానురాను అరగంటవరకూ నిశ్చలంగా కూర్చుని వీణను మీటుతూ, 'ఏడుకొండలవాసా శ్రీ వేంకటేశా! అలిమేలు మంగ శ్రీ ఆకాశగంగా,' అని పాడుకొంటూ ఉంటుంది. అత్తామామలు ఈ వ్యవహారాన్ని గూర్చి అంతగా పట్టించుకోకపోయినా ఏదో ప్రమాదం పొడ సూపుతున్నట్లు మాత్రం పసిబట్టారు. మామ చక్రపాణిలో కొంత చాదస్తమున్నా మనిషి మంచివాడు. కొడుకు లాయరై బోర్డు కట్టేవరకూ కోదండరాముని గుడిలో అర్చకుడుగానే ఉన్నాడు.

'నీకు తెలియదు సరస్వతీ వకీళ్ళ వృత్తియే అంత. అన్యాయాన్ని అన్యాయంగా,అన్యాయాన్ని న్యాయంగా, ధర్మాన్ని అధర్మంగా అధర్మాన్ని ధర్మంగా, నీతిని అవినీతిగా, అవినీతిని నీతిగా, నిజాన్ని అబద్ధంగా అబద్ధాన్ని నిజంగా నిరూపించగలవాడే లాయరు. లాయరన్నా లైయ్యరన్నా ఒకటేనమ్మా.' అంటూ మొదలుపెట్టాడు చక్రపాణి. సరస్వతి అరటికాయలు తరుగుతూ వింటున్నది.

'మన రాజనీతిలో సహితం అపరాధులు శిక్షించబడకుంటే ఆ పాపం రాజుకు చెందుతుందనిలేదమ్మా.'

'ఇంకా ఏముంది రాజనీతిలో?' అమాయకంగా ప్రశ్నించింది సరస్వతి.

'అపరాధులు తప్పుకొన్నా ప్రమాదం లేదు. నిరపరాధులు మాత్రం శిక్షించబడితే రాజవంశమే నశిస్తుందని ఉందమ్మా.

'అవునవును. దొంగలకూ హంతకులకూ బుద్ధిబలాన్ని అమ్ముకోటం ఆ సంపాదనతో జీవించడం వృత్తిధర్మం. బాగానే ఉంది మామయ్యా నాకు తెలియక అడుగుతాను. అదే దొంగలకూ హంతకులకూ కండబలం ఉన్నవాడు తోడ్పడితే శిక్షార్హుడా?'

'ఈ ధర్మసూత్రాలన్నీ నీ కర్థం కావు సరస్వతీ. ధర్మవ్యాధుని కథ చదివావా? ఎవరి వృత్తి వారిదిగదా! నువ్వా 'లా' చదివుంటే యిట్లా మాట్లాడవు'

'లా' చదివినవారల్లా న్యాయాన్ని న్యాయమనే చెబుతున్నారనా మీ భావం?'

'ఆఁ...అదే.. అదే అట్లా చెబితే కోర్టులో ఉండవు. మనవాడికి సంపాదనా వుండదు.'

'కూర తరగడం ఐందీ?' అత్తగారు పెరటిలోనుండి కేకవేసింది. సరస్వతి అరటికాయ ముక్కల్ని తీసుకెళ్ళింది.

చక్రపాణికి సరస్వతిమీద గొప్ప అభిమానం. ఆమె ఇంట్లో అడుగుపెట్టిన నాటినుండీ భానుమూర్తి పట్టిన కేసల్లా బంగారమైపోతున్నది. వచ్చే కేసులు సైతం సామాన్యమైనవి కావు. పార్టీలా జేబుల నిండుకూ పచ్చనోట్లుంచుకొన్నవారే. పిచ్చయ్య వ్యవహారంలో ఫీజెంతో నిర్ణయం కాలేదు కానీ ఎన్నివేలైనా వెనుకాడేమాట లేదు. సరస్వతి సలక్షణమైన ఇల్లాలు కాకుంటే యింత సంపదా చేకూరుతుందా? ఈనాడో రేపో కారు కూడా కొనాలంటున్నాడు భానుమూర్తి. సుబేదార్ కాలనీలో అడుక్కి అడుగు నాలుగురూపాయల లెక్కన ఇంటిజాగా రిజిస్టరు కూడా అయిపోయింది. ఇంకో పదేండ్లు ఇట్లాగే గడిస్తే కోటికి పడగెత్తినా అబ్బురమేమీకాదు. ఏబీ సీడీలు రాని నాటు వకీళ్ళే లక్షలార్జించినపుడు యం. ఏ., బి.యల్ చదివిన భానుమూర్తి కోటీశ్వరుడు కావడంలో వింతేమున్నది? ఇదంతా సరస్వతమ్మ జాతక ప్రభావమేనని చక్రపాణి గాఢ నమ్మకం.

'ఆ బెరడు వెందుకల్లా జివిరేశావ్? వాటిలో ఏవో 'విటమిన్లున్నా'యని అబ్బాయి చెబుతూనే ఉంటాడుగా!' అంటూ కూర్చున్నది జానకమ్మ. కోడలుపై తనకేమీ కక్ష లేకపోయినా అనుక్షణం తన స్థానాన్ని మాత్రం ఏదో ఒకవిధంగా భద్రపరచుకొంటూ ఉంటుంది జానకమ్మ.

'అది కావత్తయ్యా! ఆ విటమిన్లు అరటికాయలో కాకుండా బెరడులో ఉండటం చెట్టు తప్పా? రైతు తప్పా? దేవుని తప్పా?' అన్నది నవ్వుతూ సరస్వతి.

'ఆర్డరార్డర్' అంటూ లోనికి వచ్చాడు భానుమూర్తి. 'యువరానర్' అంటూ ఫలహారాన్ని అందిచ్చింది సరస్వతి ఈ డైలాగ్సును విన్న చక్రపాణి 'మనవాడికి జడ్జి అయ్యే యోగం కూడ ఉన్నట్లున్నదే' అని లోలోన ఉబ్బిపోయాడు.

వెంగయ్య హత్యకేసు ఆరుమాసాలు జరిగింది. అందరూ అనుకొన్నట్లే ఎగిరిపోయింది ఎర్రగడ్డ పొట్టులాగా. భానుమూర్తి పేరు ప్రతిష్ఠలు వేయి నాలుగు చెరగులా ప్రాకిపోయినవి పదిమందీ చూస్తుండగనే పట్టపగలే జరిగిన ఖూనీ కేసులో పిచ్చయ్య తప్పుకోవడమంటే సామాన్యమా?

జడ్జిమెంటును విన్న నాటిరేయి సరస్వతి జాగరణ చేసింది. ఈ పాపంనుండి భానుమూర్తిని తప్పించమని ఏడుకొండలవాని వేడుకొన్నది. 'ఏడుకొండలవాస శ్రీ వేంకటేశా! అలిమేలుమంగ శ్రీ ఆకాశగంగా' పాడుతూపాడుతూ ఉన్నట్టుండి ఆఫీసు గదిలోకివెళ్ళి 'మీరేమైన చెప్పండి. ఈ పాపంలో ఏదో కొంత భాగం మీకూ ఉంది. తిరుపతికి వెళ్ళి తలనీ లాలిచ్చి దేవుని దర్శించుకొని హుండీలో కానుక వేసి ఆకాశగంగలో మునిగితే ఉన్న పాపాలతోపాటు అన్ని పాపాలూ పోతాయన్నది. భానుమూర్తి నవ్వుతూ 'వెళ్ళి పడుకో

పి పిచ్చగానీ' అంటూ యింకో కట్టవెత్తి ముందు పెట్టుకొన్నాడు.

ఆ మరునాడు సరస్వతి చాల ఆలస్యంగా లేచింది. జానకమ్మ పలకరించినా పరధ్యానంగా ఉండిపోయింది. చక్రపాణిని చూచి వెక్కివెక్కి యేడ్చింది. ఒళ్లు వెచ్చగా ఉంటే జ్వరం వచ్చిందేమోనని డాక్టర్ కోసం కబురంపారు. డాక్టరువచ్చి విశ్రాంతి అవసరమని చెప్పి మందిచ్చి వెళ్లిపోయాడు. వారంరోజులు గడిచినా సరస్వతి పైకి లేవనేలేదు. ఎవరు పలకరించినా ఏదో ఏకాంతంలో నుండి ఉలిక్కిపడి సమాధానమిస్తూఉంది. ప్రశ్నకు జవాబుకూ సంబంధమే ఉండదు.

'ఈ కాఫీ త్రాగవే. ఉదయంనుండి గుక్కెడు మంచినీళ్ళైనా లేకుంటే ఏమవుతుందో తెలుసా?' జానకమ్మ బతిమాలుతూ అన్నది.

'ఆకాశగంగలో స్నానంచేస్తే అన్ని పాపాలూ పోతాయి. ఉన్న డబ్బునంతా వేంకటేశుని హుండీలో వేస్తే...'

'ఏమిటే సరస్వతి, కాఫీ త్రాగమంటే ఏమిటి నీ వాగుడు?' భుజాలనుపట్టి కుదుపుతూ పైకి లేపింది జానకమ్మ. 'కాఫీనా' గట్టిగా నవ్వింది సరస్వతి. 'ఆ పాలు హంతకుని పైకంతో వచ్చిందా? కాఫీ పొడి గజదొంగ డబ్బుతోనా? చక్కెర కన్నెపిల్లను చెరచిన ఏ రవుడీయో యిచ్చిన రూకలతో...'

జానకమ్మకు తల తిరిగిపోయింది.

ఆకాశగంగ

'పడుకో పడుకో మాట్లాడకేం' అంటూ కూటంలోనికి వెళ్లిపోయింది. అప్పుడే జట్‌లో నుండి దిగిన భానుమూర్తి లోపలికి వచ్చి కోటూ గౌనూ మంచంకోడిపై పడవేశాడు.

'అబ్బీ...అమ్మాయి విషయం ఏదో చూడకుంటే...' జానకమ్మను మాట్లాడనివ్వకుండానే 'ఆం డాక్టర్ చెప్పారు లేమ్మా. అది హిస్టీరియా. ఉదయం మదరాసుకో వేలూరికో తీసుకెడితే అదే బాగవుతుందిలే' అన్నాడు భానుమూర్తి.

'హిస్టీరియానా? అంటే...'


'అదొక జబ్బులే. కాఫీ పట్టుకరా' అని పెరటిలోనికి దారితీశాడు భానుమూర్తి.

జానకమ్మలో ఆకస్మికంగా అర్థంకాని ఆందోళన ఆరంభమైంది. ఆ ఈడు వయసు మళ్లని ఆడవారికి అనేక రకాలైన జబ్బులు సంక్రమించడం ఆశ్చర్యంకాదు. ఇట్లా ఏవో ఏవేవో మాటలు మాట్లాడ్డంచేత గాలి సోకిందని ఆమె అనుమానం. అందుకు తగ్గవారిచేత చికిత్స చేయించవచ్చు. లేదా చోళంగిపురానికి వెళ్లి అర్ధమండలం యోగ నరసింహస్వామికి సేవ చేయించినా నయంకావచ్చు. ఈ ఆలోచనతో కాఫీ కప్పు నందిస్తూ 'చూడు నాయనా, చోళంగిపురానికివెళ్లి కొండపాళెంలో వారంరోజులుండి వస్తాము. నువ్వు రావద్దుగానీ నేనూ మీ నాన్నా అమ్మాయిని తీసుకవెడతాము. వారం రోజుల్లోనే స్వామి స్వప్నంలో కన్పించి ఎన్నాళ్లుండవలసిందీ చెప్పేస్తాడు' అన్నది జానకమ్మ.

భానుమూర్తి కాఫీ త్రాగుతూ 'అంతా పిచ్చికాకుంటే స్వామి యేమిటి? స్వప్నమేమిటీ? నాన్నరాగానే వేకువన ప్రయాణమని చెప్పు. వేలూరికి పోదాం. కారుకూడా అడిగిపెట్టాను' అని చెప్పి ఆఫీసుగదికి వెళ్లిపోయాడు.

జానకమ్మ హృదయం చివుక్కుమన్నది. అసలు భానుమూర్తి పుట్టిందే ఆంజనేయస్వామి వరంతో. కొండపాళెంలో ఒక్క మండలం జానకమ్మ, చక్రపాణి సేవ చేశారు. ఒకరోజు నరసింహస్వామి కొండ నధిరోహించి యోగనరసింహస్వామికి నూటయెనిమిది ప్రదక్షిణాలుచేసి సేవించేవారు. ఇంకోనాడు ఆంజనేయస్వామి కొండనెక్కి యోగాంజనేయునికి వందాయెనిమిదిమార్లు ప్రదక్షణాలు చేసేవారు. ఇట్లా కొండలెక్కి గుడులుచుట్టిపూజిస్తే జానకమ్మ స్వప్నంలో స్వామి వానర రూపంలో సాక్షాత్కరించి పెద్దజామపండిచ్చాడు. ఆ మాసంలోనే గర్భంనిలిచింది. భానుమూర్తికోసం ఆ దంపతులు పడ్డ తపన అలాంటిది. అట్లా పుట్టినవాడే ఇప్పుడేం స్వామి అంటూ ఇష్టం వచ్చినట్లల్లా మాట్లాడుతున్నాడు. ఐనా తానెవరు? ఏదో వేళకింత కబళం వేసింది తిని రామా గోవిందా అంటూ కాలక్షేపం చెయ్యాలికానీ అబ్బాయి మాటకు అడ్డం చెబితే ఏముందిక?

ఆరాత్రి చక్రపాణి చాల దీర్ఘంగా ఆలోచించాడు. సరస్వతికి ఏ జబ్బూలేదని అతని అనుమానం. ఆమెలో పాపభీతి అమితంగా ఉంది. కాఫీలో పాలు హంతకుని పైకంతో వచ్చింది. కాఫీ పొడి గజదొంగ పైకంతో కొన్నది. చక్కెర కన్నెపిల్లను చెరచిన ఏ రౌడీయో యిచ్చిన రూకలతోనో కొన్నది. అన్న ధోరణిలోని అంతరార్థం యేమై ఉంటుంది? సరస్వతి ఇట్లా అన్నదని జానకమ్మ చెప్పినప్పటినుండీ చక్రపాణి సతమతమైపోతున్నాడు. అసలు సరస్వతిలో యిలాంటి అనుమానాలు యెందుకు ప్రవేశించాయి? హంతకులు, రౌడీలు, గజదొంగలు, బ్లాక్



ధూర్తులు, లంచగొండులూ గుమ్మంలో అడుగుపెట్టడమే తన కిష్టం లేదు. ఆఫీసు గదిలో వెంకటేశ్వరుని బొమ్మను ఉంచడానికి సైతం ఆమె ఆత్మ అంగీకరించలేదు.

'ఇక్కడ దయ్యాల పటాలు, భూతాల బొమ్మలు, ఇచాల నృత్య చిత్రాలను ఉంచాలి కాని దేవుని మూర్తులెందుకు మామయ్యా' అని నవ్వుతూనే దేవస్థానం వారి కేలెండర్ని తీసుకెళ్ళి హాలులో తగిలించింది. 'వృత్తిధర్మమంటే ఏమిటి? డాక్టర్ వున్న రోగాన్ని కుదర్చడమా? లేని రోగాన్ని సృష్టించడమా?' అని మొండిగా వాదిస్తుంది సరస్వతి.

చక్రపాణి యెక్కువగా చదువుకోలేదు. ఆంగ్లభాషా పరిచయ మత్యంత స్వల్పం. బారిష్టర్ గాంధీనుండి భూలాభాయి దేశాయ్ వరకూ గుర్తుకొస్తారు. సత్యాన్ని గుర్తింపచెయ్యడానికి ఉచితంగా కోర్టులకు వెళ్ళి వాదించిన న్యాయవాదు లెందరో ఉన్నారు. అబ్బాయిని అడిగితే 'హంతకుడు కోరినపుడు అతని పక్షం వకాల్తా పుచ్చుకోకపోవడం అన్యాయ మంటాడు. అధర్మమనీ చెబుతాడు. ఏమిటో మరి చక్రపాణికి శరీరమంతా వేడెక్కిపోయింది. ఎవ్వరికీ లేని ధర్మసందేహం సరస్వతికే ఎందుకు పుట్టాలి? అసలు దీనిని ఒక ధర్మసందేహమని చెప్పడంలో ధర్మముందా? ధర్మమంటే ఏమిటి? ఇట్లా ఆలోచిస్తూనే మూడవ జాములో మెల్లగా కునుకుతీశాడు. కలత నిదురలో ఏదో కల. సరస్వతి ముఖంనిండుగా పసుపు రాసుకొన్నది. పెద్ద తిలకం పెట్టుకొన్నది. కొత్త బట్టలతో లక్ష్మివలె కళకళలాడుతున్నది. ఒక చేతిలో వీణ. మరో చేతిలో కామాక్షి దీపం! మెల్లగా అడుగుపై అడుగువేస్తూ గడప దిగి వెళ్ళిపోతున్నది. తానేమో బిగ్గరగా 'సరస్వతీ! సరస్వతీ' అంటూ రోదిస్తున్నాడు.

చక్రపాణి స్వప్నావస్థలోనే పెట్టిన కేకలకు జానకమ్మ మేలుకొన్నది. ఆమెకు స్వప్న వృత్తాంతాన్ని చెబితే ఇంకేమున్నది? 'ఏదో కలవరింతలే' అంటూ సరస్వతి గదివైపు వెళ్ళాడు. ఆమె నిశ్చింతగా నిద్రపోతున్నది. జానకమ్మ కూడా సరస్వతిని చూచి వచ్చి పడుకొన్నది. చక్రపాణికి నిద్రపట్టలేదు. ఏదో యెరుగలేని ప్రమాదం ముందున్నదని అంతరాత్మ స్పష్టంగా హెచ్చరిస్తున్నది. అంతా భగవదేచ్ఛ అనుకొన్నాడు.

వేకువన నాలుగింటికే కారువచ్చి ఇంటి ముందు ఆగింది. బాషాసాహెబు కారు కేసులో భానుమూర్తి వకాల్తా పుచ్చుకొని ఉన్నందున సాహెబుగారు కారు పంపించారు. కారుక్రింద పడ్డవాడు అనామకుడేమీ కాడు. ఆరు మహాడీలు అరవై ఎకరాల పంట పొలమూ వున్న పదిలక్షల కుబేరుడు ప్రతాపయ్య కొడుకు. పుట్టింది ఒక్కడే. గిట్టింది ఒక్కడే. ఎంతైనా తగంబడతాను ఉండిమాత్రం ఎవర్ని ఉద్ధరించడానికి కూచున్నాడు ప్రతాపయ్య. కర్మజాలక ఆ సమయంలో కారు నడిపింది డ్రైవరుకాడు. బాషా కొడుకు కాశిం. విధివిలాసం వాడూ తండ్రికొక్కడే బిడ్డ. ఎటూ పోయినవాడు పోయాడు. వీడుకూడా ఉరికంబ మెందుకెక్కాలని లోకం అంటున్నది. కాని డబ్బుగదా! ప్రతాపయ్య ఉన్న పదిలక్షలూ ఏడవనుభవించడానికి? సుప్రీంకోర్టుదాకా చల్లి పారేస్తానంటున్నాడు. ఈ కేసు భానుమూర్తి చేతిలో పడింది గనుక భయమే లేదని బాషా నమ్మకం. భానుమూర్తి నోరుతెరచి అడగాలి కాని కారును ఓవ్రూట కివ్వడమేమిటి ఉచితంగానే ఉంచుకోమని చెప్పగలడు బాషా. భానుమూర్తి పైకి చెప్పకున్నా మనస్సులో మాత్రం అనుకొనే ఉన్నాడు. డబ్బులిచ్చి కారును కొనే అవసరం తప్పింది. కాశిం బ్రతికి బయట పడితే అంతేచాలు. ఆమాత్రం తాను చెయ్యగలడు. ఫస్ట్‌క్లాసు కారు రావే వస్తుంది. అసలది యాక్సిడెంటే కదా! ఊపిరిసలపకుండా ఆ కేసులోనే నిమగ్నుడయ్యాడు భానుమూర్తి. ఆనాడు కూడా అర్ధరాత్రి వరకూ అదే కట్టను చూస్తున్నాడు.

ఉదయం ఐదింటికే కారు బయలుదేరింది. తొమ్మిదోగంటకల్లా ఆస్పత్రిలో అడ్మిషన్ పూర్తిచేశారు. కోర్టుకు వెళ్ళక తప్పదని భానుమూర్తి నాన్నగారి చేతికి రెండువందలిచ్చి కారెక్కాడు.

సరస్వతి కొద్దిగా కోలుకొంటున్నట్లు కన్పించినా ఒంట్లో సత్తువమాత్రం దిగజారిపోతున్నది. భాషా కారు అందుబాటులో నున్నా భానుమూర్తికి వ్యవధిలేదు. పరిసరాలలో పదిమైళ్ళ పరిధిలో నున్న సారా కేసులన్నీ తనకే వస్తున్నాయి. భానుమూర్తి ప్రతిభతో సారా వ్యాపారం కుటుంబ పరిశ్రమగా రూపొందినదని అంటే అతిశయోక్తి అనుకోరాదు. అతనికీ కేసులంటే నల్లేరుపై బండి. కేసులు చిన్నవైనా చిల్లరెక్కువ. అర్ధాంగిని విస్మరించి ఆదాయాన్నే చూస్తున్నాడని అనుకోరాదు. ఆమెపద్ద కూచొని మాత్రం చేయగలిగిందేముంది? తానెటూ డాక్టరు కాడు. ప్లీడరాయె. వృధాగా అమూల్యమైన కాలాన్ని వినియోగించడం అర్థరహితమని అతని వాదం. ప్రతి సమస్యనూ హేతువాదంతో పరిష్కరించడం అతనికలవాటు. అనా గుమాస్తాను రెండుమార్లు పంపించాడు. దేనికైనా మంచిదని మరో మూడు వందలు పైకంకూడా యిచ్చి పంపాడు.

పదిహేను రోజులు గడిచాక చక్రపాణి గుమాస్తాతో చెప్పి పంపడమేగాక రెండు జాబులు వ్రాసిన వెనుక భానుమూర్తి వేలూరికి ప్రయాణమయ్యాడు. ఆ రాత్రి ఎంతో బలవంతంతో అక్కడే ఆగిపోయాడు. సరస్వతి మాట్లాడుతున్నది కాని స్వరం మాత్రం చాల సన్నగిల్లింది ఆమె మాటల్లో యెన్నో భావాలు దోబూచులాడుకొంటున్నవి. ఆశ్చర్యమేమంటే ప్రతి అయిదు నిమిషాలకూ ఆమె ఆకాశగంగను స్మరిస్తుంది. 'ఆకాశగంగ చల్లని తల్లి. అక్కడ స్నానంచేస్తే సర్వ పాపాలు నాశనమవుతాయి. మీరు వెళ్ళిరండి. నా మాట వినండి. వెంకటేశ్వరు డెంత మంచివాడనుకొన్నారు. ఏడుకొండలవాడు ఎంత చక్కనివాడు.'

'ఇంకా ఉంది నాన్నా పిచ్చి. నెలరోజులైనా ఇక్కడే ఉండటం మంచిది' అన్నాడామె మాటలు విన్న భానుమూర్తి.

'పిచ్చి. పిచ్చి, అయ్యో తల్లీ! ఆకాశగంగా! అలిమేలు మంగా!...' అంటూ వెలవెలా పోతున్న సరస్వతిని చూచి 'ఏడ్వక పడుకో' అంటూ వెళ్ళిపోయాడు భానుమూర్తి.

బాగా చదువుకోకపోయినా అమ్మాయి చురుగ్గా ఉందని ఆనాడు నాన్నగారి బలవంతాన అంగీకరించాడు కానీ మరీ యింత అధ్వాన్నంగా తయారవుతుందనుకోలేదు భానుమూర్తి. ఐనా అదే నయమవుతుందిలే అనుకొంటూ వెళ్ళి పడుకొన్నాడు.

ఉదయం ఎనిమిదింటికే ఊరికి వచ్చేశాడు. ఇంటి ముందు కారు ఆగింది. అన్ని తలుపులూ తెరుచబడే వున్నవి. ఐదారు మంది పోలీసులున్నారక్కడ భానుమూర్తి ఆశ్చర్యంతో లోపల అడుగు పెట్టాడు. ఏముంది? అంతా ఐపోయింది. రెండుమూడు క్షణాలలోనే గ్రహించాడు. పాతికవేలు రొక్కం, భార్య నగలు, వంట గదిలో పాత్రలు బీరువాలో బట్టలు... ఇదేం కలా యదార్థమా! రెండు కళ్ళూ నులుముకొని పరిశీలించి చూశాడు. నిజమే. అంతా పోయింది. ఆఫీసు గదిలోలా పుస్తకాలూ, ఫర్నిచరూ, రికార్డులూ తప్ప అంతా ఊడ్చేశారు.

భానుమూర్తి పట్టుతప్పి పేము కుర్చీలో చతికిలపడి పగిలిపోతున్న గుండెల్ని చిక్కబట్టు కొన్నాడు. చెమటపడుతున్నా నాలుక పిడచగట్టుకొని పోతున్నది.

'రాత్రి ఎప్పుడో జరిగినట్టుంది. ఉదయం తెలిసిందే పరుగెత్తుకొంటూ వచ్చామండీ' అన్నాడు కానిస్టేబుల్ ఎంతో సానుభూతిని వ్యక్తం చేస్తూ. భానుమూర్తి ఏమీ మాట్లాడకుండా ఇంటి వంతా కలయ చూస్తున్నాడు వీధివైపే తాళాలను బద్దలుకొట్టి లోపలికి ప్రవేశించినట్టు జాడలు కన్పిస్తున్నవి. అంతే ఐవుంటుంది. ఏం చెయ్యాలిప్పుడు? ఆ పాతిక వేలుతోపాటు ఈ పాతికవేలనూ బ్యాంకిలోనే పడవేసి వుంటే ప్రమాదం తప్పి వుండేది. ఈ ఇన్‌కంటాక్సు వాళ్ళు ప్రాణాలను తోడేస్తారు. రొక్కం యింత పోయిందన్నా చిక్కే. అయినా ఏదో చెప్పి తప్పుకోవచ్చు. దేనికీ పోయినవన్నీ లిస్టు వేస్తే! ఎన్ననీ? ఏవేవనీ? పచ్చనోట్లూ బంగారం తప్ప గుడ్డా గుసురూ చెంబూ గిన్నెల విషయం తనకేం తెలుసు? దేనికీ అప్పన్నైనా రమ్మంటే...ఆమెకు తెలిస్తే కుప్పకూలి పోతుంది. ఇంతకూ ఈ దొంగల్ని పట్టేదెట్లా? ఈ పోలీసుల కంటే ఆ పోలీసు కుక్కలే నయంకదా! వాటిని తెప్పిస్తే...!


'మీరు వచ్చాక లోపలెవరూ అడుగు పెట్టలేదు కదా?' ఉన్నట్టుండి ప్రశ్నించాడు భానుమూర్తి.

'లేదండీ' అన్నారు పోలీసులందరూ ఏకకంఠంతో. భానుమూర్తి ఒకసారి వారి ముఖాలవైపు చూశాడు. ఆ క్రితం మూడు రోజులకు ముందు నాటి రాత్రి అనూరాధా వర్కుషాపులో నాలుగు బేరింగులు దొంగిలించిన అబ్బాయిని పోలీసులకు అప్పగిస్తే అబ్బాయినీ, బేరింగుల్నీ, రికార్డునూ అదృశ్యం చేసి కూచున్నారని ఊరు ఊరంతా ఒక్కటే గోలగా వుంది. ఎవరినీ నమ్మడానికి వీలుకాని 'దినాలివి. కంచెలు చేలను మేస్తాయని గోడలు పెడితే అవి కూడా దాడిచేస్తున్న అధ్వాన్నపు రోజులివి. అయినా తాను లాయరు. వారు పోలీసులు! ఎవరి వృత్తి ధర్మం వారిది!

'సరే. అంతా రికార్డు చెయ్యండి. తలుపులకు తాళంపెట్టి ఆ ఆ కుక్కల్ని తెప్పిద్దాం. ఆఁ... మన యస్. పి. గారు వ్నారు కదా!'

'ఉన్నారండీ' మళ్ళీ ఏక కంఠంతో సమాధాన మిచ్చారు పోలీసులు. లాయరు వ్యవహారమిది. అందులోనూ భానుమూర్తి విషయం చెప్పాలా? ఆవులిస్తే ప్రేవుల్ని లెక్క పెట్టడమే కాదు. పాగా తాకితే చాలు పండినెరిసిన వెంట్రుక లెన్నో నెరిసిపోకుండా, మిగిలి ఉన్న నల్లని కురులెన్నో అంచనా వేసే అఖండ ప్రతిభావంతున్నడు భానుమూర్తి.

భానుమూర్తి ఇంటిలో దొంగలు పడ్డ విషయం దశదిశలా ప్రాకిపోయింది. దొంగల్ని పట్టుకొని శిక్షించకుండా



పాముమను బాబట్టకుండా ఊరుకొంటాడా భానుమూర్తి! పోలీసులు అష్టకష్టాలు పడి గాలించి అచూకీ తీసి రాబట్టిన సొమ్మునే గుర్తించడానికి వీలుకానిసొమ్మని మొండిగా వాదించి దొంగల తప్పజెప్పించిన భానుమూర్తి తనసొమ్ముల నెలా గుర్తించగలడో చూడాలని నిరీక్షిస్తున్నవారూ లేకపోలేదు. భానుమూర్తి కోర్టులో విజృంభించి 'పేరు లేదు కనుక ఈ వెండి కంచం నీదేనని ఎలా చెప్పగల'వంటూ నిలదీసి అడిగినరోజులున్నవి. మరో కేసులో ఈ పచ్చనోట్లపై నెంబర్లు తెలుసా? ఈ నోట్లు ఈ వందరూపాయల నోట్లు నీవేనని ఎట్లా చెప్పగలవని నాలుగువేలు పోగొట్టుకొన్న వెంకటేశాన్ని ఏడిపించి ఏడుచెరువుల నీళ్ళు త్రాగించాడు. అత్యంత రహస్యమంటూ చెవుల్లోనే ఊదుకొన్నారు ఊరంతా! ఆ కేసును కొట్టివేస్తే ఆ నాలుగువేలలో సగం భానుమూర్తిదని మాట చేసుకొన్నారంటారు. పాపం పుణ్యం భగవంతు డెరుగు. కానీ భానుమూర్తి యింట్లో పడ్డ దొంగలు మాత్రం ఆయన వకాల్తా పుచ్చుకొనే పార్టీలలో ప్రముఖులైన గజదొంగలేనని ఒక అపోహ నాడనాడా ప్రాకిపోయింది. దొంగలు మాత్రం అంత చెడ్డవారా? దేశమంతా చెడిపోయినంత బాగా వారు చెడిపోలేదే! తిన్న ఇంటికే వాసాలను లెక్కించేటంతటి ప్రజ్ఞాప్రాభవాలు వారికెలా అలవడినవి? ఆ విద్యను నేర్పే శిక్షణాలయా లెక్కడున్నవి? వారు కాదేకాదనీ ఇటీవలనే సరిహద్దుల్లోనుండి వచ్చిన ఒక గజదొంగల ముఠా ఈ పని చేసిఉంటుందని పోలీసుల వాదం!

భానుమూర్తి ఆ రోజల్లా ఈ తతంగం లోనే పూర్తిగా మునిగిపోయాడు. మరునాడు పోయిన పాత్రలు బట్టలు తదితర వస్తు సరంజామానంతా లిస్టు వేయించుకు రావడానికి నెల్లూరికి వెళ్ళాడు. సమయానికి చక్రపాణి లేడు. జానకమ్మ మాత్రం సరస్వతి మంచంవద్ద కూచున్నది. భానుమూర్తిని చూచి 'రా నాయనా' అంటూ లేచి నిలబడ్డది.

'అంతా పోయిందమ్మా' అంటూ కూర్చున్నాడు భానుమూర్తి. ఈ మాటల్ని విన్న సరస్వతి దిగ్గున లేచికూర్చున్నది. 'ఏమిటి'

కాబట్టి అలా అంటున్నావ్?' ప్రశ్నించింది వెంటనే జానకమ్మ అర్థం పట్టలేక.

ఇంట్లో దొంగలు పడి అంతా దోచుక పోయారన్నాడు భానుమూర్తి. 'పోయిందా! పీడాపోయింది. ఇప్పుడైనా ఆ మిగిలించేమైనా ఉంటే ఏడుకొండలవాడి హుండీలో వేసి ఆకాశగంగలో మునిగితే ఆ మిగిలిన పాపం...'

ఉండలేకపోయాడు భానుమూర్తి. కుడిచేతిని బాగా వెనక్కి చాచి గూబపై ఒక్కటి అంటించాడు. సరస్వతి గూబ గుయ్యిమన్నది. అంత పశుత్వం భానుమూర్తిలో ఎలా ప్రకోపించిందో మరి! ఎక్కడో హృదయంలో మారుమూల సరస్వతి ప్రవృత్తిపై గూడు కట్టుకొన్న అసహ్యం అప్రీతి ఏవగింపు ఒక్కసారిగా విజృంభించినవి. జానకమ్మ పట్టుకొనే లోగానే ఎడమచేత్తో సరస్వతి మరో చెంపపై ఛెళ్ళున కొట్టాడు. ఆ దెబ్బతో ఆమె స్పృహ తప్పి మంచం మీద నుండి క్రిందికి ఒరిగి పోయింది. అప్పుడే హాల్లో ప్రవేశించిన నర్సు భానుమూర్తి రెండవ దెబ్బతో క్రిందపడ్డ సరస్వతిని జానకమ్మ సాయంతో యెత్తి మంచంపై పడుకోబెట్టి నాడిని పట్టి చూచింది ఆమెకు నాడి చిక్కలేదు. రెట్టించిన ఆందోళనతో డాక్టరు వద్దకు పరుగెత్తింది. ఇంతలో చక్రపాణి వచ్చాడు. అతన్ని చూడగానే జానకమ్మ బావురు మన్నది భానుమూర్తి కంపిత హృదయంతో కిటికీ ఊచల్ని పట్టుకొని బాహ్య ప్రపంచం వైపు చూస్తూ నిలబడ్డాడు. ప్రాకారం గోడపై అయిదారు కాకులు పిచ్చుక పిల్లను ప్రాణంతోనే చీల్చి వేస్తున్నవి. చూస్తుండగానే పిచ్చుక రెండు ముక్కలైనది. ఆ ముక్కల్ని ముక్కులతో కరచుకొన్న కాకులు పైకి లేచినవి. మిగిలినవి వాటిని అనుకరించాయి.

చక్రపాణి ప్రశాంతంగా నిదురపోతున్నట్లున్న సరస్వతి వైపు దృష్టిని సారించి శిలాకుడ్యం వలె నిలబడిపోయాడు. డాక్టర్ సరస్వతిని పరీక్షించి అటూ ఇటూ చూచి నిశ్శబ్దంగా వెళ్ళిపోయాడు, నాలుగైదు నిమిషాల్లోనే ఆసుపత్రి పరివారమంతా చేరి పోయారక్కడ. భానుమూర్తి ఆ గుంపులో నుండి తప్పుకొని కారు దగ్గర నిలబడ్డాడు. డ్రైవరు తన్ను సమీపించగానే నాలుగువందల రూపాయల నోట్లతోపాటు పర్సులో నున్న చిల్లరనంతా అతని వద్ద యిచ్చి 'నాన్నగారి దగ్గరిచ్చిరా' అన్నాడు. అతడు లోపలికి వెళ్ళగానే తానా వైద్యశాల నుండి నిష్క్రమించాడు.

సరస్వతి హత్య చేయబడినట్లు స్పష్టంగా గ్రహించిన డాక్టరు పోలీసులకు కబురు చెయ్యకుండా ఉండలేకపోయ్యాడు. హంతకుడామె పురుషుడే కావడం పైగా విద్యావంతుడై ఉండడం అందులోనూ మంచి లాయరుగా పేరు మోసినవాడు కావడం అందరికీ అమితమైన ఆశ్చర్యాన్ని కల్గించినవి.

ఆస్పత్రితోపాటు అన్నివాడలూ గాలించినా హంతకుని జాడ తెలియరాలేదు. అతడు పరారీ ఐనట్లు ద్యోతకమైనది. శవపరీక్షానంతరం చక్రపాణి శవాన్ని తీసుకపోయాడు. జానకమ్మ అన్ని బరువులనూ మోసే భూదేవివలె మౌనంతో వెంబడించింది.

ఇల్లు తాళం వేయబడి ఉన్నా చక్రపాణి పగులగొట్టించాడు దొంగలు పడ్డ కొంపలో అస్తమించిన గృహలక్ష్మిని చూచిన ఇరుగు పొరుగువారు ఎన్నో వ్యాఖ్యానాలు చేశారు. లోకపోకడ అట్టిది. ఏవరికర్మ వారిదన్నారంతా! కాని అందరి కళ్ళూ భానుమూర్తి కోసం కలయజూచాయి. చక్రపాణి ఎంతటి సత్యవాదియైనా ఆ సమయంలో చిన్న అబద్ధమాడక తప్పలేదు భానుమూర్తి అర్జంటు పనిమీద హైదరాబాదు వెళ్ళిపోయాడనీ అతడు వచ్చేవరకూ శవాన్ని అట్టే ఉంచడానికి వీల్లేదనీ అన్నాడు. సరస్వతికి తల్లిదండ్రులు లేకపోయినా అన్న నాగపూరులో ఉద్యోగం చేస్తున్నాడు. అండగా రాలేదని తేలిపోయింది. ఉన్న బంధువులూ మిత్రులూ కలిసి సరస్వతి శవాన్ని దహనం చేశారు.

ఎట్లా తెలిసిందో చెప్పలేముకాని కాటిలో పూర్తిగా సరస్వతి శవం తగలబడకముందే భానుమూర్తియే భార్యను కొట్టి చంపాడనీ ఊరంతా పాక్కిపోయింది. ఈ వార్త నిజంకాదని అనేకమంది వాదిస్తున్నా నిజమేనని భానుమూర్తియే స్వయంగా పోలీస్‌స్టేషనుకు వెళ్ళి స్టేట్‌మెంటు యిచ్చినట్లు తెలిసి ఊరంతా విస్తుపోయారు. ఆత్మహత్యకే తలపడ్డ భానుమూర్తి తన నేరాన్ని ఒప్పుకొని శిక్షను అనుభవించడమే యుక్తమని తోచి ఊరికివచ్చి పోలీస్‌స్టేషన్లో కబురుచేశాడనికూడా కొందరన్నారు. చక్రపాణికీ ఉదంతం తెలిసినవెనుక కొడుకును కలుసుకొన్నాడు. భానుమూర్తి ఎంతో నిగ్రహంగా కన్పించాడు. "బ్యాంకులో డబ్బున్నది. కర్మనంతా సక్రమంగా జరిపించండి. అమ్మను దిగులుపడవాదని చెప్పండి." అని మాత్రం చెప్పారు. జానకమ్మ జైల్లో కొడుకున్న గదిని తన కన్నీటితో కడిగి వెళ్ళిపోయింది. భానుమూర్తి మిత్రులెందరో వచ్చారు కాని అతని దృష్టిని మరల్చలేక పోయారు.

కర్మ జరిగిపోయింది. ఇంటిలో పడ్డ దొంగల ఆచూకి మాత్రం దొరకలేదు. పోలీసుల పరిశోధన సాగుతూనే వున్నది. డాక్టరు సర్టిఫికేట్ యిచ్చాడు. నర్సు సాక్ష్యం యిచ్చింది. ఆమె సాక్ష్యంలోను జానకమ్మ సాక్ష్యంలోనూ భానుమూర్తి కోపం వచ్చి కొట్టాడనీ, రెండే దెబ్బలనీ చెప్పారు. నేరం నేరంగానే కల్పించింది. భానుమూర్తి తాను కొట్టినది సత్యమేనని ప్రకటించాడు. న్యాయమూర్తి భానుమూర్తికి నాలుగేళ్ళ కఠినశిక్ష విధించాడు. హత్య ఉద్దేశపూర్వకమైనది కాదని పేర్కొన్నా సరస్వతి ప్రాణం పోవడానికి భానుమూర్తి దెబ్బలే కారణమైనందున నాలుగేళ్ళ కఠినశిక్ష విధించడమైనదన్నాడు.

వెండంటి కాపురం ఇట్లా బద్దలవుతుందని ఎవరనుకొన్నారు? వెన్నవడే తరుణంలో భాండమే బద్దలైపోయింది.

ఏ దేవుడైతే భానుమూర్తిని ప్రసాదించాడో ఆ దేవుడే వాడిని రక్షించి మనకు అప్పజెప్తాలన్నాడు చక్రపాణి. 'మనం ఈ ఊళ్ళో బ్రతకలేము. పూలమ్మినచోట కట్టెలమ్మి జీవించగలమా? ఆ కొండపాదానికే వెళ్ళి ఏతో సత్రంలో తలదాచుకొని ఆ స్వామికి ఈ నాలుగేళ్ళూ సేవ చేద్దా'మన్నది జానకమ్మ. ఈ ఆలోచన బాగానే

ఉన్నట్లు కన్పించింది చక్రపాణికి. అంత కంటె గత్యంతరం లేదు. ఇంటిని ఖాళీ చెయ్యడానికి సామాన్లంటేగా! అన్నీ దొంగలే ఊడ్చేశారు అలా పుస్తకాలూ, కుర్చీలూ, మేజా, మంచం వగైరాలను ఎదురింటి గోపాలయ్య కప్పజెప్పి జానకమ్మ చక్రపాణీ కట్టుబట్టలతో ఘటికాచలం రైలెక్కారు.

భానుమూర్తి చెఱసాలలో నిబ్బరంగా కూర్చున్నాడు. నెలకోమారు జానకమ్మ, చక్రపాణి జైల్లోనున్న భానుమూర్తిని కలుసుకొంటూనేవున్నారు. భానుమూర్తిలో బాహ్యంగా కన్పించని అదృశ్యశక్తి ఏదియో తన ప్రభావాన్ని విస్తృతపరచుకొంటున్నది పైకిమాత్రం లౌకికదృష్టితో అప్యాయంగా తల్లిదండ్రులని లాలించి పంపుతున్నాడు.

అసలీ జీవితానికి నిర్వచన మేమిటి? చావుపుట్టుకల అంతర్య మేమిటి? దేవుడున్నాడా? ఉంటే ఎందుకు కన్పించడు? అసలు దేవుని చూడాలనే ఆలోచన తన కింతవరకూ పుట్టలేదెందుకు? దేవుడు తిరుపతిలోనే ఉన్నాడా? పాపాన్ని నశింపజేసే శక్తి ఒక్క ఆకాశగంగకే ఉన్నదా? తాను ఘటికాచల యోగాంజనేయుని 'వరప్రసాదం'తో జన్మించినట్లు అమ్మ చెప్పినమాట నిజమేనా? ఇల్లాంటి ప్రశ్నలు వందలు వేలు, లక్షలు! హృదయాంబుధిలో దధి మర్ధనమే జరుగుతున్నది. అవతరించనున్నది అమృతమో! హాలాహలమో! బాధ. ఏదో బాధ. అమితమైన బాధ. అనిర్వచనీయమైన బాధ. ఆ భరింపరాని బాధలోనుండి ప్రభవించగలిగిన దేమివున్నది? ఒక్క భక్తి మాత్రమేగదా! భానుమూర్తి బంధఖానాలో భక్తి అనే సూత్రంతో బంధించబడి తన హృదయ మందిరంలోనే భగవంతుని పట్టి బంధించడానికి విశ్వప్రయత్నం చేస్తున్నాడు. ఎవ్వరికీ తెలియని, చెప్పినా అర్థంకాని ఆంతరంగికమైన ఈ అంతర్యుద్ధంలో అతడెన్నో అనుభూతులను పొందకలిగాడు. అనుభవాల నధిగమించిన ఆ యనుభూతులలో అతడనేక సంశయాలను తీర్చుకోగలిగాడు.

సరస్వతి ప్రతిరాత్రీ కాకపోయినా రెండు మూడు రోజులకొకసారి కన్పిస్తూనే వున్నది,


ఏడుకొండలవాన శ్రీ వేంకటేశా
తిరుమేలుమంగ ఓ ఆకాశగంగా! ఆకాశగంగా...' తన వీణారవంతో ఈ పాటను విన్పిస్తూనేవున్నది స్వప్నానుభూతుల్లో. తాను సందర్శిస్తున్న ఈ సత్యాన్ని అతడు లోకానికి చెప్పలేదు చెబితే నమ్మేవారున్నారా? ఉంటారా? జైలరు సానుభూతి వహించినా అధికారులంతా ఆదరించినా భానుమూర్తిలో మార్పులేదు. అతడు పరధ్యానంలో గత జీవితంలోని సంఘటనల నుండి గుణపాఠాలను గుర్తించుకొంటున్నాడు. స్వప్నాలలో భావి జీవితంలోని దివ్య సన్నివేశాలను సందర్శిస్తున్నాడు.

కాలచక్రంలో నాలుగేండ్లు అంత వేగంగా దొర్లిపోగలవని భానుమూర్తి అనుకోనేలేదు అతని సత్ప్రవర్తన కారణంగా నలభై రోజులకు ముందే అధికారులు విడుదల చేశారు. ఈ విషయం చక్రపాణికి జానకమ్మకు తెలియదు. భానుమూర్తి బాహ్య ప్రపంచంలో అడుగు పెట్టినా అతనిలో ఎట్టి ఆనందమూ అంకురించలేదు. దైన్యమూ ప్రవేశించలేదు. ఆ స్థితప్రజ్ఞత ఎట్లా అలవడినదో అతనికే ఆశ్చర్యం! తనకీ లోకంతో పనిలేదు. తనతో ఈ లోకానికి ప్రయోజనమున్నా తాను మునుపటివలె ఉపయోగపడాలనీ అనుకోలేదు. తాను నడిచిపోతున్నదారి నిజానికి ఏ వైపునకు వెడుతున్నదో! తనకు తెలియకనే నడుస్తున్నాడు. చివరికా దారిలో వెడుతున్న బస్సును చూచి అది తిరుపతిరోడ్డేనని తెలుసుకొని ఆశ్చర్యపోయాడు. సరస్వతి ఏం చెప్పింది? వేంకటేశ్వరుని హుండీలో కానుకవేసి ఆకాశగంగలో స్నానం చెయ్యమన్నది. ఆమె చనిపోయిన వెనుక ప్రతి కలలోనూ ఈమాటే చెబుతున్నది. ఆమె చనిపోయినా ఆమె కోర్కెను తీర్చడం తన కర్తవ్యం! అందుకేగా ఈ నాలుగేళ్లు జైల్లో ప్రాణాలను నిల్పుకొన్నది. అసలామె చనిపోయిందా? చనిపోయినవారు మళ్లీ స్వప్నాలలో ఎట్లా కన్పిస్తారు? మూడునాలుగేళ్ల క్రితం జైలు గవాక్షంలో నుండి క్రిందికి జారుతున్న త్రాడును చూపి 'అదిగో పాము పాము' అని గొంతెత్తి అరచినపుడే గదా తాను మేల్కొన్నాడు. ఎంతటి అపూర్వసంఘటనమది! బారెడు నల్లని నాగు. క్షణ మాలస్యమై ఉంటే తన్నే కాటు వేసేదేమో?

ఇంతకూ బ్రతికి ఉన్న వారెవరు? చనిపోయినా బ్రతికున్న వారెవరు? బ్రతికి ఉండీ చనిపోయిన వారెవరు?

భానుమూర్తి పాదాలు నొప్పిపుట్టే వరకూ నడిచాడు పొద్దుగూకింది. సద్దుమణిగింది అప్పుడేదో కొద్దిగా ఆకలి వేసింది. అంతమేరా నడచినవాడికి కనుచూపు మేరలో కన్పించే జనపద మేమంత దూరమని అన్పించలేదు. అన్నం ఎవరు పెడుతారు? తిన్న ఇంటికే కన్నంవేసిన దొంగలకు వకాల్తా పుచ్చుకొని ఉన్న పున్నెమునుకూడా ఊడగొట్టుకొన్న తనకు అన్నం ఎవరు పెడుతారు?

(63 వ పేజీ చూడండి)



మూడు ముళ్ళు

అచ్యుతవల్లి

జరిగిన కథ

కవిరాజు ధన్వంతరి విలయం సదన్ గారికి ఇద్దరు సంతానం ఇద్దరు కొడుకులు ద్వితీయ కామేశ్వరి. పెళ్ళికి ఎదిగి వుంది. అన్నగారు వాసు, చిట్టిబాబు కాలేజీలో చదువుతున్నాడు. ఆఖరిది సుభద్ర. చిన్నవాడు జబ్బు మనిషి. చేస్తు తున్నాడు. భార్య జగదాంబ, పిల్లలూ అంతా ఆయన సంపాదన మీదే ఆధారపడి వున్నారు. కామేశ్వరి కంటె సుభద్ర అందంగా వుంటుంది. కామేశ్వరికి ఇరవై సంవత్సరాలు నిండినా ఏ ఒక్క సంబంధమూ స్థిరపడడం లేదు. వచ్చేపోయేవాళ్ళూ వస్తున్నట్టుగానే, ఆ రోజు కూడా ఒక సంబంధం వచ్చింది. రెండవ పెళ్ళివాడైన కేశవమూర్తితో కామేశ్వరికి వివాహమైంది.

5

కామేశ్వరి జంకు జంకుగా అడుగులు వేస్తూ తమ గదిలోనికి వెళ్ళింది. కేశవ ఇంకా నిద్రపోలేదు. ప్రక్కమీద పడుకునే ఏదో చదువుకుంటున్నాడు. ఆ బెడ్రూంలో రెండు గోడ్రెజ్ మంచాలు వున్నాయి. రెంటికీ దేనికి దానికిగా దోమతెరలున్నాయి తలాపి గోడకి వేలాడుతున్న జీరోవాట్ బల్బులున్నాయి. రెండు మంచాలమీదా డన్లప్ పరుపులు, తలగడాలు వున్నాయి! ఒక గోడవారగా ఒక సోఫా నలుగురు కూర్చునేందుకు వీలుగా వుండేది వుంది. రెండుగోడల కెదురుగా నిలువుటద్దాలు అమర్చి వున్నాయి. సీలింగ్ ఫాను పైన ఏకాలమూ, గిరగిర తిరుగుతూనేవుంటుంది. గోడకి ఒకవారగా ఆరుకోణాలు గల పెద్ద డ్రాయరూ దానిమీద పెద్ద స్టాండ్‌లో బెల్జియం అద్దం వున్నాయి ఒక గోడ వారం అయిదడుగుల గోడ్రెజ్ బీరువా వుంది. కామేశ్వరి వచ్చిన అలికిడి విని కేశవ లేచివచ్చి సోఫాలో కూర్చున్నాడు. కామేశ్వరి నెమ్మదిగానే పాలగ్లాసు తీసుక వచ్చి అందిచ్చింది. కేశవ పాలు త్రాగేదు ఖాళీ గ్లాసు తీసి డ్రాయరుమీద పెట్టి కట్టి వుంచిన తమలపాకుల కిళ్ళీ ఇచ్చింది. కేశవ తీసుకున్నాడు. కామేశ్వరి నిలబడి వుండటం చూసి 'కూర్చో కామేశ్వరీ!' అన్నాడు. కామేశ్వరి ప్రక్కన జంకుగా కూర్చుంది. ఒకవంక సాయంత్రం మాధవ ఎదురుగా నిలబడిపోయినందుకు సంజాయిషీ అడుగుతాడేమో అనే బెదురూ ఇంకోవంక ఏమన్న... అనే లజ్జా పీడించాయి కామేశ్వరిని.

'సాయంత్రం...' అన్నాడు కేశవ.

పై ప్రాణాలు పైపైనే పోయాయి, కామేశ్వరికి. 'మాధవ నీ కెలా తెలుసు? అతనితో అంత చనువు నీ కెలా వుంది?' మొదలైన ప్రశ్నలూ, 'నావద్ద నుండగా అలాంటి స్వేచ్ఛా ప్రసంగాలు బాగుండవు!' అనే నీతి పాఠాలూ వస్తాయనే ఆమె వూహించింది.

'నీవు మెట్రిక్ ప్యాసయినా నన్నావు కదూ!' అన్నాడు కేశవ!

'అమ్మయ్యా!' తేలిగ్గా ఊపిరి పీల్చింది కామేశ్వరి.

'అవునండి!' అంది వినయంగా.

'పి. యు. సి. లో జేరదామని వుందా!' అన్నాడు.

'మీ ఇష్టం!' అంది కామేశ్వరి.

'పెళ్ళి కాకపోతే చదివేదానివి కాదా!' అన్నాడు.

'పెళ్ళి కానప్పుడు చదువుకోవాలనే వుద్దేశంతనే మెట్రిక్ పరీక్షకి కట్టాను' అంది కామేశ్వరి.

'అయితే ఇప్పుడుమటుకు అడ్డేముంది? కాలేజీలో జేరి చదువుకో! నళిని ఎలాగూ వెళ్ళుతుందికదా కాలేజీకి! నువ్వూ దానితో పాటే చదువుకోవచ్చును!' అన్నాడు కేశవ.

'మీ ఇష్టం,' అంది కామేశ్వరి.

కామేశ్వరి వెంపు చూసాడు కేశవ! అదే సమయంలో కామేశ్వరి కూడా కేశవ వెంపు చూసింది. ఆమె కళ్ళల్లోని మెరుపుకి కేశవ వివలితుడైనాడు! తెల్లగా మిసమిసలాడే శరీరంతో ఎప్పుడూ మంచి గంధంలా సువాసనలు వెదజల్లుతూండే రాజేశ్వరితో అతను ఇరవయియేళ్ళు సంసారం చేశాడు! రాజేశ్వరి అతనికి భార్యగా సంతృప్తి కలిగించినా, కలిగించకపోయినా సొసైటీ లేడీగా బాగా పేరు ప్రఖ్యాతులు ఆర్జించుకునేది! సోషల్‌వర్క్‌లో ఆమెకి ఆమెయే సాటిగా వుండేది! చిల్డ్రన్ వెల్‌ఫేర్ కమిటీకి, వుమెన్స్ వెల్‌ఫేర్ కమిటీకి ఆమె అధ్యక్షురాలిగా వుండేది! ఆమె కార్యకలాపాలు సీతమ్మగారికి నచ్చేవి కావు!

'ఇంట్లో నవమాసాలూ మోసి కని వున్న పిల్లకి పాలిచ్చుకుందుకు తీరటం లేదు. కాని వూళ్ళో పిల్లలకి పాల డబ్బాలు పంచిపెట్టటానికి తయారవు తుంది. ఇంట్లో పెద్ద ముండని పరిచర్య చేయలేక ఛస్తాంటే కాస్త సాయి తాగా రాదు కాని, వుమెన్ వెల్‌ఫేర్ కమిటీకి అధ్యక్షత వహిస్తుందట. ఇంట గెలిచి రచ్చ గెలవాలన్న సామెత వూరికే పుట్టిందా? ఇంట్లో చంటిపిల్ల దాన్ని వదిలేసి సభలూ, సన్మానాలనీ ఇలా పూరట్టుకుని తిరుగుతూ అర్ధరాత్రి

అదృష్టంకొద్దీ ఇలాంటి సంబంధం కలిసి వచ్చింది. కాని, చిన్నదానికి మళ్లీ రెండుమూడువేలు లేందే, శుభ్రమయిన సంబంధం కుదరదు కదా! ఇదయినా రెండోపెళ్లి కనుక ఇంత తేలిగ్గా చేసుకుంటామంటున్నారు అదే మొదటిపెళ్లి అయితే వాళ్ల సంబంధం గురించి వూహించనైనా వూహించలేనంత దూరంలో వుండాల్సిన వాళ్లం! అయినా వసుంధర చేసుకుంటాం అని దృఢంగా చెబ్తోంది. కాని నాకంత నమ్మకంలేదు. అయినా, కాలేజీలో వుద్యోగం చేస్తున్నాడు. భార్య పోయి మూడుసంవత్సరాలు దాటుతోంది. ఈపాటికి ఏ అమ్మాయినైనా చూడకుండా వుంటాడా! కాలేజీల్లో పాతికేసేళ్ల ఆడపిల్లలు చదూతారుకదా! మరిఇంతకాలం తేలికి ఆగాడో! మనకి తెలీదు చేసుకుంటామన్నప్పుడు, ఇవ్వమనే చెప్పొచ్చుకూడా ఎందుకు?' అంది జగదాంబ

'మే' నెలలో కామేశ్వరికి, కేశవమూర్తితో పెళ్లయిపోయింది. పెళ్లిపీటలమీద. తొలిసారిగా కేశవ వెంపు చూసింది కామేశ్వరి. అదే సమయంలో కేశవ కూడా తన చెల్లెలు, తనికి నిర్ణయించిన నవవధువు వెంపు పరీక్షగా చూసాడు కామేశ్వరిని చూసేసరికి కేశవకి జాలి వేసింది. 'పాపం! పేద ఇంటిపిల్ల! కనుక, తన సరదాలన్నీ కప్పెట్టుకుని తనని చేసుకుందుకు అంగీకరించింది' అనుకున్నాడు కేశవ. కేశవని చూడగానే, కామేశ్వరికి జాలి వేసింది. కళ్ళు దించుకుంది అతని చూపులతో తన చూపులు కలవగానే ఆమెకి సిగ్గువేసింది.

'పాపం! చదువుకున్నవాడు! గౌరవనీయుడు! ఎటూ కాని వయసులో అందమైన సహచరిని కోల్పోయాడు! కరుణామూర్తి అయిన అతనిని, తను ఏవిధంగా, ఆ నిర్మోహత్వాన్నించి విడగొట్టకలదు? అందమైన భార్య తనకి దక్కదన్న దురభిప్రాయంతో తన్ని చేపట్టటాని కంగీకరించాడు కాబోలు! వదిన—వసుంధర కూడా అందుకే తన్ని ఏరికోరి చేసి వుంటుంది!' అనుకొంది కామేశ్వరి. ఆహూతుల సమక్షంలో కామేశ్వరి మెడలో మూడుముళ్లూ వేసాడు కేశవ!

కేశవ తల్లి సీతమ్మకి, జగదాంబ తత్వం ఏమీ నచ్చలేదు 'రెండో పెళ్లి వాళ్లకి ముచ్చట్లు ఎందుకు?' అన్నట్లు అతి కుల్పంగా ఒక పూట భోజనాలు పెట్టి ఏదో పెళ్లి అంటే పెళ్లి అని అయిందనిపించారు సీతమ్మ మనస్సు రుంజాకున్నట్లు అయ్యింది.

'బొత్తిగా ఇంత ముదనష్టపువాళ్ళేమిటే నమూ! పానకం బిందెలవ్వాల్సియ్యలేదు?' అంది కూతురితో సీతమ్మ.

'పోన్లెద్దూ ఏదో లేనివాళ్లు పాపం!' అంది వసుంధర

'నసే! నీ అత్తవారి వెంపువాళ్లని వెనకేసుకురాకు' ఆమె తరహా చూస్తే, నాకు వళ్లు మండుకవస్తోంది. ఇంత గతిలేని మూక ఉనుకోలేదే! ఎలాంటి



శ్వరితో గడిపిన సుఖానుభూతులు నెమరుకువస్తాయ్! ఆ ఆవేశంలో కామేశ్వరిని ఏదయినా బలవంతం చేస్తే, ఆమె అభిప్రాయ మేమిటో తన కింతవరకూ తెలీదు! కుటుంబపు దారిద్ర్యావస్థలో కన్నెచెర వదలటమే దుర్భరంగా తోచి నిరాశతో వప్పుకుందో! లేక తనంటే మనస్ఫూర్తిగా ఇష్టపడి......

'ఛ ఛ! నాకింకా ఈ వయసులో మనస్ఫూర్తిగా ఇష్టపడే పిల్లది కావాలనుకోవటం, ఛ ఛ! ఏమీ బాగులేదు!' అనుకున్నాడు కేశవ!

'చదువుకుంటూనా!' అంటే మీ ఇష్టం అన్నది కామేశ్వరి! 'నాతో సంసారం చేస్తావా అంటే కూడా మీ ఇష్టమే సమాధానమా!' ఈ తలపుతో అతనికి చిన్నగా నవ్వు వొచ్చింది.

'పడుకో కామేశ్వరీ!' అంటూ తనని తను సంబాళించుకుని తన మంచం మీదకు పోయి దోమతెర దించుకుని పడుకున్నాడు కేశవ!

* * *

'మన అమ్మాయిని కాలేజీలో జేర్పించారట!' అంది జగదాంబ.

'కూతురు చదువుతోంది కదా! కాస్త సాయంగా వుంటుందికదా అని దీన్ని జేర్పించారు కాబోల్ను' అన్నాడు నరసయ్య.

చిట్టిబాబు పి. యు. సి. ప్యాసయి వాడు. బి. ఎ. కి కామేశ్వరిదగ్గర అట్టే పెట్టామన్నది జగదాంబ.

మూడుముళ్ళూ


'ఛీ ఛీ! ఏ ముఖం పెట్టుకుని వాళ్ళింటికి వెళ్ళేది! పెళ్ళయి నాలుగు నెలలు కావస్తోన్నా ఒక వుత్తరం ముక్కయినా వ్రాసేరా! వాళ్ళ పిల్ల మనింట్లో వుంది. దాని క్షేమవార్త మనకు తెలపాలన్న జ్ఞానమన్న వుందా!' సంబంధం కలుపుకుంటే వుండే తీరువ ఇదేనా! రాకపోకలు, ముద్దు ముచ్చటలు లేనివాళ్ళలో మనమేమని మన ఇబ్బందులు చెప్పకోగలం!' అన్నాడు నరసయ్య.

'అల్లాగంటే ఎల్లాగండీ! పిల్ల నిచ్చుకున్నవాళ్ళం! మనకు అల్లాంటి పట్టింపులు పెట్టుకుంటే ఎల్లా కుదురుతుందీ! మనమే ఎల్లాగో అల్లా సర్దుకపోవాలి!' అంది జగదాంబ.

'సరి సర్లే! అవసరంవస్తే వసుదేముడు గాడిద కాళ్ళు పట్టుకున్నాడట! మీ ఏడుపేదో మీరు యాడవ్వండి! నాకేం తెలీదు! అయినా, దానికేనా బుద్ధి వుండొద్దా! కన్న తల్లితండ్రుల కొక వుత్తరం వ్రాయాలన్న ధ్యాసేనా లేదు! మన బంగారం మంచిదైతే కంసాలివాడి నెందుకనాలి! మూడుముళ్ళూ పడగానే తమకి కన్నవాళ్ళున్నారనే సంగతి విస్మరిస్తారు ఈ ఆడపిల్లలు!' అన్నాడు నరసయ్య.

'కొత్తగా కాపురానికి వెళ్ళిన పిల్లకి వుత్తరాలు వ్రాసేటంత స్వతంత్రత ఎక్కడుంటుంది! చిన్న పిల్లనా, అమ్మనీ, నాన్ననీ చూడాలనీ బెంగ పెట్టుకుందుకు? అంటారు! మనమే వకసారి వెళ్ళి సంగతి సందర్భాలు విశదంగా తెలుసుకోవాలి!' అంది. జగదాంబ.' 'నువ్వెళ్ళితే వెళ్ళు నేనురాను!' ఖండితంగా చెప్పేడు నరసయ్య,

తల్లినీ, తమ్ముణ్నిచూసి, సంబరపడిపోలేదు కామేశ్వరి. సీతమ్మ మటుకు, మహా మర్యాద చేసింది. జగదాంబ కూర్చున్నచోటనించి లేపకుండ ఫలహారాలూ, పానీయాలూ సరఫరా చేసింది. కామేశ్వరికి, సీతమ్మ మర్యాద ఒకవాటకంలా తోచింది. నిన్నటిదాకా పానకం బిందెలివ్వలేదనీ, పట్టుతాపితలు ఇవ్వలేదనీ, సణుగుతూండే అత్తగారు ఇవ్వాళ ఈ మర్యాద లెందుకు చేయాలి! తన మనసులోవున్న మాటలన్నీ తన తల్లి రాగానే పట్టుకు దులిపేయ కూడదూ! 'మా అబ్బాయికేం తక్కువ అని పెళ్ళిని ముష్టిపెళ్ళిలా చేసేవు?' అని ఎందుకు అడగదు? లోపల కుళ్ళు పెట్టుకుని, పైకి ఈ మన్నన మర్యాదలెందుకు? కామేశ్వరి మనస్సులో గింజుకో సాగింది. మధ్యాహ్నం భోజనాలయినాక, సీతమ్మ నిద్రపోయినప్పుడు, జగదాంబ, నెమ్మదిగా కామేశ్వరి గదిలోకి వచ్చింది. కామేశ్వరి గదిలోని, ఖరీదయిన సోఫాసెట్టులూ, దేవకన్యలు పవళించేట్టున్న పాలనురుగు లాంటి పట్టుపరుపులూ, దోమతెరలతో మంచాలూ, చూసేసరికి, జగదాంబ, దిగ్భ్రమ చెందింది. వసుంధర వాళ్ళ పుట్టింటివారు కలిగిన వాళ్ళని వినడమే కాని ఇంత వాజూకయిన ఫర్నిచర్‌తో అధునాతనంగా వుంటారని ఆమెకి తెలీదు. జగదాంబ, అక్కనీ రెండో పెళ్ళివానికి ఇచ్చారు. అక్కతోపాటు జగదాంబ కూడా, అక్క అత్తవారింటికి వెళ్ళింది. అప్పుడు జగదాంబకు పది పన్నెండేళ్ళకన్న ఎక్కువ లేవు! జగదాంబ అక్కకు, చాలా డబ్బున్న వాళ్ళని, రెండోపెళ్ళి వాళ్ళకిచ్చారు. పెళ్ళిలో అక్కభర్తని చూసింది జగదాంబ. తలపూర్తిగా బట్టతల అయిపోయింది. కొంచెంగా బొజ్జకూడా వుంది. ఆమె అక్కకు మటుకు బాగానే నచ్చాడు పెళ్ళికొడుకు! వడ్డాణం, కాసులదండ, కంటె-




లిప్టన్స్ హిమాలయన్
గోల్డెన్ డస్ట్ టీ
HIMALAYAN
FINEST
GOLDEN DUST TEA
LIPTON'S
FINEST
GOLDEN DUST TEA
మేలిరకం "డస్ట్"
టీలలో
సాటిలేనిది
ఈ టీతో మీరు కమ్మని,
చిక్కని బంగారు
ఛాయగల టీ
కప్పుల వెంబడి కప్పులు అతి త్వరలో
తయారుచేయగలుగుదురు. ఈ పానీయమును
మీరే త్రాగి చూడండి. అతిథులకుకూడా
యివ్వండి. మీరు తప్పక సంతోషముతో
వికసిస్తారు. అప్పుడు మీ ఆనందభరితులైన
అతిథులుకూడాను. లిప్టన్స్ హిమాలయన్
గోల్డెన్ డస్ట్ టీ మేలిరకం టీలలో
నిజంగా అద్వితీయమైనది.
లిప్టన్స్ అంటే
మంచి టీ
LIPTON

మూడుముళ్లూ

పెట్టారు జగదాంబ అక్కకు! అరచేయి అంతేసి జరీపువ్వులున్న ఎర్ర పట్టుచీర పెట్టారు. జగదాంబ నగలూ, చీరలూ, చూసి మురిసిపోయింది. జగదాంబ అక్క అత్తవారిల్లు మండువా ఇల్లుగా వుంది. సగం ఇల్లు పేడమన్ను వేసి అలకాల్సిందే! వాకిట్లో, గడ్డివాములు, ధాన్యం పురులు వున్నాయి! పెరట్లో మంచినీళ్లనూయి, ధాన్యంగాదెలు, పశువుల పాకలూ, ప్రహరీ గోడలకి పిడకలు తరపటం, అంతా విచిత్రంగా కన్పించింది జగదాంబకు! పెళ్లయినాక జగదాంబ అక్క ఎప్పుడూ గర్వంగా తిప్పుకుంటూ మాట్లాడేది గోచీపోసి చీరకట్టుకునేది! జగదాంబకు కామేశ్వరి ఇల్లు చూసేసరికి, తాను చిన్నప్పుడు చూసిన అక్క అత్తవారిల్లు జ్ఞప్తికి వచ్చింది. కామేశ్వరి ఇల్లు దివ్య భవనంలా వుంది. ఇంట్లో ప్రతిగదిలోనూ సీలింగ్‌ఫాను లున్నాయి ఖరీదయిన సోఫాలు, వాటికి మంచిరంగుల్లో కవర్లు, వున్నాయి. ప్రతిగదిలోనూ, మూలన చక్కని త్రిభుజాకారపు బల్లలు, వాట్లమీద అందమయిన, ఫ్లవర్‌వాజ్‌లు వున్నాయి. తన కూతురు అదృష్టవంతురాలు అనుకొంది! అల్లుడు కూడా, అంత వయసుమీరిన వాడిలా కనపడడు!

క్రింద పరిచిన ఎర్రని తివాసీమీద. కూర్చుంది కామేశ్వరి. జగదాంబ కూడా కూర్చుంది కూతురి దగ్గర.

'చిట్టిబాబు బి.ఎ. లో చేరతానంటున్నాడు!' వాంటీ ప్రస్తావనగా అంది జగదాంబ.

'అల్లాగా!' ముక్తసరిగా అంది కామేశ్వరి.

'నీ కూతురు కూడా, బి.ఎ. నే చదువుతోందిట కాదా?'

'అవును'

'ఎన్నో యేడు చదువుతోంది!' అంది జగదాంబ.

'ఇది ఆఖరు సంవత్సరం. ఆ అమ్మాయికి!' అంది కామేశ్వరి,

'మన చిట్టిబాబుకి, ఆ అమ్మాయి, పుస్తకాలు పనికి వస్తాయేమో! ఇక్కడే కాలేజీలో, చేర్పించుతాను. బావగారు కూడా, రెండు ముక్కలు చెప్తుంటారు వాడికి!' అంది జగదాంబ బులిపెంగా. జగదాంబ చెప్తుంటే, కోపం వచ్చింది కామేశ్వరికి.

'ఆ అమ్మాయి, నాతోనే, తిన్నగా, మాట్లాడదు! అల్లాంటి మనిషి వీడికి పుస్తకాలుఇచ్చి, స్నేహితంగా వుంటుందా.? ఇప్పటికే నాకు చీరెలూ, సారెలూ ఘనంగా ఇచ్చిపంపలేదని, మా అత్తగారు, నన్ను దెప్పుతూ వుంటారు. వీణ్ని ఇంట్లో అట్టే పెట్టుకుంటే, ఇల్లా సంసారం అంతా, దోచుకతినొచ్చుకదా అనే రెండోపెళ్లివాడికి ఇచ్చారు అంటారు! ఎందుకొచ్చిన తంపులు నాకు!' అంది కామేశ్వరి.

'రెండోపెళ్లివాడికి కూడా, కట్నకానుకలూ, సారెచీరెలూ, పెట్టి పెళ్లి చేయాల్సివస్తే, ఇంక పెళ్లిళ్లు ఎల్లా చేస్తాం? ఏవో ఖర్చులు కలిసివొస్తాయనే, కదా, ఒకరు కాళ్లుకడిగి కన్యాదానం చేసిన కాళ్లనే, మళ్లీ కడగటానికి ఒడంబడటం. ఆ మాత్రం ఖర్చులేనా కలిసి రాకపోతే రెండోపెళ్లివాళ్లకి పిల్లనిచ్చుకుని లాభం ఏమిటీ?' అంది జగదాంబ.

'నిజమే! ఖర్చులు కలిసిరావాలనే, రెండోపెళ్లివాళ్లకి ఇచ్చి చేస్తారు! ఆయనకి రెండోపెళ్లికాని, నాకు రెండో పెళ్లికాదుగా మరి? నాకోసం మీరేం చేసారు? కన్నందుకు. అందునా పెద్ద అందచందాలు లేని, అనాకారి పిల్లను కన్నందుకు, నా మెళ్లో, మూడుముళ్లూ వేయించటమే పరమావధి అనుకున్నారు! పెళ్లికి అంటూ నాకోసం మూడువేలూ దాచాము అన్నారు. ఆ డబ్బులో సగమున్నా నాకోసం ఖర్చు పెట్టారా? మొదట నన్ను పెళ్లాడుతా నన్న అబ్బాయికి, రెండువేలు కట్నం ఇవ్వటానికి సిద్ధపడ్డారు, అందులో సగమున్నా నా పెళ్లికి ఖర్చుపెట్టి, ఆడపిల్లకి ఇవ్వాల్సిన చీరలూ సారెలూ కొంటే మా అత్తవారు నన్నేమన్నా మాటలు అంటారా? ఆ పెళ్లికొడుకు కన్నా, మావారు ఎందులో తీసిపోయేరనీ, మీకు ఆ లోకువ! కేవలం, రెండోపెళ్లి అన్నకారణంతో మీరంత తక్కువగా చేసారు. ఇప్పుడు; ఏ ముఖం

పెట్టుకుని, నా తమ్ముడికి నేను చదువు చెప్పించుతాను అంటూ ఇంట్లో పెట్టుకో గలనూ! నువ్వే చెప్పు! ’అంది కామేశ్వరి.

‘ఎంత చదువు చదివావే! లక్షణంగా కోటలాంటి ఇంట్లో పడవేస్తే, ఇంకా ఏవో పెట్టుపోతలు తక్కువ అయ్యాయని గొణుక్కుంటూవా? మూడుముళ్ళూ పడ గానే నీది, నాది, అంటూ తయారవు తారు. ఈ ఆడపిల్లలు!’ అంది జగదాంబ.

‘అత్తవారింట సకల భోగభాగ్యము లున్నా, మగనిమీద తన కెంత మక్కువ కలిగున్నా, ఒకప్పుడు తన పుట్టింటి కొసపడును’ అని వుంది కదా!’ అంది నవ్వుతూ కామేశ్వరి!

చిట్టిబాబు, అక్కడవున్న రెండు మూడు రోజులలో నళినిని ఉత్సాహంగా పలకరించబోయేడు. కాని ఆ పిల్ల, ముఖం, ముటముట లాడించుకుంటూ తప్పుకపోయింది. చిట్టిబాబు ప్రాణం చిచుక్కుమంది!

సాయంకాలంవేళ వంటపని కామే శ్వరి చూస్తోంది. సీతమ్మ, జగదాంబ. తీరిగ్గా, వాళ్ళు చాపకుని కబుర్లు మొదలెట్టారు.

‘నేను అన్నానమ్మా, వదినా! దానికి చదువెందుకురా నాయనా అని! హాయిగా ఇంట్లో పనీపాటా చూసుకుని సంసారం చేసుకునీ, పిల్లకి చదువెందుకు? నేనా పెద్దదాన్ని? ఏ మాట, కాస్త లోకం తెలియగా అన్నా, అదిగో అత్తగారుపుండ, ఆంక్షలు పెట్టోంది అంటారు. కాని అసలు ఇబ్బంది గ్రహించరుకదా! పెళ్ళి కాని పిల్లలు చదూకుందుకు వెళ్తేనే, సవాలవాలుగా మాటలు అంటూ వెంట పడుతూ వుంటారు మగకుర్రాళ్ళు! ఇంకా, ఈ రెండో పెళ్ళి పెళ్ళాం చదువు కుందుకు, కాలేజీకి వస్తే, ఇంక వూరు కుంటారా! వెర్రివాడి పెళ్ళాం, వాడవదిన, అన్నట్లు వెంటపడతారు! అసలే ఈ వూళ్ళో కాలేజీ పిల్లలు పుట్టి రాలుగాయి మూకి!’ అంది సీతమ్మ జగదాంబతో.

‘అవును ! సంసారం చేసుకునేవాళ్ళకి చదువు లెందుకండీ ! పెళ్ళి కాకపోతే, చదువుకుని పుద్యోగాలు చేసుకుంటూ బ్రతుకుతారు, కదా అని, చదువులు చెప్పించుతారు మరి!’ అంది.

ఆ మాటకి, సీతమ్మ ప్రాణం చివుక్కు మంది.

‘మా నళిని తల్లిదండ్రే దర్జా చదువు అనుకో! దాని తల్లి సొమ్ములన్నీ దానికే ఇచ్చేస్తాం! మా కేశవాయక్కూ నా కూతురంటే పంచప్రాణాలూనూ ! పాతిక వేలన్నా కట్నం ఇచ్చి, సుబ్బరమయిన సంబంధం చేస్తాడు. అది అయితే, చదువు సరదాకోసం చదువుకుంటోంది ! ఈ లాంటి లూకాయిగాళ్ళు దన్నేం చేయగలరు ?’ అని తన మనవరాలి గొప్ప తనాన్ని పరిష్కరించింది. రెండు మూడు రోజులుండి జగదాంబా, వాళ్ళూ వెళ్ళి పోయేరు.

* * *

కాలేజీ వదిలి అరగంటయినా, ‘నళిని’, ఇంకా గరల్స్‌రూంవద్ద నిలబడివుండటం చూసి, మాధవ గరల్స్‌రూం వరండాలోకి వెళ్ళి నిలబడ్డాడు. మాధవని చూసి నళిని వరాండామీదికి వచ్చింది. గరల్స్ రూంలో అమ్మాయిలు కలకలం చేయటం వరాండాలోకి వినిపడుతోంది.

‘ఏం! ఇంకా వుండిపోయేవేం?’ అన్నాడు మాధవ.

‘నువ్వున్నావని !’ చిలిపిగా అంది నళిని.

‘నువ్వుంటావని నేనూ వున్నా! మనం వుంటామని కారూ వుంటుంది’ అన్నాడు మాధవ.

‘కథకులు మీరు! మీరెక్కడ !’ అంది నళిని.

‘ధన్యుణ్ణి! అదుగో మీ కారు వస్తోంది! వాహనయోగం కలిగించుతావా!’ నవ్వుతూ అన్నాడు మాధవ.’


‘తప్పకుండా! మీ కన్నానా!’ అంటూ రూం వద్దకివెళ్ళి.

‘కారు వచ్చింది కామేశ్వరీ!’ అంది. కామేశ్వరి తలవంచుకుని పుస్తకాలు పుచ్చు కునివచ్చి కారు వెనకసీటులో కూర్చుంది. మాధవ, డ్రైవరూ ముందు సీట్లలో కూర్చున్నారు. ‘నళిని’ కామేశ్వరి ప్రక్కన కూర్చుంది. ఇంటి దగ్గర కారు ఆగగానే తన పుస్తకాలు కూడా కామేశ్వరి కిచ్చి.

‘నువ్వెళ్ళు కామేశ్వరీ! నేను ఇతన్ని ఇంటివద్ద డ్రాప్ చేసివస్తాను!’ అంది నళిని.

‘నళిని’ కామేశ్వరిని, కామేశ్వరీ అనే పిలుస్తూంటుంది. మాధవ, కామేశ్వరిని కాలేజీలో జేరినది మొదలు నళినితో రావటం పోవటం చూస్తూనే వున్నాడు. నళిని, కామేశ్వరిని వరస పెట్టి ‘పిన్ని’ అని పిలవకపోవటంతో ‘కేశవ’ భార్య కామేశ్వరి అని కాలేజీలో ఎవరికీ తెలి యదు. ‘కేశవ’ పెళ్ళి వేసంగి సెలవల్లో అవటం, గృహప్రవేశం మొదలైన హంగు, ఆర్భాటాలేమీ లేకపోవటం, వాళ్ళ ఇల్లు వూరికి చివరగా పెద్ద తోటలో వుండటం చేత కేశవ మళ్ళీ పెళ్ళివిషయం వూళ్ళో పాకిపోలేదు! తగినంత పబ్లిసిటీలేకుండానే వాళ్ళకి మూడు ముళ్ళూ పడిపోయేయి!

తనుకి తానుగా కామేశ్వరి కాని, నళిని కాని, వాళ్ళ మధ్యనున్న సంబం ధాన్ని బయట పెట్టుకోలేదు. ‘నళిని’కి కామేశ్వరిలాంటి ఆకర్షణ లేని పిల్ల తమ ఇంటికి యజమానురాలు అని



చెప్పుకోవటానికి నామర్దాగా తోచింది. నళిని చక్కని చుక్కల్లేవుంటుంది. ఆమె తన అందానికి తానే అతిశయం పెంపొందించుకుంది! అసలు మామూలుగా మాట్లాడటానికే 'నళిని' తనతో సరి సమానమయిన అందగత్తెలూ, ధనవంతుల పిల్లలూ అయితే కాని, నోరు విప్పదు. కామేశ్వరి నలుగురు ఎదుటా ఆ పిల్లని పలకరించితే చిరాకు ప్రదర్శించుతుంది. అందుచేత కామేశ్వరి ఎప్పుడగా నళినిని క్లాసు పిల్లల ఎదురుగా పలకరించటానికి సాహసించదు. నళినికి తనపట్ల సద్భావం లేదని కామేశ్వరికి తెలుసును! న్యాయంగా కామేశ్వరికి, నళినిమీద సర్వ హక్కులూ వున్నయి! ఆమె పూజనీయమైన మాతృస్థానంలో నిల్చుంది కనుక! కాని నళినికి ఆ హక్కు కామేశ్వరి కియటం బాగుండలేదు. కామేశ్వరిమీద తనకే అన్ని హక్కులూ వుండాలని భావించింది. 'కుటుంబపు ప్రతిష్ఠ రచ్చకెక్కకుండా కామేశ్వరి ప్రవర్తనని తనకి సరిదిద్దాల్సిన బాధ్యత కలదని భావించింది నళిని! కాలేజీలో జేరిన కొత్తలో కామేశ్వరి ఒకరోజు.

'కొంచెం! ఈ లెఖ్ఖ చూడు నళినీ! నాకు రావటంలేదు!' అని అడిగింది నళినిని.

నళినికి వళ్ళు దహించుకపోయింది.

'నా పాఠాలు నేను చదువుకోలక్కర్లా! నాది డిగ్రీ కోర్సు! నీకు తెలియదాబోల్సు! తెలీనివి మీ ఆయన్ని అడిగి చెప్పించుకో!

పెంపుడుముళ్లూ

లేకపోతే అందమైన కుర్రాడిని నీకు, ఈడూ, జోడుగా వుండే కుర్రాడిని చూసి ప్రైవేటు పెట్టించమను!' అంది నళిని.

కామేశ్వరికి సిగ్గుతో చచ్చిపోయినంత పనయింది. పెళ్లి అయిన కొత్తలో 'నళిని'నిచూసి మురిసిపోయింది కామేశ్వరి! సుభద్రలాగే అందమయిన నాజూకయిన నళినంటే ఆప్యాయితేకలిగింది కామేశ్వరికి! చదువుకొంటున్న 'నళిని'తో స్నేహంగా ఆడుతూ పాడుతూ, రోజులు గడపొచ్చనుకున్న కామేశ్వరి కలలు నీటి అలలైనాయి!

ఒకరోజు సీతమ్మకి వంట్లో నలతచేసి ప్రొద్దుట లేవలేకపోయింది. అలాగే పడుకుండిపోయింది. ఆరుగంటలకల్లా తన గదిలో టేబుల్‌మీద కాఫీ రెడీగా లేకపోవటంతో 'నళిని' లేచి ఇవతలకు వచ్చింది. పడుకున్న బామ్మని చూసి.

'ఏం బామ్మ! వంట్లో బాగాలేదా!' అని ప్రేమగా పలకరించింది. ఎప్పుడూ చిర్రల గొడ్డులా చిర్రూబుర్రూ మంటూ వుండే నళిని ఇంత ప్రేమగా అడగటం చూసి సీతమ్మ పొంగిపోయింది.

'అవునే తల్లీ! నడుం నొప్పిపట్టింది! కదలనీటలేదే అమ్మా!' అంది.

'కామేశ్వరీ!' అంటూ క్రిందనించే మేడమీదకు వినబడేలా ఒక గావు కేక పెట్టింది నళిని. అప్పుడే లేచి ఇవతలకు

వస్తోన్న కామేశ్వరి వురుకులతో పరుగులతో మేడ మెట్లు దిగబోయింది. నాలుగుమెట్లు వున్నాయనగా చీరకుచ్చెళ్లు కాళ్లకి అడ్డం తగిలి బోర్లగిలా పడిపోయింది. ముఖంమీద నిమ్మకాయంత బొప్పి కట్టింది కామేశ్వరికి!

'అదేటి కామేశ్వరి! బామ్మకి వంట్లో బాగులేకపోతే పెందరాళే లేచి కాఫీ పెట్టాలని తెలీదూ!' అంది


'అయ్యో! లేవగానే పడిపోయేవే!' అని మాటవరసకన్న సానుభూతి చూపలేని ఆ పిల్ల కాఠిన్యతకు తనలోతనే మధనపడింది కామేశ్వరి!

'చూడు కామేశ్వరీ బామ్మకు వంట్లో బాగుండేదకా కొంచెం పెందరాళే లేచి ఇంటిపనులు చూస్తోండు!' అంది నళిని.

క్వార్టర్లీ పరీక్షల ముందు రాత్రుళ్లు ఎక్కువ ప్రశాంతంగా వుంటుందని అప్పుడే చదువుకునేది కామేశ్వరి! దానికి నళిని.

'చూడు! కామేశ్వరీ! రాత్రి అర్ధరాత్రి దాకా మీ గదిలో దీపం వెలుగుతూనే వుంది! మా నాన్నారి ఆరోగ్యం అంత గట్టిమైనది కాదు! అర్ధరాత్రిదాకా ఆయన్ను చదువు చెప్పమని వేధించకు! నీకు నిద్ర రాకపోతే క్రింద గదిలో కూర్చుని చదువుకో! లవేది!

నర్మగర్భంగా వున్న ఆ ఎత్తి పొడుపు మాటలకి కామేశ్వరి పసిమనస్సు గిజగిజలాడేది! ఆమె తండ్రి ఆరోగ్యం ఆమెకెంత ముఖ్యమో, తన భర్త ఆరోగ్యం తన కంత ముఖ్యం కాదా! ఆమెకంటె తనకే, కేశవ ఆరోగ్యం ముఖ్యమన్న సంగతి చదువుకుంటున్న నళినికి ఎందుకు తెలియదు? తన సర్వసౌభాగ్యం 'కేశవ' జీవితంతో ముడిపడివుందని తెలియకనేనా ఆ పిల్లది అనని అల్లా శూలాలవంటి వాగ్బాణాలతో వేధించటం! కామేశ్వరి కళ్లు నిండుకునేవి! భర్తతో నళిని మాటల ఈటెలు గురించి చెప్పదామన్నా సంకోచం కలిగేది. అల్లా సవతికూతురు తప్పేదో వేధించుతూందనుకోవటం సవతి తల్లి లక్షణాలలో ప్రధానమైంది అనుకుంటారేమో అని భయపడేది! ఇల్లా లజ్జాసంకోచాలతోనే కాలం దొర్లించుతోంది కామేశ్వరి! (ఇంకా ఉంది)



వారఫలం

16-2-68 శుక్రవారం మొదలు 22-2-68 గురువారం వరకు

మేషం: మీకు యిష్టం లేకపోయిన, యితరుల వ్యవహారాల్లో జోక్యం చేసుకోవలసి వస్తుంది. ప్రయాణాలు శ్రమ మీద ఫలిస్తాయి. వృత్తిలో పోటీవారితో పోటీ పెరుగుతుంది రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. పోటీవారిలో గౌరవం బాగా ఉంటుంది.

స్త్రీలకు — ఆరోగ్యం బాగా ఉంటుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

వృషభం వ్యాపారంలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు వ్యాపారం భారీ మొత్తాన చేయడంవలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. పోటీవారిలో గౌరవం బాగ ఉంటుంది ప్రయాణాలు శ్రమమీద ఫలిస్తాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారల్లో కార్యభారం పెరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిధునం: కొన్ని వ్యవహారాల్లో మీరు మొగి మాటాలకు లొంగిపోయే ప్రమాదం ఉంది వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. విద్యా వైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరుగుతుంది

స్త్రీలకు — ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధువుల వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది

కర్కాటకం ప్రయత్నించిన పనులకు ఆటంకాలు రావటం అనుకోని వ్యవహారాలు నెరవేరడం వంటి సంఘటనలు జరుగుతాయి. వృత్తిలో శ్రమ మీద అనుకూలత లభిస్తుంది. అధికారుల వలన జరుగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి. మిత్రులకు సహాయం చేస్తారు. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు:— సంతోషకరమైన వార్తలను వింటారు. పుణ్యకార్యాలు చేస్తారు.

సింహం: వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలను చాకచక్యంతో నెరవేర్చుకొనగలరు. రావలసిన డబ్బు మీద ఆధారపడి యితరులకు వాగ్దానాలు చేయడం తగదు రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి. ఉద్యోగంలో మిత్రులకు ఉపకారం చేయగలరు. నూతన విషయాలను తెల్సుకొంటారు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. ప్రయాణాలోచనలు చేస్తారు.

కన్య ఇదివరకు మీ కార్యక్రమాల్లో యేర్పడిన అవరోధాలు తొలగిపోతాయి. నూతన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి రావలసిన డబ్బు సమయానికి అందుతుంది కోర్టు వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు.

స్త్రీలకు.— కుటుంబ కార్యక్రమాలకు మార్పులుచేస్తాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

తుల : వారం ప్రారంభంలోనే వృత్తివ్యాపారాల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి. మిత్రాలూకు వస్తువులు పోయే ప్రమాదం వుంది వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. మీకు సంబంధించనివ్యవహారాల్లో చిక్కుకొనగలరు.

స్త్రీలకు:—ఆరోగ్యం బాగా ఉంటుంది. పోటీ వారిలో గౌరవం లభిస్తుంది

వృశ్చికం : వ్యాపారంలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం మధ్యలోఅన్నివ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి., ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. అధిక వ్యయం జరుగుతుంది.

స్త్రీలకు:—కుటుంబవ్యవహారాల్లో భేదాభిప్రాయాలు రావచ్చును. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

ధనుస్సు : ఆదాయంమాట యెలాగ ఉన్న,అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి సాహసముతో కూడిన వ్యవహారాలులాభించగలవు. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగాఉంటాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషిరాణిస్తుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

స్త్రీలకు:—అలంకార వస్తువులు కొంటారు. ధన కార్యాలు నెరవేరతాయి.

మకరం ఇదివరకు వ్యాపారల్లో యేర్పడిన చికాకులు తొలగి పోతాయి. వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగ ఉంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి.

స్త్రీలకు:—కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. బంధువులకు సహాయం చేస్తారు.


కుంభం కొంతమందివ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. రావలసిన డబ్బు సమయానికి అందక పోవడం వలన యిబ్బంది కలుగుతుంది వారం మధ్యలో అనుకూలత లభిస్తుంది. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. పోటీవారిలో గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు: – ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి

మీనం, భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. వారంమధ్యలో అనుకోని చికాకులు యేర్పడతాయి. ఉద్యోగంలో శ్రమ కలుగుతుంది. ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది.

స్త్రీలకు:— కుటుంబవ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. సంతానానికి అనారోగ్యం చేయవచ్చును.

—మహేష్





కడుపుతీపి

రంగధామ్

ప్రసూనకు ఉద్యోగం అయినట్లు కాగితం వచ్చింది ఆ రోజే. తనతల్లి రత్నం పద్దెనిమిదేళ్ళగా చేసిన కృషికి ఫలితమే అని అనుకుంది, గతాన్ని గుర్తుకు తెచ్చుకుంటూ కిటికీదగ్గర కూర్చుని చెమ్మగిల్లిన కళ్ళతో అవతల పెరట్లో నూతినీళ్ళు తోడుతూన్న తల్లినిచూస్తూ ప్రసూన. తను సంపాదన ప్రారంభించగానే తల్లిని సుఖపెట్టాలి తన తల్లి తనకొకవరం! ప్రపంచంలో డబ్బుకు దొరకనిదల్లా ఒక్క కన్నతల్లిమాత్రమే. అందులోనూ తన తల్లిలాంటి తల్లు లెందరుంటారు ? తనకోసం ఎంతత్యాగం చేసింది.

ఒకప్పుడు రత్నం భాగ్యవంతుల ఇంటి కోడలే. కాని భర్త ఆమెను పరిత్యజించాడు. ఏడాది బిడ్డ ప్రసూనను చంకను వేసుకుని బయటికి వచ్చేసింది. ఆ రోజు నుండి ఆ యింటా, ఆ యింటా పని చేసుకుంటూ కూతుర్ని పెంచింది. రాత్రింబగళ్ళు తను ఇతరుల ఇళ్ళల్లో చేసిన చాకిరీ అంతా తన కూతురిమొహం చూడగానే మర్చిపోయేది. 'అమ్మా!' అన్న మధురమైనపిలుపు తనచెవిని పడగానే, గంతులువేసే హృదయంతో కూతుర్నెత్తుకుని ముద్దాడడంలో తన కష్టాలు విస్మరించేది. తన బిడ్డనవ్వు మొహంలో కోటిస్వర్గాలు కన్పించేవి రత్నానికి. ప్రసూనకు చిన్నవయస్సులో, రత్నం తను పనిపాటలకు ఎక్కడికి వెళ్ళినా తనతోబాటు ప్రసూనను కూడా తీసుకువెళ్ళేది. ప్రసూన పెరిగినకొద్దీ దానిని స్కూలుకు పంపి తను పనికి పోయేది. స్కూలునుండి తిరిగివచ్చి, పిల్ల తన కంటబడేవరకూ రత్నం హృదయం ఎలాగోవుండేది. ఎండిపోయిన నదిలోకి తిరిగి నీరు వచ్చినట్లు, కూతురు స్కూలునుంచి తిరిగి వచ్చి తనకు కన్పించగానే రత్నంలో తృప్తి ప్రతిఫలించేది. ఆమె నల్లని మొహంలోకి కాంతి వచ్చేది.

తనతల్లి తనగురించి పడిన కష్టాలు ప్రసూన చూస్తూనేవుంది. అమ్మ ఎంత మంచిది!' అనుకుంటూండేది. తల్లీ కూతురూ ఏలూరులో ఊరిచివర ఒక చిన్నగది అద్దెకు తీసుకుని కాలక్షేపం చేస్తున్నారు. ప్రసూనకు గతం గుర్తుకు వచ్చినప్పుడల్లా, తండ్రీ, నాయనమ్మా గుర్తుకువస్తారు. వాళ్ళను తను ఎరుగదు. అయినా వాళ్ళంత దుర్మార్గులు ప్రపంచంలో ఉండబోరనిపిస్తుంది. తన తల్లిని నానా హింసలూ పెట్టారు, నిరాధారను చేసి వెళ్ళగొట్టారు.

'ఏమిటే అలా పరధాన్యంగా కూచుండి పోయావు?' అని తల్లి అనడంతో ప్రసూన ఉలిక్కిపడి, 'ఏమీ లేదమ్మా' అంటూ లేచింది తల్లికి వంటలో సాయం చేద్దామని. కూతురు ఉద్దేశాన్ని గమ

వించి, తనలో తను నవ్వుకుని రత్నం, 'నువ్వేమీ చెయ్యనక్కరలేదు తల్లీ. ఆ ఉద్యోగపు కాగితం తీసికెళ్ళి మామయ్య గారికి చూపించిరా వాళ్ళు ఎంతో సంతోషిస్తారు' అని తను బిందె దింపుకుని, పొయ్యివద్దకు వెళ్ళింది.

'అలాగేనమ్మా' అంటూ ప్రసూన బయటికి వెళ్ళింది. రత్నం ఎవరింట్లో పనిచేస్తోందో ఆ దయామయులకు ఈ వార్త తెలియజెయ్యడానికి.

బయట సూర్యభగవానుడు అస్తమించబోతున్నాడు. రత్నం వున్న గదికి చిన్న పెరడు వుంది. అందులో ప్రసూన చిన్న చిన్న చామంతి మొక్కల్ని నాటింది. ఆ మొక్కల్లోంచి విరిసీ విరియని మొగ్గలెన్నో బయల్దేరాయి. ఆ ప్రశాంతసంధ్యా సమయంయొక్క నిశ్చల వాతావరణంలో అవి ప్రకృతి చిరునవ్వులా కన్పించాయి, రత్నానికి.

పొయ్యిదగ్గర కూచుని మెల్లిగా వంట చేస్తున్న రత్నం మనస్సులో వివిధరకాలైన ఆలోచనలు కదలసాగాయి. అవి ఒక్కొక్కప్పుడు పొయ్యిలోని మంటల్లా పైకి ఎగురుతూంటాయి మరొక్కప్పుడు ఆ మంటలు తగ్గినట్లే తగ్గిపోతూంటాయి.

అవి ఆలోచన లనడంకన్నా భవిష్యత్తు గురించి కలలనవచ్చు. అంతా కూతురి గురించే. 'రేపు వుద్యోగంలో చేరిన తరువాత కూతుగ్గి జీవితం ఎలాగుంటుంది?' అని. స్కూలు ఫైనలుపాసయి, ట్రైనింగు పాసయిన ప్రసూనకు ఆ వూళ్ళోనే ఒక బళ్ళో (ట్రైన్డు) టీచరుగా ఉద్యోగం దొరికింది. స్కూలుటీచరు వేషంలో కూతురు ఎలా వుంటుందో, ఊహించసాగింది రత్నం.. కాళ్ళకు చెప్పులూ, చేతిలో చిన్నిగొడుగూ, మొహాన్ని పౌడరుతో నీట్‌గా ఇస్త్రీ చీరవంటిని రెపరెప లాడుతూంటే అందంగా, సయ్యాంగా, ఠీవిగా నడిచివెళ్ళి పాఠాలు చెప్పేకూతుర్ని తల్చుకుని, రత్నం మనస్సు ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయింది. చదువుకునే పిల్లలంతా, 'టీచరుగారూ!' అని పిలుస్తారు. తనేమని పిలవాలి? 'ఒసే, అమ్మాయి!' అని తను పిలిస్తే ఎవరైనా వింటే బాగుంటుందా?...అలా ఎన్నో ఊహలు రత్నం బుర్రలో తిరగసాగాయి.

ప్రసూన ఉద్యోగంలో చేరి నాలుగు రోజులు గడిచాయో లేదో, ఒకనాటి సాయంకాలం రత్నం భర్త సోమయ్య చేతిలో చిన్న సంచీతో తన ఇంటిముందు దిగాడు. అతనికి నలభై ఏళ్ళుంటాయి. నల్లగా పీలాగా వుంటాడు. పంచే, లాల్చీ, బాగా మాసిపోయి వున్నాయి. గడ్డం బాగా పెరిగింది. భర్తనుచూసి రత్నం భయపడింది; యాంత్రికంగా కాళ్ళు కడుక్కోవేందుకు నీళ్ళిచ్చింది. మనసులో, చెప్పలేని బాధ కలిగింది. ఇద్దరూ కొద్దిసేపు మాట్లాడలేదు. సోమయ్య, ముందు కొంచెం సంకోచించి, తరువాత, 'నీదగ్గరేమైనా డబ్బులుంటే ఇవ్వు' అని అడిగాడు. రత్నం, తనదగ్గర ముప్పావలా వుంటే తీసి మంచంమీద పెట్టింది. అవి తీసుకుని జేబులో వేసుకున్నాడు.

'ఇప్పుడే అలా వెళ్ళొస్తా' అని బయటికి వెళ్ళిపోయాడు. అతను బయటికి వెళ్ళాక రత్నానికి, 'అమ్మయ్యా.' అనిపించింది. వంటింటి గోడ కానుకుంటూ చతికిలపడింది. పద్దెనిమిదేళ్ళ తరువాత మళ్ళీ భర్త తన జీవితంలో తటస్థపడడం, ఆమెలో అనేకరకాల భయాల్ని రేకెత్తించింది.

'అదేమిటే అమ్మా! వంట్లో బాగు లేదా?' అని ప్రసూన అడిగేసరికి తెల్లబోయింది రత్నం. కూతురు రావడం తనకి తెలియనే తెలియదు.

'ఏంలేదమ్మా'. అని లేచింది రత్నం. ప్రసూనకు మాత్రం తల్లి ఏదో బాధ పడ్తోందని తెలిసింది. కారణమేమిటా? అని ఆలోచించింది.

'మనింట్లోంచి ఇప్పుడు బయటికెళ్ళింది ఎవరు?' అని ప్రసూన సూటిగా అడిగేసరికి రత్నానికి గుండెల్లోంచి కుదుపు వచ్చినట్లయింది.

'మీ నాన్నగారమ్మా' అంది, రత్నం.

'నాన్నగారా!' అని ఆశ్చర్యపోయి, వెంటనే తల్లిబాధకు కారణం ఊహించుకుంది. అతను ఎందుకొచ్చినట్లు? అని యిద్దరూ చర్చించుకున్నారు. కాని కారణం వాళ్ళకు తేలలేదు. కూతురు కూడా తన బాధలో పాలుపంచుకున్నాక రత్నం హృదయం తేలికిచ్చింది.

రాత్రి తొమ్మిదిగంటలకు వీధి తలుపు దగ్గర 'దబ్బు' మని చప్పుడైతే రత్నం తలుపు తీసింది. సోమయ్య వంటిమీద స్పృహ లేకుండా పడివున్నాడు. గప్పుమని సారావాసన అతనివద్దనుంచి వస్తోంది క్రింద దొర్లుతున్నాడు. తల్లీ కూతురూ అతనిని సాయంపట్టి ఇంటిలోపలికి తెచ్చారు. లోపల మంచంమీద పడుకోబెట్టారు. సారా కంపుకు ప్రసూన కడుపులో తిప్పసాగింది. రత్నం వంటింట్లో కెళ్ళి ఏడ్చింది. రాత్రి తెల్లవార్లూ తల్లీ కూతుళ్ళిద్దరూ నిద్రపోలేదు.

మర్నాడు ప్రొద్దున్న మామూలుగా లేచిన సోమయ్య, తను ఇక శాశ్వతంగా ఇక్కడే వుండే వుద్దేశంతో వచ్చానన్నట్లు నష్టం చేశాడు. అది విన్న రత్నం నెత్తిమీద పిడుగు పడ్డట్లయింది. ఇన్నేళ్ళుగా తనను వదిలిపెట్టిన భర్త, ఇప్పుడు తనను కావాలని రావడం ఆమెకు ఎంతమాత్రం సంతోషం కలిగించకపోగా, కూతురి జీవితం గురించి తను కట్టుకున్న ఆశాభవనాలన్నీ కూలిపోతాయేమోనని భయం పట్టుకుంది. ప్రసూన త బాధ గ్రహించింది.

సోమయ్య రోజూ సాయంకాలం తాగి వస్తూనేవున్నాడు. తల్లీ కూతుళ్ళిద్దరూ యమయాతన అనుభవిస్తున్నారు. వారం రోజులయ్యేసరికి వారి సహనానికి అంతం కన్పించింది. ఆరోజు ప్రొద్దున్నే తండ్రికి కాఫీ ఇచ్చి ప్రసూన, 'నాన్నగారూ, మీరు మమ్మల్ని క్షమించి, మా మానాన్ని వదిలిపెట్టండి. నా చిన్నతనం నుండి మా బ్రతుకేదో మేము బ్రతుకుతున్నాం. ఇన్నాళ్ళుగా మేము పడిన కష్టాలు మమ్మల్నొక రకమైన జీవితానికి అలవాటు పడేటట్లు చేశాయి. మీరు మా జీవితాల్లో ప్రవేశించకుండా వుంటేనే బాగుంటుంది. మీకు మామీద ఏమాత్రం అభిమానం వున్నా మమ్మల్ని మరిచిపొండి' అని వణికే కంఠంతో చెప్పి, ఇక అక్కడ నిలవలేక స్కూలుకు వెళ్ళిపోయింది.

కూతురు మాటలు విని సోమయ్య ముందర ఆశ్చర్యపోయాడు. కాని కొద్ది నిముషాలు ఆలోచించాక ఆ మాటలలోని బాధ అర్థమైంది. ఒకనాడు తను 'తన భార్యని ఇంట్లోంచి పొమ్మన్నాడు. కాని ఈనాడు, తన భార్యా, తన కూతురూ, తనని పొమ్మంటున్నారు. వెంటనే భార్య మీద ఛర్రుమని కోపంవచ్చింది. దాన్ని పాతెయ్యాలి అనుకుని వంటింటి గుమ్మం దగ్గరికి వెళ్ళాడు. భార్య వంటింట్లో లేదు. పనికి వెళ్ళింది.

ఆలోచించిన కొద్దీ కూతురి మాటలు అతని మీద పని చెయ్యసాగాయి. తనొక వ్యర్థజీవి, తిరుగుబోతు, తాగుబోతు తను చేసిన పనులకు తను ఏనాడగా సిగ్గుపడ లేదు. కాని, కన్నకూతురు, వాటివలన తన వసహ్యించుకుంటోంది. దాని తల్లి దాని మనసు తనమీద విరిచేసింది. పిల్లకూ తనకూ ఏనాడో తీరిపోయింది. కాని ఎందుచేతో, కూతురిమీద మమకారం మనసులో విల్చిపోయి, తన విక్కడికి రప్పించింది.

చుట్టుప్రక్కలవాళ్ళు తన గురించి రహస్యంగా చెవులు కొరుక్కోవడం కూడా అతను గమనించాడు. 'మమ్మల్నిలా బ్రతుక నివ్వండి, మీ పాపపంకిలజీవితంతో ముడెట్టి మమ్మల్ని మీ దురలవాట్లవే ఉచ్చులో బిగించకండి' అని కూతురు అర్థించడం సబబే. తన నీడకూడ ఆ యింటిమీద పడకూడదు. ఒక్క భార్య కోసమైతే తను లెక్కచేసేవాడుకాదు కాని ఆ అమాయకురాలైన తన బిడ్డకోసం...!

సంచితోసహా సోమయ్య మాయమైన రెండు రోజులకు తల్లీ కూతు ళ్ళిద్దరూ మనశ్శాంతితో నిట్టూర్పు విడిచారు.

సోమయ్యది చాలా చిత్రమైన జీవితం.

కడుపు తీపి


అందులోని విచిత్రతత అతని జీవితంలో మాత్రమే లేదు, ఆ జీవితా న్నతనికి ఇచ్చిన వ్యక్తిలో వుంది. సోమయ్య ధన వంతులబిడ్డ. అతను పుట్టిన ఏడాదికి తండ్రి చనిపోయాడు. అప్పుడు అతని ఆస్తి డెబ్భయి ఎకరాలూ, రాజమండ్రీలో నాలుగు మేడలూ, సుమారు లక్షరూపా యల క్యాష్ ఫిక్సెడ్. తల్లి దుర్గమ్మకి సోమయ్య ఒక్కడే అవటంవలన ఆ కొడు కుని అపురూపంగా పెంచింది.

దాని ఫలితంగా సోమయ్య స్కూల్ ఫైనల్‌తో చదువు వదిలేసి, డబ్బు విచ్చలవిడిగా ఖర్చుపెట్టూ దురలవాట్లకు లోనయాడు. సోమయ్యకు భోగంపిల్ల లంటే తగనిమోజు. ఇతని మోజు గమ నించి వాళ్ళు ఇతనిచేత బాగా ఖర్చు చేయించేవారు. తడవకు నాలుగైదువేలు తీసుకుని, ప్రియురాలితో మద్రాసు మెయి లెక్కేవాడు. మద్రాసులో హోటళ్ళూ, సినిమాలూ, టాక్సీలూ, వినోదాలూతో, నెలరోజులు హాయిగా గడిపి వచ్చే వారు! అంతే! అలా అడపాదడపా క్యాంపులు వేస్తూనే వుండేవారు. మొదట్లో మెరకవీధిలో చంద్రముఖి అంటే పడి

చచ్చేటంత మోజుగా వుండేవాడు; తరు వాత ఇసుకవీధిలో హేమలతమీద రెండేళ్ళు మదుపుపెట్టాడు, మరో నాలుగేళ్ళు నాటకాలలో వేషాలేసే గీతాకుమారితో ప్రేమకలాపాలు జరిపాడు, తరువాత విజయశ్రీని సినిమాల్లో జేర్పించడానికి రెండేళ్ళు మద్రాసులో కాపురంపెట్టాడు. అతనికి పాతికేళ్ళు వచ్చేసరికి చరాస్థి అంతా కళావంతుల సమారాధనలో సమాప్తమైపోయింది.

ఈ విషయాలు దుర్గమ్మకి తెలియక కాదు ఊరుకున్నది; ఆమాటకొస్తే దుర్గమ్మంటే ఆ పిల్లకాదు. ఆపేటంతా హడలుతారని ప్రతీతి. అంతగయ్యాళి! ఆవిడ నల్లగా, పొడుగ్గా, జబర్దస్తీగా వుంటుంది విశాలమైనమొహం. పొడు గాటి జుట్టూ, ముదురు ఎరుపురంగు చీరతో ఆమె విగ్రహం అపరకాళిలా వుంటుంది. ఆవిడ ఎవర్నీ లెక్కచెయ్యదు. ఎవరో ఒకరిద్దరు ఆడవాళ్ళు ఆవిడతో, 'దుర్గమ్మొదినా నీ కొడుకు సానులవెంట తిరుగుతున్నాడట' అన్నారు. దానికావిడ రక్కున 'ఏం తిరిగితే? వాడు మగాడు కాబట్టి తిరుగుతాడు. నీకేం? నీదే మన్నా తరిగిందా? ఒరిగిందా?' అని జవాబిచ్చేది. అట్టే మాట్లాడితే నోటి కొచ్చినట్లు తిట్టేది. ఆవిడ నోటికి అంతా జడిసేవారు.

లోకాన్నంతటినీ లెక్కచెయ్యని వ్యక్తి, కొడుకు విషయంలో మాత్రం భిన్నంగా ప్రవర్తించేది డబ్బు విపరీతంగా ఖర్చు పెట్టేస్తున్నాడని తెలిసివుండి కూడా కొడుకుని ఏమీ అనేదికాదు తన కొడుకు మనసు బాధపడకూడదు అందుకు ఎంత ఖర్చయినా సరే. తన ఆస్తికన్నా, డబ్బు కన్నా, తన మంచి చెడ్డలకన్నా అన్నిటి కన్నా కూడా కొడుకు సుఖం ముఖ్యం. ఆనోటా, ఆనోటావింటూ, తను ప్రత్య క్షంగా కొడుకు ప్రవర్తన చూస్తూ, కొడుకుకి పెళ్ళిచెయ్యడం అవసరం అనుకుంది. మరుక్షణంలో సంబంధాలు చూడ నారంభించింది. రత్నం తండ్రి పేదవాడైనా, పిల్ల బుద్ధిమంతురాలని, అంతకన్నా మంచి సంబంధాలురాక, రత్నాన్నిచ్చి తనకొడుకు వివాహం జరి పించింది.





అమృతాంజనం

వాడి శీఘ్రంగా నివారణ పొందండి

స్థానికంగా ఉండే బాధను నివారించుకోడానికి ఊరికే మందులు ఎందుకు పుచ్చుకుంటారు? నొప్పి ఉన్న చోటుమీద అమృతాంజన్ రాసి అమోఘంగా శీఘ్రంగా నివారణను పొందండి. ఏ అపాయం లేకుండా కండరాల నొప్పులకు, తల నొప్పికి, బెణుకులకు ఇంకా కీళ్ల నొప్పులకు అమోఘంగా గుణమిచ్చే అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు. అమృతాంజన్ గుండెజలుబుకే కాక సాధారణ జలుబులకు కూడా మంచి మందు. కొంచెంకొంచెమే ఉపయోగించవలసి ఉంటుంది కాబట్టి ఒక సీసా మీ కుటుంబానికంతాకలిపి నెలల తరబడి వస్తుంది.

అవసరానికి ఎప్పుడూ అమృతాంజన్ ఉంచుకోండి. అమృతాంజన్ 70 ఏళ్ల ప్రసిద్ధిపొందిన నమ్మకమైన గృహఔషధం.

అమృతాంజన్ నొప్పులు జలుబుల నివారణకు 10 రకాల ఔషధాలు చేరిన మందు.



అమృతాంజన్ లిమిటెడ్,
మద్రాసు - బొంబాయి - కలకత్తా - ఢిల్లీ

AMT/AM/2319

పెళ్ళయిన తరువాత సోమయ్యలో క్షణమాత్రమైనా మార్పురాలేదు సరికదా తను ఇష్టంవచ్చినట్లు తిరగడానికి పెళ్ళాం ఒక ప్రతిబంధకంగా తోచింది. రాత్రంతా తను ఎక్కడ గడిపివచ్చినా దుర్గమ్మ అడిగేదికాదు. కాని రత్నం అలాకాక, ఏడ్చి అతన్ని పనులు మానమని, బ్రతిమాలి, పోరి గోలపెట్టేది. కూతురు పుట్టాక ఆగోల మరింత ఎక్కువైంది. దాని ఫలితమే రత్నం ఆ ఇంట్లోంచి బయటికి వెళ్ళగొట్టబడడం. భార్యను వదిలేసాక సోమయ్య మరీ విచ్చలవిడిగా తిరగ నారంభించాడు. దుర్గమ్మకు కొంత దిగులారంభమైంది అది చూసి.

సంపాదించకపోతే మానే ఆస్తినంతా ఖర్చుపెట్టేస్తే ఎలాగా? అని ఆలోచించ సాగింది. లోకులుచెప్పిన మాటల్లో కొంత సత్యం వుందని గ్రహించింది. కొడుకు చెడిపోతున్నాడు, డబ్బు ఖర్చు విషయంలో తను గట్టి శ్రద్ధవహించాలి స్థిరాస్తి అంతా దుర్గమ్మ పేరవుంది అందువల్ల తల్లి ఇస్తేనే కాని సోమయ్యచేతికి డబ్బురాదు దుర్గమ్మ పిడికిలి బిగించింది

తల్లి, డబ్బు విషయంలో పట్టు

కడుపు తీపి

బట్టిందని తెలియగానే సోమయ్యకు గాభరా వేసింది. అర్జెంటుగా తనకు బోలెడు ఖర్చులున్నాయి. హేమలతా, నాగమణీ మొదలైన నటీమణులతో ఒక నాటకం కంపెనీ పెట్టాడు. ఊరూరా తిరిగి నాటకాలు వేయించడానికి కనీసం అయిదువేలన్నా కావాలి. తల్లినడిగితే ఇవ్వనని ఖచ్చితంగా చెప్పేసింది. ఒకరోజు రోజల్లా సోమయ్య మతిలేనివాడిలా తిరిగాడు. అతని వాలకం చూసి స్నేహితులు బెంగపెట్టుకున్నారు.


ఆ సాయంకాలం హడావుడిగా ఇద్దరు వ్యక్తులు దుర్గమ్మదగ్గరకు పరిగెత్తుకు వచ్చారు; సోమయ్య గోదావరిలో మునిగిపోయాడన్నారు. దుర్గమ్మ గుండెలు జారిపోయాయి. గోదావరి ఒడ్డుకు పరిగెత్తింది. ఆ వార్త విన్న జనం అంతా, ఎక్కడ మునిగాడో, ఎలా మునిగాడో కూడా తెలుసుకోకుండా గోదావరి ఒడ్డుకు పరిగెట్టారు. అక్కడ బోలెడంతమంది జనం పోగయ్యారు. దుర్గమ్మ ఏడవసాగింది. దేముళ్ళందరికీ తన కొడుకుని బ్రతికించమని మొక్కుకుంది, జనం రక రకాలుగా మాట్లాడసాగారు. తల్లి డబ్బివ్వలేదని కోపం కొద్దీ, గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడన్నారు కొందరు. పొరబాటున కాలుజారి పడ్డాడేమోనన్నారు మరికొందరు. దుర్గమ్మను ఓదార్చడానికి కొందరు ఆమె చుట్టూ చేరారు. ఈతగాళ్ళు గోదావరి అంతా ఈదసాగారు, మునిగిపోయిన సోమయ్య కోసం. తన కొడుకు గనక దొరక్కపోతే, తనూ గోదావరిలో దూకుతానంది. దుర్గమ్మ.

ఇంతలో నలుగురు వ్యక్తులు పరిగెత్తుకు వచ్చి సోమయ్య దొరికాడన్నారు. ఎక్కడో రెండు మైళ్ళ అవతల, గోదావరి ఒడ్డు దగ్గర ఇసుకలో అతని శరీరం పడివుంటే వాళ్ళు చూసారుట. స్పృహ లేకుండా పడి వున్నాడట. అంటే ఇక్కడ మునిగినవాడు అక్కడ తేలాడన్న మాట. వాళ్ళు అతనికి ప్రథమ చికిత్స చేసి, ఇంటికి చేర్చారుట. దుర్గమ్మ వెంటనే ఇంటికి పరిగెట్టింది. కొడుకుని చూసి సంతోషంతో పొంగిపోయింది. తడి గుడ్డలూ, తడితలా తప్ప, నదిలో మునిగిన వాడి లక్షణాలేమీ కన్పించక పోయినా, చాలా మంది జనం ఆ రోజు సోమయ్య చచ్చి బ్రతికాడనే నమ్మారు.

మర్నాడు సోమయ్య ఎకరం పొలం అమ్మేసి నాటకం కంపెనీ ఖర్చుల కోసం అయిదువేలూ తీసుకు రైలెక్కాడు. అప్పటి నుండి దుర్గమ్మ, కొడుకు డబ్బడిగితే లేదనడం మానేసింది. తను గనక డబ్బివ్వనంటే కొడుకు ఏమి అఘాయిత్యం చేస్తాడోనని భయంతో వాడికి తన ఆస్తంతా అప్పగించేసింది.

ఆస్తంతా ఖర్చయ్యే దాకా సోమయ్యకు తాగుడు అంతగా అలవాటు కాలేదు. కాని ఆఖరిరోజుల్లో డబ్బు కంటపడడం కష్టమవుతూండేసరికి, అప్పుడప్పుడు ఒక పెగ్గు వేసేదల్లా, రోజూ అలవాటుగా మారింది. తను డబ్బుకోసం పడే చికాకులు మర్చిపోవడానికి అదొక మార్గంలా కన్పించేది.

కొడుకు అంతలా దిగజారి పోతూంటే, దుర్గమ్మ చూస్తూ వూరుకుంటోందేమా? నని అంతా ఆశ్చర్యపోయారు. కొడుకు మీద మమకారం కొద్దీ అంతలా కొడుకు పనులను హర్షించడం మంచిది



ాడని అంతా అనుకున్నారు.

జీవితం ఒక కొండలాటిదైతే కొందరు క్రిందనుంచి పైకి వెళ్తాంటారు; మరి కొందరు పై నుంచి క్రిందకు వస్తాంటారు, జీవన యాత్రలో.

రత్నం తన కూతురి మీద ప్రేమ కొద్దీ, కూతుర్ని చదివించి నలుగురిలోనూ గౌరవంగా బ్రతికేటట్లు చెయ్యాలని, తను కడుపునిండా తిండైనా తినకుండా, రాత్రింబగుళ్ళు చాకిరీ చేసి కూతుర్ని పెంచింది. దుర్గమ్మ తన కొడుకు మీద అనురాగం కొద్దీ, అతను ఎలా తిరిగినా, ఏం చేసినా, అన్నింటా తగుంబొత్తేసినా ఊరుకుంది. ఆమె కది తృప్తి నిచ్చింది.

పరిస్థితులు ఎంతగా దిగజారాయంటే, సోమయ్యా, దుర్గమ్మా, రాజమండ్రీలోనే, ఒక చిన్న గుడిసెలో బ్రతుకవలసిన రోజులొచ్చాయి. అయినా దుర్గమ్మ కొడుకుని నిందించలేదు కొడుకుతోటి పాటే తనూ అష్టకష్టాలూ పడసాగింది అక్కడితో ఆగిపోలేదు దుర్గమ్మ ప్రేమ! కొడుకుకి సారాతాగడం అలవాటని, అనవసరంగా తప్పతాగి పడిపోవడం ఎందుకని, తనింటికే సారా తెప్పించేది. ఒక్క సారాతోనే తృప్తిపడడని, తనకి తెలిసిన వారింట్లోంచి, మాంసం కూర కూడా వండించి తెప్పించేది. దుర్గమ్మ పుట్టటం పూర్తి శాఖాహారుల ఇంట్లో. ఏనాడూ ఆమె మాంసం వాసనైనా ఎరుగదు అయినా, ఆమె తన కొడుకు కోసం ఎల్లమ్మ ఇంట్లో మాంసం కూర వండించి తీసి కెళ్తాంటే, చూసినవాళ్ళు తల్లిప్రేమ అంటే ఇలా వుంటుంది కాబోలని ముక్కుమీద వేలేసుకున్నారు.

సృష్టిలో మాతృప్రేమను మించిందేదీ లేదు. అది తన జీవరాసులకు భగవంతుడిచ్చిన అమూల్య ప్రసాదం. జగత్తంతా అశాశ్వతం కావచ్చు కాని. ఆ జగత్తులోని సౌందర్యమంతా నిబిడీకృతమైన మాతృప్రేమ మాత్రం ఒక శాశ్వత సత్యం!

తన కూతురి కోసం ఎన్ని కష్టాలైనా భరించి తన సుఖాల్ని విడనాడుకున్న రత్నం హృదయంలో ఏ మాతృప్రేమ నిండి వుందో, దుర్గమ్మ గుండెల్లో కూడా అదే మాతృప్రేమ గూడుకట్టుకుని వుంది. కడుపు తీపి కొన్ని సమ

రచయితలకు మనవి

మా కార్యాలయం చేరే ప్రతిరచనతోనూ దానిరచయితగాని, రచయిత్రిగాని అది తమ స్వంతరచనేననీ, దేనికీ అనుకరణ కాదనీ హామీ వ్రాసి పంపాలి. ఇటువంటి హామీలేని రచనలను ప్రచురణకి స్వీకరించ లేము.

సంపాదకుడు
ఆంధ్రసచిత్రవారపత్రిక

కడుపుతీపి

యాల్లో త్యాగం, సహసం, నిస్వార్థం అనే ఉన్నతపథంలో రత్నంలాటి వ్యక్తుల్ని నడిపించి సత్ఫలితాలకు దారితీస్తే, అదే కడుపుతీపి, మొండి తనం, గయ్యాళి తనం కల దుర్గమ్మలాంటి వ్యక్తులలో, తన కొడుకు పూర్తిగా అథఃపతనమై పోయి, ఆస్తంతా పోగొట్టుకున్న వాడికి తాగడానికి సారా, తినడానికి మాంసం కూడా తెచ్చియిచ్చి, అతని సుఖాన్ని కోరి నీచాతి నీచమైన పనులు చెయ్యడానికి సిద్ధపడేట్లు చేసింది. ఇద్దరి ప్రేమనూ రెండు రకాలైన ప్రేమలుగా భావించి, ఇందులో ఏది గొప్పది? అని ప్రశ్నించుకున్న వారు కూడా వున్నారు. కాని రెంటిలోనూ మాతృప్రేమ ఉజ్వల జ్యోతిలా ప్రకాశిస్తోందని నిస్సంకోచంగా చెప్పుకున్నారు.

కొడుకు ఏది కోరినా తీసుకొచ్చి ఇవ్వాలని దుర్గమ్మ అభిమతం. విపరీతమైన తాగుడు, గుండెజబ్బుకు దారి తీసింది, సోమయ్య శరీరంలో.

*　　*　　*

ఆ చిన్న గుడిసెలో సోమయ్య వంటి మీద స్పృహ లేకుండా, జ్వరంతో, మంచం మీదపడి వున్నాడు. సాయంకాలం నాలుగు గంటలైంది. ఆ ప్రాంతంలో అంతా కూలినాలి చేసుకునే జనం యొక్క పాకలే ఎక్కువగా వున్నాయి. శీతాకాలపు ఎండ అప్పుడే తన ప్రభావం బాగా తగ్గించేసుకున్నా, అక్కడక్కడ గుడిసెల మీద మెరుస్తోంది.

దుర్గమ్మ అనుక్షణం తలుపు వద్దకు వచ్చి, వీధిలోకి చూసి వెళ్తోంది.

ఒక రిక్షా వచ్చి ఆపాక దగ్గిర ఆగింది. అందులోంచి పాతికేళ్ల యువతి దిగింది. ఆమె వేషం చూసిన వాళ్లు వెంటనే ఆమె ఏ తరహాదో గ్రహిస్తారు. మోతాదుకు మించిన మేకప్పూ, ఉల్లి పొరలాంటి చీరా, రెండు జడలూ, చెవులకు రింగులూ, కాళ్లకి చెప్పులతోనే కాక, హావభావాల్లో అటువంటి వ్యక్తుల్నిట్టే పట్టెయ్యచ్చు: ఆ అమ్మాయిని చూసి దుర్గమ్మ 'రా తల్లీ!' అని ఆహ్వానించింది. ఆ అమ్మాయి, టెబ్బుగా, లోపలికి వచ్చింది, పాకనసహ్యించుకుంటూనే

రిక్షా చుట్టూ కొందరు పిల్లలు మూగారు, బెల్లం మీద ఈగల్లా.

గుడిసె దగ్గరకు కూడా, 'ఎవరొచ్చారా?' అని ప్రక్క గుడిసెలలోని ఆడవాళ్లు చూడటానికి వచ్చారు.

నాలుగైదు రోజుల్నుంచి సోమయ్య, 'బాలా!' అని కలవరిస్తున్నాడు. సోమయ్య పరిస్థితి చాలా ప్రమాదకరంగా వుంది. దుర్గమ్మకి,కొడుకు ఏ వేశ్యమీదో భ్రమతో అలా కలవరిస్తున్నాడని తోచింది. సోమయ్య స్నేహితుల్ని కనుక్కుంది 'బాలామణి' అనే ఒక వేశ్య అంటే సోమయ్యకి చాలా మోజుగా వుండేదట. దుర్గమ్మ సరాసరి దాని ఇంటికి వెళ్లి, ఎలాగైనా ఒకసారి తమ యింటికి రావాలని పట్టుబట్టింది. బాలామణి ముందు ఒప్పుకోలేదు. దుర్గమ్మ ఎంతో బ్రతిమాలగా, కొంత డబ్బిస్తానని ఆశపెట్టగా, ఒక గంటసేపు రోగి దగ్గర కూర్చోడానికి ఒప్పుకుంది.

మంచం దగ్గర ఒక ఎత్తు స్టూలువేసి దానిమీద బాలామణిని కూర్చోమంది దుర్గమ్మ. రోగిని చూడగానే ఆమెకు కొంత చీదరకల్గినా, ఒక గంట ఎలాగో గడపడం ముఖ్యమని, ముళ్లమీద కూచున్నట్లు కూచుంది.

'నీచేత్తో కాస్త ఈ మందు ఇయ్యమ్మా.' అని మందు గ్లాసు బాలామణి చేతి కిచ్చింది. ఆ పిల్ల నంకోచిస్తూంటే, వెనక్కి తిరిగి, గుమ్మం దగ్గర నిల్చున్న వాళ్లని ఫోమ్మని ఒక కసురు కసిరింది. వాళ్లు దూరంగా పోయారుగాని వాళ్ల దృష్టంతా బాలామణి మీదే వుంది.

కొడుకు ఒక్కసారి బాలామణిని చూసేటట్లు చెయ్యాలని దుర్గమ్మ అనేక విధాల ప్రయత్నించింది. 'చూడు నాయనా! ఇదిగో బాల వచ్చింది. మందిస్తోంది తీసుకో!' అని, 'నువ్వు కలవరించావే ఆ బాలే వచ్చిందిరా. చూడు బాబూ!' అని కొద్దిసేపు ప్రయత్నించాక సోమయ్య మెల్లిగా కళ్లు తెరిచాడు.

ఎదురుగా కన్పించిన బాలామణిని చూడ గానే అతను తృళ్లిపడ్డట్లయ్యాడు. కొడుకు మొహంలోని అసహ్యం, విరాకూ చూసి, దుర్గమ్మకి మనసు ఎటూ పాలు పోలేదు. 'కొంచెం ఆ మందు గ్లాసు నోటి దగ్గర పెట్టు.' అంది బాలా మణిని.

యాంత్రికంగా బాలామణి, సోమయ్య నోటి వద్దకు తెస్తూంటే, సోమయ్య, అంత రోగంలోనూ, బలమంతా కూడ గట్టుకుని, 'ఫో!' అన్నాడు. అతని శరీర మంతా కదిలింది. మందు బాలామణి చీర మీద వలికింది.

'ఛీ! ఛీ!' అంటూ తన చీర దులుపు కుంది, బాలామణి.

మరొక అరగంట దుర్గమ్మ తంటాలు పడింది. కాని, సోమయ్య బాలామణి వంక చూడకపోగా, ఆమె దగ్గరికి వచ్చినప్పు డల్లా కోపం, చిరాకూ చూపించేవాడు. చివరకు బాలామణి వెళ్లిపోయింది. దుర్గమ్మ చేసేదేమీ లేక కళ్ల వెంట నీళ్లు కారుస్తూ కొడుకు మంచం దగ్గర కూచుంది.

ఆ రాత్రే సోమయ్య గుండె జబ్బు మరీ ఎక్కువై మరణించాడు.

దుర్గమ్మ రోదన చుట్టూ వున్న జనం వినలేక పోయారు'

సోమయ్య పోయిన మూడోనాటికి, రత్నం, ప్రసూనా కూడా ఏడుస్తూ దుర్గమ్మ వద్దకు వచ్చారు. వాళ్లు వచ్చిన తరువాత దుర్గమ్మకు హఠాత్తుగా ఏదో జ్ఞాపకం వచ్చింది. కొద్దిసేపు ఏడ్పు లయ్యాక కోడల్ని అడిగింది.

'అబ్బాయి ప్రసూనను చిన్నప్పుడు ఏదో ముద్దుపేరుతో పిల్చేవాడు కదూ?'

'అవును. 'బాలా!' అని పిల్చేవారు. దాని పూర్తిపేరు బాలప్రసూనాంబ అని పెట్టుకున్నాం.' అంది రత్నం దిగులుగా. దుర్గమ్మకు బాలామణిని చూసినప్పుడు కొడుకు మొహంలో కన్పించిన విరాళ గుర్తు కొచ్చింది.

దుర్గమ్మ గుండెల్ని ఎవరో పిండి వట్లయింది. ●

అభియోగాలలో వింతలు:

సీమకుందేలు బయటపెట్టిన వ్యభిచార నేరం

ఒక బాలుడికి పెంపుడు కుందే లొకటి ఉన్నది. అది సీమకుందేలు. పేరు సైమన్ అని తండ్రికి చెప్పాడు. ఆ మాట విని ఎగిరి గంతేశాడు తండ్రి. ఆ ఆసామీ భార్యకు అనుమానం కలిగినది. దర్యాప్తు ప్రారంభించినదని న్యాయ మూర్తి ఫాక్స్ విడాకుల న్యాయ స్థానంలో చెప్పారు.

ఈ విడాకుల దరఖాస్తు పెట్టిన శ్రీమతి పాట్రీషియాసులేవన్ వయస్సు 25 సంవత్సరాలు. సీమ కుందేలు పేరు సైమన్ అని కొడుకు చెపితే భర్త ఎగిరి గంతు వేయడం వింతగా తోచినది ఆమెకు.

'మరి ఇది ఆడవాళ్ల ప్రత్యేక వూహా శక్తియేమో తెలియదు. తన భర్తకు సైమన్ అనే రెండో కొడుకు ఉన్నాడని ఈ యిల్లాలు వూహించినది.' అన్నారు న్యాయమూర్తి.

భర్త ఆస్ట్రేలియాకు వెళ్లిన రోజు లలో ఈ యిల్లాలు సోమర్‌సెట్ హౌస్‌కు వెళ్లి జననాల నమోదు పత్రా లను తిరగవేసింది. సైమన్ అనే పిల్ల వాడి తండ్రిగా తన భర్త సంతకం చేసిన కాగితం దొరకనే దొరికింది.


ఆమె దర్యాప్తు అంతటితో పూర్తి కాలేదు. ఇంకా యింకా ఆరా తీసింది తన భర్త జోసఫ్ అంతకుముందు కొన్ని సంవత్సరాల క్రిందట ఒక యువతితో ప్రేమాయణం సాగించినట్లు కని పెట్టింది. ఆ యువతి వయస్సు అప్పుడు 17 సంవత్సరాలు.

ఆ యువతి కొక పిల్లవాడు పుట్టాడు. వాడు తన భర్త కొడుకేనని శ్రీమతి సులేవన్ అంగీకరించినది. న్యాయమూర్తి ఇలా అన్నారు: 'ఈ కథలో రోత పుట్టించే సంగతొకటి ఉన్నది! 18 సంవత్సరాల వయస్సు బాలునికి సంబం ధించిన కథ అది. ఈ బాలుడు శ్రీమతి సులేవన్ వెంట ఉన్నాడు.

'ఈ బాలుడికి శ్రీమతి సులేవన్ భర్త లంచమిచ్చాడు. తప్పుడు సాక్ష్యం చెప్ప డానికి లంచమిచ్చాడు. అనగా ఈ భర్త ఎట్టి మనిషియో తెలుస్తూనే వున్నది డబ్బయితే తీసుకున్నాడు కాని తప్పుడు సాక్ష్యం చెప్పడానికి ఈ బాలుని అంతరాత్మ అంగీకరించలేదు. ఆ మాటనే చెప్పేశాడు.'

శ్రీమతి సులేవన్‌కు విడాకులను మంజూరు చేసింది న్యాయస్థానం.

—వి. ఎస్. అవధాని ●



జీవనరాగం

ఉన్నవ విజయలక్ష్మి

జరిగిన కథ

ఇద్దరు అన్నయ్యలకి, ఇద్దరు అక్కయ్యలకి ముద్దుల తమ్ముడు నిరంజనం. అతనికి భార్య పోవటంతో అత్తగారు సీతమ్మగారిదే యజమాయిషీ. వసంత నిరంజనం కూతురు. పెద్ద కొడుకు మధు. పట్టభద్రురాలయిన అమ్మాయి సుధతో అతనికి పెళ్లవుతుంది. సీతమ్మగారి జ్వరం ఆమె ప్రాణాన్ని తీసుకుంది. వసంతా, సుధ నెత్తిమీద పడుతుంది. ఆర్భాటాలమీద మోజుపడిన సుధ మధుని లెక్చరరు ఉద్యోగం విడిచిపెట్టి ఇతర ప్రయత్నాలు చెయ్యమంటుంది. ఆమె మాటల్ని మధు లెక్క చెయ్యలేదు. సుధ మామగార్ని సూటిపోటి మాటలనడం ప్రారంభిస్తుంది. నిరంజనం గతాన్ని నెమరువేసుకుంటూ ఆ ఆలోచనల్లో లీనమైపోతాడు.

16

తండ్రిమాటలు వింటూ సిగ్గుగా తల్లిచీర కుచ్చెళ్లలో మొహందాచుకున్న వాడ్ని అభిమానంగాచూస్తూ,

‘ఏదీ నేవచ్చిందగ్గరనుండి ఎక్కడా ఒక్కమాటయినా మాట్లాడలేదు. అంత నెమ్మదయినవాడు ఎంతో అల్లరిచేస్తాడంటే నేను నమ్ముతానా’ అన్నాడు నిరంజనం.

‘నిజంగానే, అదివరకు బాగా అల్లరి చేసేవాడు. ఇప్పుడు కాస్త బుద్ధిగానే వుంటున్నాడు’ అంది ఆవిడ కొడుకు క్రాపు నిమురుతూ.

ఇల్లు, ఇంట్లోని అలంకరణ పిల్లల బట్టలు అన్నీ అతిసామాన్యంగానే కనిపిస్తున్నా, ఆ మనుష్యుల మొహాల్లోమాత్రం పరిపూర్ణమైన శాంతి సౌభాగ్యాలు తాండవిస్తున్నాయి. దారిపొడుగునా తన ఉద్యోగపు గోడు వెళ్లబోసుకుంటూ జీవితంలో తనకి అసంతృప్తి తప్ప మరేంలేదు అన్నట్లు మాట్లాడిన చలపతి ఇంటిని చూడగానే చిత్రంగా మారిపోయాడు. అంతవరకు అతనిమొహంనిండా పరుచుకుపోయిననిరాశా నిస్పృహలు మచ్చుకైనాలేవు — ఇల్లాలు పిల్లలు అతనిలో అంత ఉత్సాహాన్ని సంతోషాన్ని కలిగించగలిగారు—ఆ వాతావరణంలో, శాంతి నిలయంగావున్న ఆపరిసరాలలో నిరంజనం మనస్సులో పేరుకుపోయిన అశాంతి కొంతవరకు కరిగిపోయినట్లయింది. చాలాకాలం తరువాత ఎంతో సరదా ఉత్సాహం వచ్చినట్లయింది. వాళ్లతో చాలాసేపు ఖబుర్లుచెప్తూ కూర్చుండిపోయాడు—మధ్యలో ఆవిడలేచి లోపలికివెళ్తూ,

‘అన్నయ్యగారీపూట ఇక్కడే భోంచేస్తారు’ అంది.

‘అబ్బెబ్బే ఇప్పుడు భోజనం ఎందుకమ్మా. ఊళ్లో వుండేవాళ్లమేగా, మరోసారెప్పుడైనావస్తా’ మొహమ్మాటపడ్డాడు నిరంజనం.

‘ఇందులో కిటుకు మీకు తెలియదు—ముందుగా పిలిస్తే ఘనంగా ఏర్పాట్లు చేయాల్సుంటుంది. ఇలా హఠాత్తుగా భోజనానికి వుండిపొమ్మంటే మాతోపాటే పచ్చడీ అన్నం పెట్టేసేయొచ్చు. గృహిణి బద్ధకం చేతకానితనం అన్నీ కప్పబడిపోతాయి’ అంది నవ్వుతూ.

చలపతి నిరంజనం కూడ నవ్వేశారు.

‘మీకోసం నేను పెద్ద హడావిడి ఏం చెయ్యటంలేదు — చాలా కాలానికి కలిసిన స్నేహితులు సరదాగా ఖబుర్లు చెప్పుకుంటూ భోంచేద్దురుగాని’ చనువుగా మరోసారి చెప్పేసి అతని సమాధానానికి కూడ చూడకుండా లోపలికి వెళ్లిపోయింది.

చలపతికూడ బలవంతం చెయ్యటంతో పదిసార్లు వాళ్లచేత బ్రతిమాలించుకోటం బాగుండదని నిరంజనం వూరుకున్నాడు.

పిల్లలకి ముందుపెట్టేసి వంటగది సర్ది, రెండు కంచాలు పీటలువేసి మొగవాళ్లని పిలిచింది.

‘నువ్వుకూడ వడ్డించుకోమరి. సరదాగా కూర్చుందాం’ అన్నాడు చలపతి.

‘నయం — ఎడంచేత్తో మాకువేస్తూ నేనూ కూర్చోనా? మీరు కానివ్వండి’ అంది.

‘మరేం ఫరవాలేదు. ఎవరికి కావలసింది వాళ్లు వడ్డించుకుంటేసరి’ అన్నాడు నిరంజనం.

‘నీదగ్గిర అలా బెట్టుచేస్తోందిలే. నేను ప్రక్కన లేకపోతే తనసలు ఏం తినలేదు’ హాస్యంగా అన్నాడు చలపతి.

చురుగ్గా ఓసారి భర్తకళ్లల్లోకి చూసి వడ్డన ప్రారంభించిందావిడ—ఆ సంసారాన్ని ఆ దంపతుల సంతోషాన్ని చూస్తుంటే నిరంజనం మనస్సు అనిర్వచనీయమైన అనుభూతితో నిండిపోయింది.

ఓవేపుడూ, సాంబారూ, అప్పడాలు, వడియాలు, ఆవకాయ, గోంగూర పచ్చడి అన్నీ కంచంచుట్టూ చిన్నప్లేట్లలోనూ కప్పులోనూ వడ్డిస్తూంటే,

‘ఏమీ చెయ్యను అంటూనే ఇన్నిచేశావెందుకమ్మా.’ అన్నాడు నిరంజనం.

‘నేను చేసింది కూరా సాంబారే—మిగతావన్నీ ఇదుగో ఇలా అవసరంపడితే ఆదుకునే ఆపద్బాంధవులు’ అందావిడ నవ్వుతూ.

‘చేసింది తక్కువయినా ఖబుర్లతోటే కడుపునింపేసేయగలశక్తి ఆడవాళ్లకి వుంటుందిలే. అందులో మా ఆవిడ అందెవేసినచెయ్యి—ఇంకా అలావింటూ కూర్చున్నావంటే నాలాగే నాలుగుముద్దలతో చెయ్యి కడుక్కుంటావు అన్నం కలుపు’ అంటూ గిన్నెఎత్తి నెయ్యిగుమ్మరించాడు చలపతి.

పుడిసెలినిండిపోయిన నేతిని పైపై అన్నం మీదవేసుకుంటూ, ‘ఏమిటీనెయ్యిని, చారులా పోశావు’ అన్నాడు నిరంజనం.

‘ఈవూళ్లల్లో కొన్నినెయ్యికి చారుకి ఉన్నపాటి కమ్మదనంకూడా వుండదులే.’

'ఓహో అందుకేనా, అదంతా నానెత్తిన గుమ్మరించి త్వరగా వదుల్చుకుందామనుకుంటున్నావు.'

ఫక్కుమని నవ్వబోయిన చలపతికి పొరబోయింది.

అలా ఖబుర్లతో నవ్వులతో రాత్రి తొమ్మిదిదాకా గడిపి ఇంటిముఖంపట్టాడు నిరంజనం—ఆ భార్యాభర్తల అనురాగం అన్యోన్యదాంపత్యం ఓప్రక్క ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నా మరో ప్రక్కనుంచి అవి తనని వెక్కిరిస్తున్నట్లే బాధపడసాగాడు. అయితే అంతలోనే చలపతి తోడల్లుడి ఉదంతం గుర్తువచ్చింది. విషాదంగా నిట్టూర్చి. చేజేతులా అలాంటి నరకాన్ని సృష్టించుకోనందుకు తనని తనే అభినందించుకున్నాడు—

మధ్యాహ్నాల్లోనే ఓవార కొంగుపరచుకుని నడుంవాల్చిన సీతమ్మగారు అల్లుడు వచ్చిన అలికిడికి లేచికూర్చుని,

'ఆలశ్యం అయిపోయింది — సినిమాకి వెళ్ళావేమోననుకున్నాం. తనని తీసుకువెళ్ళలేదని వసూ ఒకటేగోల' అంది.

అక్కడే కూర్చుని చదువుకుంటున్నారు పిల్లలు. తండ్రినిచూసి, అలిగినట్లు తల యింకా వంచేసుకుంది వసంత. నిరంజనం నవ్వుతూ కూతురి తల నిమిరి,

'నే నెప్పుడైనా నిన్ను తీసుకువెళ్ళకుండా వెళ్ళానా, అలా పేచీ పెట్టొచ్చా' అన్నాడు.

అసలు అతనికి సినిమాలంటేనే సరదా పోయింది — ఎప్పుడయినా కొంత మార్పుకోసం, పిల్లల సరదా తీర్చటంకోసం వెళ్తుంటాడు.

'అనుకోకుండా ఓ స్నేహితుడు కలిసి, ఇంటికి తీసుకువెళ్ళాడు. ఖబుర్లతో అక్కడ ఆలశ్యం అయిపోయింది. భోజనం చేసి వెళ్తేకాని వీలులేదని బలవంతం చేశారు. కాదనలేంపోయాను—' మరి వడ్డనకి ప్రయత్నం చెయ్యఖర్లేదన్నట్లు అత్తగారికిచెప్పి తన గదిలోకి వెళ్ళిపోయాడు.

బట్టలు మార్చుకుని పెరట్లోకి వెళ్ళాడు. కాళ్ళు మొహంకడుక్కుని తిరిగి వస్తూ, గుమ్మం దాటబోయి ఉలిక్కిపడినట్లు ముందుగదిలోనే ఆగిపోయాడు.



ఊరికేనే ఆగిపోవటంకాదు విస్మయం కుతూహలం ప్రేరేపించగా తలుపువారగా నిలబడి తనగదిలో జరుగుతున్నది కని పెట్టటానికి ప్రయత్నించాడు. బట్టలపెట్టెదగ్గర నిలబడి బట్టలన్నీ వెతుకుతున్న వసంతని చూసేసరికి సర్వం అర్థం అయిపోయింది. నిరంజనం తల తిరిగిపోయింది—ఆశ్చర్యం స్థానంలో ఆగ్రహం ప్రవేశించింది—వసూకి ఇలాంటి బుద్ధులుకూడ ఉన్నాయన్నమాట. ఎప్పుడూ జేబులో ఎంత చిల్లర ఉంటుందో తనకి కొంచెంకూడ గుర్తుండదు. కనుకనే ఈనాటివరకూ తను గ్రహించలేకపోయాడు—ఈ అలవాటు పోను పోను ఎక్కువయి పెద్దయింతరువాత కూడ ఇలాగేవుంటే ఎంత అప్రతిష్ఠ. తల్లి అదుపులేని పిల్లలు ఇలాగే తయారవుతారు కాబోలు. అందులో అమ్మమ్మ పెంపకంలో అర్థంలేని గారాబంతో రోజు రోజుకి తనకి దూరంకావడమే కాకుండా ఇలాంటి వెధవబుద్ధులుకూడ పట్టుబడ్డాయన్నమాట. తొమ్మిదేళ్ళ పిల్ల దొంగతనం చేస్తోంది—వాడు ఎంత రౌడీవెధవగా తయారయాడో, మంచిమాటలు వస్తున్నాయని పొంగిపోతూ బాగాచదువుకుంటున్నారని సంబరపడుతున్నాడేకాని ఒక్కవాడయినా వాళ్ళ ప్రవర్తన ఎలావుందో తెలుసుకోడానికి ప్రయత్నించలేదు—అయినా ఎప్పుడు ఏమేష్టరు కనిపించినా 'మీ వాడు మాస్కూలుకే పేరుతెస్తాడు. తెలివి,

జీవనరాగం

వినయం, మంచితనం అన్నీ మీవాడిసొత్తే' అంటూ పొగుడుతరేకాని చెడ్డగా ఒక్కరు చెప్పలేదేం. వాడు మంచివాడేవేమో దీనిలాగే వాడూ తయారవాలని ఎక్కడుంది'—తలుపు చాటున నిలబడి ఓరగా అటు చూస్తున్న నిరంజనం వసంత వెనక్కి తిరిగి వెళ్ళిపోతుంటే గబుక్కున చెయ్యిపట్టుకున్నాడు. బిత్తరపోయిన వసంత బిక్కమొహం వేసుకుని నిలబడిపోయింది.

దొంగతనం ఎంత తప్పవనో దానివల్ల నలుగురిలో ఎన్ని తలవంపులు వస్తాయో ఎంత చిన్నదయినానరే దొంగతనం అంటూ ఒకసారి చేసి పట్టుబడిన మనిషి ఇంక తరువాతి జీవితంలో ఎంత నీతి నిజాయితీగా వున్నా బంధువులలోనూ పైవారిలోనూ ఎంత అవమానం పాలవుతాడో అన్నీ విడమరిచి ఆ పసిదానికి అర్థం అయేలా చెప్పి ఆ దురలవాటుని పోగొట్టాలనుకున్నాడు.

సంభాషణ ఎలా మొదలు పెట్టాలా అని ఆలోచించి 'ఏమ్మా, ఇంకా నిద్ర పోలేదివాళ' అని శాంతంగానే అడిగాడు.

కొద్దిగా స్థిమితపడిన వసంత, 'రేపు టెస్టుంది. అందుకని లెఖ్ఖలు చేసుకుంటున్నాను.' అంది అయిదో క్లాసు చదువుకుంటున్నా ఎంతో శ్రద్ధగలదానిలా.

'ఇలారా,' అంటూ మెల్లిగా నడిపించుకుని లోపలికి తీసుకువెళ్ళాడు. తను ఓ కుర్చీలో కూర్చుని మరో కుర్చీలో కూర్చోమన్నాడు. కాని వసంత తండ్రి కుర్చీ ప్రక్కనే నిలబడి.

'నాకో లెఖ్ఖ రావటంలేదు. అన్నయ్య నడిగితే విసుక్కుంటున్నాడు. మీరు చెప్తారా?' అంది చనువుగా.

ఆడపిల్ల మొహం చూస్తుంటే తను అకారణంగా అనుమానిస్తున్నానేమో నని పించినా క్షణం క్రితం తన కళ్ళతో చూసింది గుర్తు వచ్చి మనస్సు బిగపట్టుకుని,

'నేను రోజూ నీకు డబ్బులిస్తున్నాను కదూ 'స్కూలుకి వెళ్ళేటప్పుడు—అది చాలకపోతే నన్నడగకపోయావా?' అన్నాడు.

'ఎందుకు చాలదు? స్కూలుకి వెళ్ళేటప్పుడు రిక్షాకి వేసిస్తాను, వచ్చేటప్పుడు మాలతే ఇస్తుంది. ఎప్పుడయినా అయి స్క్రీము కొనుక్కుంటాం—ఇంకా డబ్బులు మిగులుతూనే వుంటాయి. అవి నా డబ్బీలో దాచుకుంటున్నాను. ఇప్పుడు నా దగ్గర బోలెడు చిల్లరుంది. కొన్నాళ్ళకి డబ్బీ నిండిపోతుంది.' సంబరపడుతూ చెప్పింది వసంత.

'మరయితే నా జేబులో డబ్బెందుకు తీశావు?' కోపం తెచ్చుకోకుండా నవ్వుతూనే అడిగాడు.


'డబ్బా—ఛీ దొంగతనమా—నే నెందుకు చేస్తాను...' తెల్లబోతూ రెండుచేతులూ చూపించటమే కాకుండా గౌను దులిపేసి తను నిర్దోషినని నిరూపించుకుంది.

అన్యాయంగా పసిపిల్లమీద అలాంటి అనుమానం పెంచుకుని దాని మనసు నొప్పించినందుకు బాధపడుతూ ఓ చేత్తో వసు రెండు చేతులూ కలిపి పట్టుకుని మరో చెయ్యి వీపు చుట్టూ వేసి దగ్గరికి తీసుకుంటూ,

'ఎందుకయినా డబ్బు కావాలేమోనని అడిగాను. వెళ్ళి లెఖ్ఖల పుస్తకం తెచ్చుకుంటావా. పోనీ నిద్దరొస్తుంటే పడుకో. రేపు చెప్తాను' అన్నాడు.

'రేపు చెప్పద్దురుగాని' అంటూ తండ్రి చేతులు విడిపించుకోబోయింది.

ఎంత సరిపెట్టుకోవాలనుకున్నా నిరంజనం మనస్సు ఆ పిల్ల ఎందుకువచ్చిందో ఏం చేసిందో తెలుసుకోవాలనే పట్టుదలని





మీ చికాకులన్నిటినీ భరిస్తుంది దిబ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్

నేడే యీ బ్యాంకులో ఒక కరెంట్ అక్కౌంటును ప్రారంభించండి

మీరు ప్రొద్దున్న లేచినది మొదలు ఎంతో హడావిడిగా ఉంటారు. ఆఫీసు పని, ఇంటి సమస్యలు, వ్యాపార మునకై ప్రయాణములు, నలుగురూ వచ్చే పోయే వారితో మాటలూ మొదలైన వెయ్యి వ్యాపకాలతో సతమతమౌతూ ఉంటారు. ఇంక భీమా ప్రీమియములు, యింటి అద్దె, క్లబ్బు బిల్లులు, పిల్లల స్కూలు జీతములు మొదలైనవి కట్టడము లేక డివిడెండ్లు, యితరత్రా రావలసిన డబ్బును వసూలుచేసుకోవడమూ వంటి స్వంత పనులకు తీరుబడే ఉండదు.

చిన్న చికాకులే అనుకోండి. కాని వాటిని బ్యాంక్ ఆఫ్ బరోడాకు అప్పగించండి. ఈ బ్యాంకులో ఒక కరెంటు అక్కౌంటును ప్రారంభించి హాయిగా ఉండండి.

మీకో చెక్కుబుక్కు వస్తుంది. చెక్కు ద్వారా డబ్బు చెల్లించడము ఎంతో మంచి పద్ధతి. ఎందుకంటె, దానితో మీరు చెల్లించిన బిల్లులకు నిదర్శనముంటుంది, దినసరి ఖర్చులకు ఒక రికార్డు ఉంటుంది.

[illegible]

ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్

(స్థాపితం : 1908) రిజిస్టర్డ్ ఆఫీస్: మాండ్వి, బరోడా
భారతదేశములో మరియు విదేశాలలో 300 పైగా బ్రాంచిలు కలవు.

"దయచేయండి మీకు సాయపడతాం" అనే కరపత్రం ఉచిత కాపీ కోరండి, మా సేవలగురించి పూర్తి వివరాలు దొరుకుతాయి.

జీవనరాగం

వదులుకోలేదు. కూతుర్ని యింకా దగ్గరికి తీసుకుని దాని మెత్తటి బుగ్గని తన చెంపకి ఆనించుకుని, 'మరి — మరి నా జేబులో ఏం చూశావమ్మా నువ్వు' అన్నాడు లాలనగా.

తృళ్లిపడినట్లు తల తిప్పి తండ్రి కళ్లల్లోకి చూసింది వసంత. ఆ పిల్ల కళ్లల్లో బెదురు స్పష్టంగా కనిపిస్తోంది ఏ క్షణంలోనయినా అవి కన్నీటి కొలువలు కావటానికి సిద్ధంగా వున్నాయి—మొదట్లో తెలియకపోయినా, 'అమ్మమ్మ చెప్పినతీరు, ఇప్పుడు తండ్రి గుచ్చిగుచ్చి అడుగుతున్న విధానము ఆ పిల్లలో తప్పుపని చేశానేమోనన్న భయాన్ని కలిగించి ఉండవచ్చును — భయపడుతూనే మెల్లిగా చెప్పింది.

'మీరు కాళ్లు కడుక్కుని వచ్చేలోగా అమ్మమ్మ మీ చొక్కా వాసన చూసి రమ్మంటే...'

నిరంజనం తల తిరిగిపోయింది. శరీరం అంతా భరించ శక్యంకాని బాధావమానాలతో కంపిస్తున్నట్లు, శరీరము మనస్సు కూడ తన స్వాధీనంలో లేనట్లు ఓ భయంకరమైన అనుభూతి కలిగింది. వసంతని చుట్టేసిన చేతులు అతనికి తెలియకుండానే వదులయిపోయాయి—

'ఏమిటి ఈవిడ ఉద్దేశ్యం — ఇంటా బయటా నా ప్రతిచర్యని కనిపెట్టివుండినా నడతని శాసించాలనుకుంటోందా — ఇవాళ నేనుచేసిన కానిపని కొస్త పొద్దుపోయేదాకా ఒంటరిగా బయట తిరిగిరావటం— ఎక్కడికయినా వెళ్లటం సరదాలు అవి ఏనాడో పోయాయి. ఎప్పుడయినా కాస్త మార్పుకోసం వెళ్తే సినిమాకే, అదీ ఒక్కణ్ణి ఎంజాయ్ చెయ్యలేక పిల్లల్ని కూడ ప్రయాణం చేస్తాను. 'తీసుకు వెళ్లు బాబూ, లేకపోతే ఆనక వాళ్లు నా ప్రాణం తీస్తారు' అంటూ ప్రోత్సహిస్తుందావిడ. ఇప్పుడాలోచిస్తుంటే వాళ్లని నాకు కాపలాగా పంపిస్తోందేమోననిపిస్తోంది. ఛ. ఎంత సంకుచిత స్వభావం—ఇవాళ ఆలస్యంగా రావటంతోనే ఆవిడికి అనుమానం వచ్చివుంటుంది. సినీమాకి కాదు స్నేహితుడింటికి అనేసరికి అది మరీ ఎక్కువయిందేమో. లాంటివి స్నేహితులో ఏమిటో తెలుసుకోవాలనే కుతూహలాన్ని ఆపుకోలేకపోయింది. బహుశః నా బట్టలు ఏ సెంటువాసనో సారా వాసనో వేస్తాయనుకుందేమో—ఆవిడ వెర్రిగాని నిజంగా అలాంటివి చేసేవాడినయితే అంత తేలికగా దొరికిపోతానా— తన అనుమానం తీర్చుకోటానికి పసిదాన్ని ఉపయోగించింది కాని, ఇప్పటినుంచి ఇలాంటివి అలవాటుచేస్తే పెద్దయాక వాళ్ల ఆలోచనలూ సంస్కారం ఎలా రూపుదిద్దుకుంటాయో ఆవిడ గ్రహించలేకపోతోంది—' నిరంజనానికి అత్తగారిమీద ఏనాడూ రానంతకోపం, అసహ్యం ఆ క్షణంలో కలిగాయి — ఏకారణం చేతనైతేనేం, చిన్నతనంలో అతనికి స్త్రీ అంటే ఓ విశిష్టమైన అభిప్రాయం ఏర్పడింది. స్త్రీ హృదయం అతి కోమలం, మమతానురాగాలకి తప్ప మరో భావాలకి అందులో తావులేదు అనుకునేవాడతను - కాని తరువాత జీవితంలో కలిగిన అనేక అనుభవాలు ఆ అభిప్రాయాన్ని మార్చుకునేలా చేశాయి — ముఖ్యంగా, లక్ష రూపాయలకి లైఫ్ ఇన్సూర్ చేసిన భర్తకి విషం ఇచ్చిచంపి, అతని మరణం సహజమయినది కాదు అని ఆ డబ్బు ఇవ్వటానికి నిరాకరించిన ఇన్స్యూరెన్సు కంపెనీతో పోట్లాటకి దిగి కోర్టుకెక్కిన స్త్రీ, దారినపోతున్న అమ్మాయితో మంచిగా ఖబుర్లు చెప్తూ ప్రక్క సందులోకి తీసుకుపోయి పీక నులిమి ఆ అమ్మాయి వంటిమీదవున్న నగలని అపహరించిన స్త్రీ-వీళ్లందర్నీ గురించి వింటున్నప్పుడు అతని ఒళ్లు గగుర్పొడిచేది. మాతృమూర్తిగా ప్రేమ స్వరూపిణిగా ఆదరణ అభిమానాలని పంచిపెట్టాల్సిన స్త్రీ హృదయంలో కేవలం అమృతాన్నే కాకుండా ఇన్ని విషబిందువులని కూడ ఎందుకు నింపావు భగవంతుడా అని వాపోయేవాడు. అలాంటి స్థితిలో ఒక్క విషయం మాత్రం అతని మనస్సుకి కొస్త తృప్తి కలిగించేది—అలాంటి స్త్రీలుకూడ చివరికి ఎప్పుడో అప్పుడు పట్టుబడి, అబలలు అమాయకులు అనే పక్షపాతం లేకుండా శిక్ష అనుభవిస్తున్నారు.

(ఇంకా వుంది)



కిప్లింగు ఓ పద్యంలో రాస్తాడు 'నాకు విజ్ఞానంతో గల ఆరుగురు సేవకులున్నారు. నాకు తెలిసినదంతా వారే నేర్పారు. వాళ్ల పేర్లు—ఏమిటి? ఎందుకు? ఎప్పుడు? ఎలా? ఎక్కడ? ఎవరు?' అంటాడు. తమకి కావలసిన సంగతులు రాబట్టడానికి పిల్లలు ప్రశ్నలువేసి వేధిస్తారు. రెండు మూడు సంవత్సరాల వయస్సులో ప్రారంభమైన యీ ప్రశ్నావళి సంవత్సరాల తరబడి సాగుతూనే ఉంటుంది! సమాధానం చెప్పడం నిజంగానే ఒకొక్కప్పుడు తలనొప్పి కాని, 'నన్ను వేధించకు, నాకు తెలియదు. పోయి నాన్నగారి నడుగు' అని కొట్టిపారేస్తే వాళ్లు చాలా నిరుత్సాహపడిపోతారు. ఫలితంగా వాళ్ళు అల్లరికి దిగి విసిగిస్తారు. ఇంకా తిక్కపిల్లలయితే 'నీకెందుకు తెలియదు?' అన్న ప్రశ్న ప్రారంభిస్తుంది. సమమూలంగా అసలు అడగడమే మానేస్తే ప్రమాదం రాకూడదు. అలా అయితే మందబుద్ధులుగా తయారై ఏ విషయంలోనూ ఆసక్తి చూపని మొద్దుల్లాగా తయారవుతారు.

కొన్ని ప్రశ్నలకి నిజంగానే మనకి జవాబులు దొరకవు. నీళ్లలో నూనె ఎందుకు కలిసిపోదు? అని అడిగితే ఓ పట్టాన సమాధానం చెప్పలేదు నాలాంటిది! సమాధానం చూసి చెప్పడమో కనీసం తెలియ చెప్పగల ఎవరినో (టీచరు!) చూపడమో చెయ్యాలి.

చావు, పుట్టుకలు, చచ్చిపోయాక ఏమవుతుంది? లాంటి ప్రశ్నలు వేస్తారు పిల్లలు. 'ఇవన్నీ నీ కనవసరం' అని కసిరే కంటె 'చాలా పెద్ద పెద్దవాళ్లకీ ఇలాంటివాటికి సమాధానాలు దొరకలేదని వివరించి చెప్పడం మంచిది. ఇది పెద్ద సమాధానం కాకపోయినా పిల్లవాడికి సంతృప్తి కలిగిస్తుంది.

తన తెలియనితనం మనలోనూ ఉందని సంతోషిస్తాడు. చిన్నతనంలో పిల్లలు వేసే ప్రశ్నలు చాలావాటికి సమాధానాలు చెప్పవచ్చు. ఉత్తరం ఎలా తాతకి అందుతుంది? లాంటివి 'రైల్లో వెళ్లితే అక్కడ పోస్టుమేన్ దాన్ని తీసుకువెళ్లి తాతగారికి ఇస్తాడు' అని చెప్పవచ్చు. కాని అప్పుడూ కొన్ని ఇరుకునపెట్టే ప్రశ్నలు వస్తాయి 'నానమ్మంటే నీకెందుకు ఇష్టం లేదు?' లాంటివి! 'తమ్ముడెలా వస్తాడు' లాంటివి! 'నోరుమూసుకుపో' అన్నా నీకెందుకు వెధవప్రశ్నలూ నువ్వూ' అన్నా కూడా పిల్లలకి తెలుసుకోవాలన్న కుతూహలం ఎక్కువ అవుతుందేగాని తొలగిపోదు. ఎప్పుడో, ఏ అందరూ ఉన్నప్పుడో అడుగుతాడు! లేదా తనకు తోచినట్టు భయంకరంగా ఆలోచించుకుంటాడు. అందుకే మనకి శ్రమఅయినా కష్టమైనా కూడా, మృదువుగా చిన్నదిగా ఏదో ఒక సమాధానం చెప్పడం మంచిది. పిల్లలకి అర్థంకాని విషయ వివరణకు పోకుండా చిన్న సమాధానం చెప్పి తప్పించుకోవడం ఒక నేర్పుగా అలవాటు చేసుకోవాలి తల్లి

డాక్టర్ కబుర్లు

లెమనేడ్ తాగుడా?

ఎక్కువ లెమనేడ్ తాగేశారనుకోండి, లేదా తీపి తెగతిన్నారనుకోండి మీరు తాగినట్టు కనిపించవచ్చు, తెలుసా?

ఏమవుతుందంటే, తీపి తిన్నా (తాగినా) నెత్తురులో పంచదార ఎక్కువ అవుతుంది. పాంక్రియాస్‌లో ఇన్సులిన్ బాగా చేరుతుంది. దీనితో నెత్తురులోని చక్కెరంతా వచ్చెయ్యటంతో 'హైపోగ్లైసీమియా' అనే పరిస్థితి ఏర్పడుతుంది.

దానితో చెమటలు కారటం, మొహం ఎర్రబడటం, తెల్లపోవటం, వణుకుడు, తలతిరగటం, బలహీనత, గుండెకొట్టుకొనటం, భయాందోళన, పెదాల మొద్దుబారటం, కండలు పనిచెయ్యకపోవటం, నడకలో తొట్రుపాటు, రెండు వస్తువులు కనిపించడం, ఏకాగ్రత తప్పడం—రావచ్చు. తాగుడు చిహ్నాలూ ఇవే. చక్కెరవేసిన లెమనేడ్ ఎక్కువ తాగినా ఈచిహ్నాలు రావచ్చు.



హెచ్. ఎల్. హెర్మన్‌సెన్
(కాపీరైటు)



నాన్నారి నడుగు

ఇదే మనం చేయకల్గితే పదే పదే ఆ విషయాలనుగురించి ప్రశ్నించడం తగ్గుతుంది. ఆలోచించడం తగ్గుతుంది. బాగా కొంచె పెద్దవాడయ్యాక కావలస్తే కొంచెం వివరాలు అడగాలని చూస్తాడు. కొన్ని విషయాలని గురించి అడగకూడదనీ, అవి నిషిద్ధాలనీ ఊహ రాకూడదు పిల్లలకి. అటువంటి నమ్మకం పసిమనసులలో ఏర్పడితే తల్లితండ్రులపై ఆత్మవిశ్వాసం సన్నగిల్లి, ఇరుగు పొరుగుల దగ్గర అడిగి తెలుసుకుందాం అని తలపోస్తారు.

ఒకొక్కప్పుడు గమ్మత్తుగా అర్థం పర్థంలేని చొప్ప దంటు ప్రశ్నలు వేయడం అలవాటు చేసుకుంటారు పిల్లలు 'ఏంచేస్తున్నావు?—' లాంటివి?...అంట్లు తోమడం చూస్తూనే! మనం బస్సు అందుకుందుకు వెడుతున్నామని తెలిసే 'ఎందుకు త్వరగ నడవాలి?' లాంటివి! ఇలాంటి...ప్రశ్నల! వాంది తల్లితత్వం అంటారు. సాధారణంగ గోలచేయకుండా నిశ్శబ్దంగా ఆడుకోమని ఆర్డరుగూడా చేస్తుంది తల్లి. తల్లి తమలో కుతూహలం కల్గించాలని, తల్లి చేత మాట్లాడించాలని యిలాంటి ప్రశ్నల వేస్తూంటారు. 'నోరు మూసుకుపో' అని కసిరికొడితే పిల్లవాడి పట్టుదల పెరుగుతుందేగాని సడలిపోదు. ఎంత అర్థంలేదని తోచినా ఏదో సమాధానం ఇస్తే సరిపితుంది. లేదా మనదగ్గరే ఉండి ఏదైనా పనిచేయనిచ్చినా సరిపోతుంది. 'రోజంతా పసివాడి ప్రశ్నలకి సమాధానం చెప్తూ ఉండనా!' అని భయపడక్కరలేదు. 'చూడు, ఇదంత త్వరగా చెప్పలేము. తరవాత చెప్తాలే, 'ఇంటికెళ్లి చెప్పుకుందాం—' 'ఇప్పుడు పనిగా ఉన్నాము కదూ' అని ఏదో చెప్పి తప్పించుకోవచ్చుగా!

పిల్లలు మనకన్నీ తెలుసునని అనుకోనక్కరలేదు. 'అమ్మ నాన్నాకూడా ఇంకా చాలా నేర్చుకోవాలి.' అన్నది వాళ్ళకి ధైర్యాన్నిస్తుంది కూడా! కాని వాళ్ళ ప్రశ్నకి సమాధానం కావాలి. 'నాకుతెలియదు చిట్టీ' అన్నదేనా సరే. చాలు, వాళ్ళప్రశ్నలకి అంతం ఉండదని భయమా? అక్కరలేదు. కనీసం వాళ్ళు తెలుసుకునీ కుతూహలం కనబరుస్తున్నందుకు మనం ఆనందించాలి. అది వాళ్ళ మెదడుకి మేత. ●

మల్లన్న మంత్రి రాజ్యానికి కొంత దూరంలో మరొక రాజు ఉన్నాడు. ఆ రాజు సభలో ఒక పండితుడు ఉన్నాడు. ఆ పండితుడు తర్కశాస్త్రం బాగా, చదువుకొన్నాడు. అందుచేత అతనికి 'తర్కమత్తేభం' అనే బిరుదు కూడా వచ్చింది. ఆ రాజు సభకు పండితులు యెవరైనా వస్తే వారినీ తర్కమత్తేభం వాదంలో ఓడించి, అవమానించేవాడు.

వాదంలో యెవరినైనా ఓడించవచ్చును గాని, ఓడిపోయిన వారిని తర్కమత్తేభం అవమానించడం చాలా మంది పండితులకు కష్టాన్ని కల్గించింది. అయినా వారికి తర్కమత్తేభాన్ని వాదంలో ఓడించే శక్తి లేదు. అందుచేత వారందరూ మల్లన్న మంత్రిని కల్సుకొన్నారు. ఎలాగైనా సరే తర్కమత్తేభానికి ఒక గుణపాఠాన్ని నేర్పమని వారందరూ మల్లన్న మంత్రిని కోరేరు.

మల్లన్న మంత్రి 'సరే'నని వారితో చెప్పి తర్కమత్తేభం ఉన్న రాజు వద్దకు బయల్దేరాడు. మారువేషంలో మల్లన్న మంత్రి రాజసభలో ప్రవేశించి యిలాగ అన్నాడు.


''నేను తర్కశాస్త్రాన్ని అభ్యసించాను. 'తర్కసింహం' అనే బిరుదు కూడా నాకు ఉంది. మీ సభలో 'తర్కమత్తేభం' అనే పండితుడు ఉన్నాడని తెలిసి, వాదానికి వచ్చాను.

తర్కసింహంతో వాదించడానికి తర్కమత్తేభం అంగీకరించాడు. ఇద్దరి వాదాలను విని తీర్పు చెప్పడానికి రాజు ముగ్గురు న్యాయమూర్తులను నియమించాడు. ఆ న్యాయమూర్తులు వాదానికి యీ షరతులను విధించారు.

మొట్టమొదట తర్కసింహం ఒక ప్రశ్నను తర్కమత్తేభానికి వేయాలి. తర్కమత్తేభం ఆ ప్రశ్నకు సమాధానం చెప్పలేక పోతే తర్కసింహమే తన

చెట్టు ముందా? విత్తు ముందా?

మల్లన్న మంత్రి




కెటవల్ల్య

ప్రశ్నకు తాను సమాధానం చెప్పాలి. తరువాత తర్కమత్తేభం ఒక ప్రశ్నను తర్కసింహానికి వేయాలి. తర్కసింహం ఆ ప్రశ్నకు సమాధానం చెప్పలేకపోతే తర్కమత్తేభమే తన ప్రశ్నకు సమాధానం చెప్పాలి.

ఈ షరతులకు యిద్దరూ అంగీకరించారు. వెంటనే తర్కసింహం లేచి 'చెట్టు ముందా? విత్తు ముందా?' అనే ప్రశ్నను తర్కమత్తేభానికి వేశాడు. తర్కమత్తేభం దానికి యేమీ సమాధానం చెప్పలేక పోయాడు. 'చెట్టే ముంద'ని తర్కసింహం తన ప్రశ్నకు తానే సమాధానం యిచ్చాడు.

వెంటనే తర్కమత్తేభం లేచి 'విత్తు మొదట లేకుండా చెట్టు యెలాగ పుట్టిందని' తర్కసింహాన్ని ప్రశ్నించాడు. 'ఇది మీ ప్రశ్న, దీనికి నేను సమాధానం చెప్పలేను. మీరే దీనికి సమాధానం చెప్పండ'ని తర్కసింహం జవాబు యిచ్చాడు.

అప్పటి షరతుల ప్రకారం, తర్కమత్తేభమే ఆ ప్రశ్నకు సమాధానం చెప్పవలసి ఉందని న్యాయమూర్తులు కూడా అన్నారు. దానికి తర్కమత్తేభం జవాబు చెప్పలేక పోయాడు. అందుచేత తర్కమత్తేభం ఓడిపోయాడని న్యాయమూర్తులు తీర్పు చెప్పారు. అప్పుడు తర్కసింహం తాను యెవరైనదీ సభలో తెలియజేసి తర్కమత్తేభాన్ని తగినట్లుగా మందలించాడు. అప్పటినుంచీ తర్కమత్తేభం యెవరినీ అవమానించలేదు. ●



మనిషి



విహారి-శ్రీవాహన

అతను తూలుతూ ముందుకు కదిలేడు.

ఆమె బెదురుతూ వెనుకకు జరిగింది.

అతని కళ్లు ఎఱ్ఱగా నవ్వుతూ భయం వైపు చూశాయి.

ఆమె కళ్లు తెల్లగా తేలుతూ క్రౌర్యం వైపు చూశాయి.

అతని ముదురు పెదాలపై నిలచిన చిరునవ్వు అతనిలోని కోరికను వెదజల్లుతోంది.

ఆమె లేత పెదాలపై నిలచిన విషాదం ఆమెలోని తొట్రుపాటును, భయాన్ని చాటుతోంది.

ఆమె యిక వెనక్కు పోలేకపోయింది గోడ అడ్డుకుంది.

అతను ఆగలేదు. ఆగలేకపోయాడు. ఆమె...

'మీ కిది న్యాయం కాదు' అంది.

'కాదు' అన్నాడు.

'నన్ను అన్యాయం చేయకండి' అంది.

'...న్యాయం చేయను' అన్నాడు.

'మీరు మంచివారని, ఆపదల్లో వున్న వాళ్లను ఆదుకుని సాయం చేస్తారనీ విని వచ్చాము' అంది.

'చేస్తాను' అన్నాడు.

ఆమె నిస్సహాయంగా కళ్లు మూసుకుంది.

అతనికి కళ్లు మూసుకపోయాయి.

ఆపైన విన్పించింది, సర్వాన్నీ కోల్పోయిన అబల ఆక్రందన...

* * *

'మీతో కొంచెం పనుండి వచ్చాము. ఒక సారి బయటికి వస్తారూ?' చీకటిలాంటి ఆకారం పిల్చింది.

'ఏమిటి విశేషం. ఎవరు మీరు?' చీకట్లోకి నడిచారిద్దరూ.

'మే మెవరమైతే మీకేంకాని అభయరావంటే మీరేకదూ'?

'అవును...'

'అందమైన ఆడపిల్లలకు అండగా నిల్చి, వార్ని రౌడీలబారినుండి కాపాడుతుంటారు కదూ?'

'మీ రెవరో నాకు తెలీదు, మీ కేం కావాలో...'

'మీ ప్రాణం!'

ఖస్.. ఖస్...చీకట్లో దూసుకవచ్చాయి రెండు కత్తులు.

ఆపైన విన్పించింది మృత్యువును కౌగలించుకుంటున్న అభయరావు మూలుగు.

* * *

'పంతులూ! ఇంట్లోనే వున్నట్టున్నావే నాకోసమే నన్నట్టు. నాకు తెలుసు. అనుకున్నరోజుకు అనుకున్నట్టు నీవు బాకీ ఫైసల్ చేస్తావని'

'అనే అనుకున్నానండీ. కాని పరిస్థితులు విషమించాయండి. మరొక్క నెలరోజులు గడువిప్పించారంటే...'

'చాల్చాల్లేవయ్యా పెద్ద మనిషి! మనిషికి మాట నిలకడ ఉండాలయ్యా. అది

లేనప్పుడు చచ్చినా బ్రతికినా ఒకటే'

'అది కాదండి... కొంచెం ఇబ్బందుల్లో ఉన్నాం. ఇంట్లో వారంరోజుల్నుంచి పిల్లి లేవటంలేదు. అనుకున్నవన్నీ తారుమారై పోయాయి. కొంచెం దయ చూపించా రంటే...'

'నా కదంతా తెలీదు, రేపు పదింటికల్లా బాకీ మొత్తం యివ్వకపోతే ఇల్లు జప్తు చేస్తాను చూసుకో.'

ఆ పరిస్థితులో వేరే గత్యంతరంలేక భగవంతునిమీద భారంవేసి ఊరుకుంటారు అప్పు తీర్చలేనివాళ్ళు. అప్పు లిచ్చినవాళ్ళు మాత్రం అలా వూరుకోరు. చెప్పినట్లల్లా ఇంటికి జప్తు వారంటు తెస్తారు...మాట నిలకడ వుండాలిగా మరి,...

ఆపైన మనకు కనిపించేది - తింటానికి తిండిలేక వస్తూలుంటున్న కుటుంబరావు పెళ్ళాం బిడ్డలతో కట్టు గుడ్డలతో ఇల్లొదిలి చెట్టుక్రిందకు నడుస్తున్న దృశ్యం.

ఇలాంటి వెన్నో మనం చూస్తుంటాం వింటుంటాం. ఆ విధంగానే విన్నాడు రవణమూర్తి.

* * *

ఉదయం ఐదింటికి అలవాటు ప్రకారం మెళకువ వచ్చింది రవణమూర్తికి.

ఒకసారి కళ్ళు తెరచి చూసి పక్కమీద నుంచి లేవబోయినవాడల్లా, ఏదో గుర్తుకు వచ్చినట్లు ఆగిపోయాడు. మళ్ళీ ముసుగు దన్ని పడుకున్నాడు.

ఏడవుతోందనగా రమణి వచ్చి నిద్ర లేపిందతన్ని.

అప్పుడే తలస్నానంచేసి, కురులారటానికి తలకు వాసిన గట్టి, మొహాన ఇంత బొట్టు పెట్టి, గరగరలాడుతున్న పట్టుచీరలో వచ్చిన రమణిని చూడగానే రవణమూర్తి ముఖంలో ఆనందం వెల్లి విరియబోయి తక్కున ఆగిపోయింది.

'నన్నెందుకు నిద్ర లేపావు?'

'టైమెంతయిందో చూశారా?'

'నా కదంతా అనవసరం. నా యిష్టమొచ్చినంతసేపు నిద్రపోతాను. ఆ హక్కు, అవకాశం నాకున్నాయి. కాదనటానికి నీ వెవరివి?' కఠినంగా అన్నాడు రవణమూర్తి.

రమణి విస్తుబోయింది భర్త ధోరణికి. తనకు తెలిసినంతలో రవణమూర్తి అంత కఠినంగా మాట్లాడటం ఎరగదామె, ముఖ్యంగా నిద్ర లేవడం విషయంలో.

భర్త మళ్ళా కళ్ళు మూసుకోవటం చూసి అక్కడ్నుంచి వెళ్ళిపోయింది రమణి.

రమణి వెళ్ళిపోయిన పదినిముషాలకల్లా లేచికూర్చున్నాడు రవణమూర్తి. అరగంటలో కాలకృత్యాలన్నీ ముగించుకుని, డైనింగ్ టేబులుదగ్గర కూర్చున్నాడు రమణి యాంత్రికంగా ఫలహారాల్ని తెచ్చి అతనిముందుంచింది. రవణమూర్తి కూడా ఏమీ మాట్లాడకుండా పెట్టినవన్నీ తినేశాడు. కాఫీ కూడా ముగించుకుని వచ్చి ఆఫీసురూంలో కూర్చున్నాడు.

'గణపతీ!'

'సార్'

'లెడ్జరు తీసుకొచ్చావా?'

'చిత్తం'

రవణమూర్తి మనసులో ఒక విషయం మెఱుపులా మెరిసింది. గణపతి తెచ్చిన పుస్తకాన్నందుకుని పేజీలు తిరగేశాడు. ఒక పేజీదగ్గఱ ఆగిపోయి 'గణపతీ!' అని బిగ్గఱగా అరిచాడు.

గుమాస్తా గణపతి హడలిపోయాడు. నిలువెల్లా కంపించిపోతూ చేతులు కట్టుకుని నిల్చున్నాడు.

'మణిరెడ్డి తీసుకపోయిన పదివేల బాకీ అపాటే వుండిపోయిందేం?'

'చిత్తం'

'చిత్త మేమిటి నీ మొహం. అతను పెట్టిన గడువు తీరిపోయి ఎన్నాళ్ళయింది. గడువు వెళ్ళేలోపల నోటీసివ్వాలని తెలీదూ? ఇంత నిర్లక్ష్యంగా ప్రవర్తించినందుకు నిన్ను డిస్మిస్ చేస్తున్నాను.'

గణపతికి యజమాని ధోరణి క్రొత్తగా ధ్వనించింది. ఎన్నడూ పరుషంగా కూడా మాట్లాడని యజమాని ఒక్కసారిగా డిస్మిస్ చేస్తున్నాననేసరికి అతనికి నోట మాట రాలేదు.

'తమరు...' ఏదో చెప్పబోయాడు.

'ఏమిటది?' రవణమూర్తి గద్దించాడు.

'రెడ్డిగార్ని బాకీ విషయమై వత్తిడి చేయవద్దని తమరే సెలవిచ్చారు...'

'అదేం కుదరదు. వెంటనే బాకీ పరిష్కారం చేయమని నోటీసివ్వమను. లేకపోతే అడుమానం పెట్టిన పొలం వేలం వేయిస్తామని తెలియజేస్తూ నోటీసు తయారు చేయించమని మేనేజరుతో చెప్పు.'

'చిత్తం' గణపతి వెళ్ళిపోయాడు.

'రవణమూర్తిగారు దేవుడిలాంటి మనిషి ధర్మాత్ముడు' రవణమూర్తి నవ్వుకున్నాడు. ఇకమీదట తనకా బిరుదు వుండదు. తనలో యిన్నాళ్ళుగా స్థావరమేర్పరచుకున్న జాలి, దయదాక్షిణ్యాల్ని బయటికి తోలేసాడు తను. 'రవణమూర్తి కర్కోటకుడు, రక్తాన్ని పిండుకతాగే దానవుడు.' అని వాడవాడలా తనను గురించి అనుకోవాలి.

రెండేళ్ళక్రితం సరిగ్గా ఇదేరోజుల్లో రెడ్డి తనదగ్గరికి వచ్చినట్లు గుర్తు వచ్చింది రవణమూర్తికి. అంతకుముందే రెడ్డి సంగతి వినివున్నాడు రవణమూర్తి. రెడ్డిదొక జాలి కథ. రెడ్డికి ఒక్కడే కొడుకు, ఒక్కతే కూతురు. కొడుకు విశాఖపట్నంలో మెడిసిన్ చదువుతున్నాడు. అతనికి పిల్లనిస్తామంటూ మంచి సంబంధ మొకటి వచ్చింది పదవేల కట్నమిస్తామని, ప్రాక్టీస్ పెట్టుకోటానికి అన్ని సదుపాయాల్నీ కలుగజేస్తామని పిల్ల తండ్రి అన్నాడు. కొడుకు పెళ్ళిచేసి మిగిలిన కట్నం డబ్బుతో కూతురి పెళ్ళిచేయాలని అన్ని ఏర్పాటున్నా చేసుకున్నాడు రెడ్డి. పెళ్ళి పదిరోజులున్న దనంగా బస్సు ప్రమాదంలో కొడుకు చనిపోయాడు. రెడ్డి క్రుంగిపోయాడు. కొడుకుమీద పెట్టుకున్న ఆశలన్నీ అణగారిపోయాయి. కొడుకు చదువుకి చేసిన ఐదువేల అప్పూ, కూతురి పెళ్ళీ, సమస్యలై నిల్చున్నాయి. అనుకున్నప్రకారం కూతురి పెళ్ళి జరుగకపోతే, ఆ తర్వాత మరో సంబంధం కుదురుతుందో లేదో నన్నభయం పట్టుకుంది. దూరం ఆలోచించాడు రెడ్డి. నెలరోజుల వ్యవధిలో కూతురిపెళ్ళి స్థిరం చేశాడు. కొడుకు చదువుతున్నప్పుడు అప్పులిచ్చినవాళ్ళెవరూ ఈసారి అప్పు పెట్టమన్నారు. రవణమూర్తి మాత్రం అతని పరిస్థితికి జాలిపడి తనకి వీలున్నప్పుడు అప్పు తీర్చమని రెడ్డికి పదివేలూ యిచ్చిపంపేడు.

మరి యిప్పుడు అప్పు తీర్చమని నోటీసు పంపితే ఏమనుకుంటాడో, ఎలా తీరుస్తాడో. రవణమూర్తికి సంతోషం కలిగింది. ఈ దెబ్బతో రెడ్డి బాగా చిక్కుల్లో పడిపోతాడు. అందుకు కారణమైన తనని

బాగా తిట్టిపోస్తాడు. అప్పుడు వెలుగురూ ఇంతవరకూ తనను పొగిడినవాళ్ళే—తెగడటం ప్రారంభిస్తారు. ఓహ్ ... అదే తనకు కావలసింది... రమణమూర్తి కుర్చీలోనుంచి లేచాడు.

* * *

సాయంత్రం నాలుగయింది.

తూలుతూ గది బయటకొచ్చిన రమణమూర్తిని చూసి ఆశ్చర్యపోయింది రమణి. ఆమె గుండెలు వేగంగా కొట్టుకోడం మొదలెట్టాయి. ఉదయం నిద్రలేస్తూనే అతను మాట్లాడిన తీరు గుర్తుకొచ్చింది. ఆ తర్వాత గుమాస్తాపై కేకలెయ్యడం, డిస్మిస్ చేస్తానని బెదిరించడం తెలుసుకుంది. అవన్నీ అతని తత్వానికి విరుద్ధంగా కనుపించినా ఏదో చిరాకులో అలా ప్రవర్తించాడేమోనని సరిపెట్టుకుంది. కాని ఇప్పుడతను తాగినవాడిలా తూలుతూ కన్పించడంతో ఆమెలో భయం బాగా ఏర్పడింది. అతనిలో ఏదో మార్పు వస్తోంది. దాని కారణమేమిటో ఆమె గ్రహించలేకపోయింది.

రమణమూర్తి ఆగి రమణివైపు చూశాడు. అతను ఆమెకు దగ్గరగా వెళ్లి నిల్చున్నాడు. భయపడుతూనే అడిగింది రమణి.

'ఏమిటిలా వున్నారు ?'

'ఇకమీదట ఇలానే ఉంటాను.'

అతని మాటల్లో తొట్రుపాటు లేదు. మామూలుగానే మాట్లాడేడు. 'ఇపుడు నీవు చూసింది నటన మాత్రమే. ఇవాళ్టినుంచి నటన లేకుండా నిఖార్సయిన నిషాలో వుంటాను నిజం రమణీ.'

'ఏమిటండీ ఆ మాటలు. ఏమైంది మీకీవాళ. మీరెందుకిలా మారిపోతున్నారు?' ఆమె కళ్ళు సజలాలైనాయి. రమణి కనుకొలకుల్లో నీరు చూడటం అదే మొదలు అతనికి. రమణమూర్తికి నవ్వు వచ్చింది. పెద్దగా నవ్వేడు. విరగబడి నవ్వేడు. ఆ నవ్వులోనే పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ టెలిఫోన్ దగ్గరకుపోయి నంబరు డైల్ చేశాడు.

'ఎవరు మేనేజరా ? ఎస్ నేను రమణమూర్తిని మాట్లాడుతున్నాను. గణపతిని డిస్మిస్ చేయమని పొద్దున చెప్పేను గుర్తుందా ? చిత్తమేమిటయ్యా. మెమో యింకా రాలేదేం. ఏమిటీ ....ఏదో పొరపాటా ? ఏదో పొరపాటేమిటి నాన్సెన్సు. క్షమించడమా. నో. వెంటనే మెమో తయారు చేయించండి. ఊఁ.'

రమణమూర్తి కారు దగ్గరకు నడిచాడు.

కారు మహా వేగంగా పోతోంది రోడ్డు మీద నడిచేవాళ్ళు హడలిపోయి ప్రక్కకు తప్పుకుంటున్నారు. అంత వేగంగా వస్తున్న కారును చూసి బజారు బజారంతా నివ్వెరపోయింది.

అది ఫలాని రమణమూర్తిగారి కారని తెలిసిన జనం ముక్కుమీద వ్రేలు వేసుకున్నారు.

కారు బృందావన్ ముందు ఆగింది. రమణమూర్తి కారు దిగి లోపలకి నడిచేడు. రాబోయే ఆనందం అతనిలో అప్పుడే ప్రవేశించినట్లయింది. రమణమూర్తి సిగరెట్ వెలిగించుకుని సేరుగా చిట్టచివరి గదివైపు నడిచాడు. దానిపైన 'స్పెషల్' అని రాసివుంది. పెద్ద పెద్ద ఉద్యోగస్తులకి, బిజినెస్ మాగ్నెట్లకి, పర్మిట్ హోల్డర్సుకు మాత్రమె ఆ స్పెషల్ వర్తిస్తుందని అతనికి తెలుసు. ధైర్యంగా వెళ్లి కూర్చున్నాడు లోపల.

బేరర్ వచ్చి చేతులు కట్టుకు నిల్చున్నాడు.

ఆ ఊళ్లో ప్రొహిబిషన్ ఉంది. కాని కొంతమందికి మాత్రం బృందావన్‌లో మందు దొరుకుతుంది. తను మందు తాగుతూ కూర్చున్నప్పుడు వూళ్లో వాళ్లంతా చూస్తే బావుండు ననిపించింది రమణమూర్తికి. కానీ ఆ గదిలో తనొక్కడే వున్నాడు. పోనీ ఈ బేరరైనా తనీరోజ క్రొత్తగా మందు పుచ్చుకున్న సంగతి తన స్నేహితులతో చెప్తే బావుంటుంది. అలా అలా వూరంతా పాకిపోతుంది తను మందు పుచ్చుకున్నాడనే వార్త. బేరర్ వైపు చూస్తూ 'బాదం డ్రింక్' అన్నాడు రమణమూర్తి.


బేరర్ ఆశ్చర్యంగా చూసి వెళ్ళిపోయాడు.

సిగరెట్ క్రింద పడేసి కసిగా బూటు కాలుతో తొక్కేడు. తనమీద తనకే కోపం వచ్చింది రమణమూర్తికి. తను చేద్దామనుకున్నదేమిటి చివరకు చేసిందేమిటి? బేరర్ వచ్చేలోపలే విసురుగా లేచి బయటకు నడిచాడు రమణమూర్తి.

'కాఫీ తాగి వస్తున్నారా' ఎవడో పలకరించాడు.

అక్కడకి తను కేవలం కాఫీ తాగేవాడినని ఎగతాళి కాబోలు అనుకుని బాధపడ్డాడు రమణమూర్తి.

కారు ఆగటంతోనే నౌకరు పరుగెత్తుక వచ్చాడు. కారు తలుపుతీసి పట్టుకుని రెండోచేత్తో సలాం చేశాడు. రోజులా చిరునవ్వు నవ్వకుండా కనీసం చూడనైనా చూడకుండా లోపలకు వెళ్తున్న ప్రొప్రయిటరువైపు ఆశ్చర్యంగా చూశాడు నౌకరు.



కుర్చీలో కూర్చొని బెల్ నొక్కాడు రమణమూర్తి. మేనేజరు ఏదో ఫైలుతో వచ్చి నమస్కారంచేసి నిల్చున్నాడు.

'ఏమిటి సంగతి మాట్లాడకుండా అలా నిల్చుంటారేం'

మేనేజరు నీళ్ళు నమిలేడు. గొంతు సరి చేసికొని 'మనం స్టెనో కావాలని అడిగాం కదండి. ఎక్ఛేంజీ వాళ్ళు ఒక కాండిడేట్‌ను పంపేరు. మధ్యాహ్నం రెండింటినుంచి మీ కోసం ఎదురు చూస్తున్నాం.'

'నాకు ఫోన్ ఎందుకు చేయలేదు?'

'చిత్తం...గణపతి...'

'మధ్య ఆ గణపతెందుకు. అతన్ని డిస్మిస్ చేయమన్నానుగా. ఆర్డరు టైప్ చేశారా!'

'అవుతోందండి.'

'దట్సాల్‌రైట్. నే నడిగిందానికి జవాబు చెప్పేరుకాదేం.'

'మీ రేదో చిరాగ్గా ఉన్నారని చప్త ఒంట్లో బాగాలేదనుకున్నాం.'

'షటప్...డోన్టాక్ నాన్సెన్స్. ఆ కాండిడేట్‌ను పంపించండి.'

మేనేజరు వెళ్ళిపోయాడు. కొన్ని

మనిషి

క్షణాల్లో ఒక యువతి ఆ గదిలోకి వచ్చి రమణమూర్తికి నమస్కారంచేసి నిల్చుంది. రమణమూర్తి ఆమెను పరీక్షగా చూశాడు. ఆమె వయస్సు ఇరవై వుంటుంది. సింపుల్‌గానే అలంకరించుకొన్నా అందంగానే వుంది.

రమణమూర్తి ఏదో నిశ్చయించుకున్నాడు. 'మీ పేరు.'

చెప్పింది.

'ఏం చదువుకున్నారు?'

సర్టిఫికెట్లు చూపించింది. 'Previous Experience?'

లేదన్నట్లుగా తల ఊపింది.

'లేకపోతే మీ రిక్కడ అడ్జెస్టు కాలేరు.'

'నా శక్తికొద్దీ ప్రయత్నిస్తాను అడ్జెస్టు అవుతాననే నమ్మకం వుంది.'

రమణమూర్తి ఆలోచించాడు. 'అయితే డిక్టేషను తీసికోండి' కుర్చీలోంచి లేచాడు రమణమూర్తి.

ఆ అమ్మాయి పుస్తకం, పెన్నుతో రెడీగా కూర్చుంది.

రమణమూర్తి చెప్పుకుపోతున్నాడు. ఆమె రాస్తోంది

రమణమూర్తి చెప్పటం ఆపి ఆమెదగ్గరగా వచ్చి ఆమె భుజంపైన చేయివేసి 'రాశారా' అన్నాడు.

ఆమె తలూపింది.

'మీ కీ విషయం తెలుసా. ఉద్యోగంలో పైకి రావలసినవాళ్ళు ఆఫీసర్ని మంచి చేసుకుని మెప్పించాలి.'

ఆమె తలూపింది.

'ఇప్పుడు నీకు ఉద్యోగం రావాలన్నా నీవు నన్ను మెప్పించాలి.'

ఆమె తల దించుకుంది.

'దట్స్‌గుడ్' అతని ఎడంచేయి ఆమె నడుముకు చుట్టింది. అతని పెదాలు ఆమెను చుంబించబోయాయి. ఆమె కళ్ళు మూసుకుని వెనుకకు వాలిపోయింది.

రమణమూర్తి తన చేతిని లాక్కున్నాడు. కంగారుగా కళ్ళు తెరచి చూచిందామె,

రమణమూర్తి కళ్ళు చింతనిప్పుల్లా వున్నాయి. 'మీ రీ ఉద్యోగానికి తగరు. వెళ్ళిపోవచ్చు' అన్నాడు.

'ఎందుకని.'

'అవినీతికీ మా ఆఫీసు స్థానంకాదు.

అమె నవ్వింది. 'మీరు అవినీతిగా ప్రవర్తించరని నాకు తెలుసు. మీ ఆఫీసులో అవినీతి ఉండదనీ తెలుసు. అందుకే మీకు లొంగిపోయినట్లు నటించాను. మీ డిక్టేషను టైపు చేసి తీసికొస్తాను' అంటూ వెళ్ళిపోయింది.

మేనేజరు ఒక పేడ్‌ను తీసుకొని వచ్చాడు. రమణమూర్తికి చిరాకేసింది. ఆ పేడ్‌లోని కాగితాలన్నీ ఒకసారి చూసి కోపంగా బయటకు లాగి ముక్కలు ముక్కలుగా చించేశాడు.

'అయ్యో...మణిరెడ్డికి పంపే నోటీసు, గణపతి డిస్మిసల్ ఆర్డర్సు వున్నయ్ సార్ అందులో.'

మేనేజరు నొచ్చుకున్నాడు.

'నెవర్‌మైండ్. ముందా అమ్మాయికి అపాయింట్‌మెంట్ ఆర్డరివ్వండి, క్విక్.'

మేనేజరు పోయింతర్వాత రెండుచేతులతో తల పట్టుకుని 'నేను ఓడిపోయాను. నేను దానవుడిగా మారలేను. నేను మనిషిని' అని గొణుక్కొన్నాడు రమణమూర్తి... ●

మహీధరోక్తులు

మహీధర నళినీమోహన్‌రావు



దరిసెనంబు నీడు తిరుపతి వెంకన్న
కాసు చేతిలోన గానకున్న
దైవమంతవాడు ధనపిశాచికిలొచ్చు
హృదయవర్తి యీ మహీధరోక్తి

ఒకపారం విపరీతం

చా వు బా కా

లండన్‌లో ఎల్రక్ట్రో ఎకౌస్టికల్ లాబొరేటరీకి చెందిన ప్రొఫెసర్ గాల్వియాని అనే ఆయన ఒకరకం 'చావుబాకా'ను కనిపెట్టారట. 18 అడుగుల పొడవుకల యీ బాకాను బండిమీద పెట్టి వుంచుతారట. బాకా ఊదితే చుట్టుపక్కల అయిదు



మైళ్ళలో వున్నజనం ఆశబ్దానికి చచ్చిపోతారట అయితే, యిందులో హాస్యం ఏమిటంటే—బాకా ఊదిన వ్యక్తికూడ చనిపోతడట. మరి దెవరు, ఎలా ఊదుతారు? అదేసమస్య. ఈ ఒక్క లోటునూ సరిచేస్తే యీ 'బాకా' యుద్ధంలో ఒకరకమైన మారణాయుధంగా ఉపయోగించవచ్చునన్నారాయన.

భూకంపానికి భయపడి ఆత్మహత్య!

మార్సెలా (సిసిలీ)లో ఒక 41 ఏళ్ళావిడ మరోసారి భూకంపం వస్తుందేమో నన్న భయంతో నాలుగింతస్తుల మేడమీంచి దూకి, ఆత్మహత్య చేసుకున్నదట—అది భయమా లేక పిరికితనమా?

* * *

జూలై 1966లో జూలియో సిజర్ మెన్డెజ్ ప్రెసిడెంటు అయినవాటినుంచి నేటివరకు గౌతమెలా (సెంట్రల్ అమెరికా)లో పదమూడు వందల మందిని టెర్రరిస్టులు చంపేశారట. చంపడాలు మరీ శృతిమించాయని, మిలిటరీ హెడ్‌తో సహా అమెరికన్ అఫీషియల్స్ (సైన్యోద్యోగులు)ని ఐదుగురిని మళ్ళీ చంపారని, దానివల్ల ప్రెసిడెంట్ సీజర్‌మెన్డెజ్ ఆ రాష్ట్రంలో ''ఎమర్జెన్సీ''ని ప్రవేశపెట్టారని తెలుస్తోంది. దేశంలో ఏ మూలయినా, ఎక్కడ

ప్రేరేకాలు, ఘర్షణలూ, విస్ఫోటాలూ జరుగుతూ యున్నారు పెద్దలు. దేశాలు మారినా మనుష్యుల తత్వాలన్నీ ఒక మాదిరిగానే వుంటాయట. ఇండియాలోనే ఇల్లాంటివని మనం అనుకోనక్కరలేదన్నమాట.

బస్సు, రైలు ఢీ

ఒకే బోగీలో వెనక్కు నడుస్తున్న పాసింజరు బండి (ఎర్నాకులం) పొన్నూరుని లెవెల్ క్రాసింగ్ దాటబోతున్న బస్సును గుద్ది, 150 అడుగులు తోసుకుంటూ వెళ్ళిందట. బస్సులో వున్నవారు ప్రాణభీతితో చేసిన గోల వినతరం కాలేదట. అయితే ఓనలుగురు మాత్రమే చనిపోయారట— ఇది జనవరి 29 న జరిగినది.

* * *

డమ్‌డమ్ నుంచి యింటికి వస్తున్న శ్రీ ఘోష్ (కలకత్తా ముఖ్యమంత్రి) కారుమీద, మజుమ్‌దార్ కారుమీద తంత్రా అనే చోట ఎవరో(?) రాళ్ళు విసిరారట. తనకారుమీద రెండురాళ్ళుపడి, విండ్‌షీల్డ్‌కి దెబ్బతగిలిందనీ, మజుమ్‌దార్ కారుమీద రాయి పడిందనీ ఆయన (ఘోష్) అన్నారట!! ఇవి పద్దరాళ్ళుకాదు, విసిరిన రాళ్ళుకదా. ఎవరు? ఎందుకు విసిరారో 'ఆశాఖ' దర్యాప్తు ప్రారంభించి వుంటుంది.

విద్యార్థుల కత్తియుద్ధం

అలహాబాదు మదన మోహన మాలవ్యా హాస్టలులో జనవరి 5 వసేన ఓయిద్దరు కుర్రాళ్ళు కత్తులతో వీరోచితంగా పోట్లాడుకున్నారట. ఒక విద్యార్థి చనిపోయాడనీ, మరో విద్యార్థి పదకొండు గాయాలతో ఆసుపత్రిలో చేరాడనీ వార్త.. జానపద చిత్రాల మహిమా! అయ్యుండదేమో.



యవ్వన గుళికలు

కె. హెచ్ 3 అనే ఒకరకమైన నిద్రమందు వాడడం వల్ల చక్కని నిద్రపట్టి మంచి ఆరోగ్యంతో విపరీతమైన బలం వస్తుందనీ యువ్వి



''యవ్వనగుళికలు'' అని వెస్టుజర్మనీలో ఒకడక్టరు అన్నారు. ఈమందు 320 మంది పోలీసులమీద ప్రయోగించేస్తే, అందులో కొందరు, ''మేమప్పుడే కుర్రాళ్ళం అయిపోతున్నాం'' అని ఆశ్చర్యాన్ని ప్రకటించారట ఈమందు దేశమంతా వ్యాపిస్తే ఏమవుతుంది? అమ్మో.. అంతా త్రిదశులై పోరూ!! పోతే.

అమ్మాయి అపహరణ

ఫిరోజ్‌పూరులో సిక్ కన్యా మహావిద్యాలయం కిటికీ తలుపు ఒకటి పగలగొట్టి దొంగతనానికి ప్రవేశించిన ఆగంతుకులు ఒక అమ్మాయిని ఎత్తుకుపోయి, ఆమెను చెరచి, ఆపక్క అపక్క ప్రాంతాల్లో వదిలి పారిపోయారట. శరీరం గగుర్పొడిచే అనాగరిక కామోద్రేక చర్యలు యింకా దేశంలో ఎక్కువవుతున్నాయేగాని తగ్గటం లేదు. 'శిక్షలు సరిగా లేనపుడు నేరాలకు అంతుండదు'కదా. ఇంతకీ పోలీసులు ఈచర్య చేసిన వారికోసం గాలిస్తున్నారట. దొరికితే లాభం!?

* * *

బెంగుళూరు ''హిందీ వ్యతిరేక చర్య''లకు అగ్రస్థానం అయిపోయింది. ఈసందర్భంలో 550 మందిని అరెస్టు చేశారట. 60 బస్సులు సుమారు తగలవేయ బడ్డాయని అంచనా తేలింది. అంచనాలకు తేని, అంచనా జాబితాలకు ఎక్కని వస్తేత్తే...

రాఘవ, రామానందులు

రాఘవానంద స్వామి చాలా సంతోషంగా ఉన్నాడు. బాటసారులు కొందరు వచ్చి ఆయన శిష్యుడు రామానందుడు తన తీర్థయాత్రలు ముగించుకుని ఆనాడే వారణాశికి తిరిగి వచ్చేస్తాడనే వార్తని అందచేశారు ఆయనకి. రామానందుడు ఆశ్రమానికి రానే వచ్చాడు, నేరుగా గురువుని సమీపించి ఆయన పాదాలని శిరస్సుతో స్పృశించాడు. గురువుగారు సంతోషం పట్టలేక అతనిని తీసి కవుగలించుకొన్నాడు.

రాఘవానందుడి సంతోషానికి కారణం లేక పోలేదు. తనకేమో వయసు ముదురుతోంది. ఉత్తర భారతదేశంలో వైష్ణవశాఖ ఆధిపత్యం ఇంకెవరికయినా వప్పగించే సమయం వచ్చింది. దీనికి రామానందుడే సరయినవాడని ఆయన అభిప్రాయం.

రాఘవానందుడు రామానుజాచార్యుల పరంపరలో ఆయన తరువాత నాలుగవవాడు. దేశమంతా తిరుగుతూ వైష్ణవమత ప్రచారం చేసి చివరికి వారణాశిలో స్థిరపడిపోయాడు.

ఇక రామానందుడి సంగతి. అతను 1209లో ప్రయాగలో రామదత్తుడుగా ఒక కన్యాకుబ్జ బ్రాహ్మణ వంశంలో జన్మించాడు. 12వ ఏటికే విద్యాభ్యాసం పూర్తిచేసుకుని పండిత బిరుదు పొంది, ఇంకా పయి చదువుల కోసం వారణాశికి వెళ్లాడు. అక్కడ రాఘవానందస్వామి శిష్యుడుగా చేరాడు. ఆయన రామదత్తుడికి మంత్రోపదేశం చెయ్యటమే కాక అతని పేరుని రామానందుడుగా మార్చివేశాడు. యోగభ్యాసంలో కూడా ప్రావీణ్యత సంపాదించుకునేందు కావలసిన ఉపదేశం చేశాడు. గురువు అనుమతితో రామానందుడు అఖిలభారతదేశ తీర్థయాత్ర మీద వెళ్లాడు...

రాఘవానందుడికి పెద్ద శిష్యబృందం ఒకటి ఉండేది. రామానందుడికి లభించిన గౌరవం చూసి వారు అసూయపడ్డారు. రామానుజాచార్యుడు ఆదేశించిన నియమాలన్నిటినీ అనుసరించే శక్తి రామానందుడికి లేదన్నారు. దానికోసం అతను కొంతకఠిన శిక్షణ పొందాలన్నారు. వారికి కన్యాకుబ్జ బ్రాహ్మణ వంశం వ్యక్తి గురువు కావటం కూడా ఇష్టంలేదు. ఈ సంగతి రాఘవానందుడికి తెలియక పోలేదు! తన శిష్యబృందానికి నచ్చచెప్పపోయాడు. విఫలుడయ్యాడు. ఇక చేసేదిలేక రామానందుడితో 'నీ దారి నువ్వే చూసుకుంటే మంచి' దన్నాడు.

ఈ సంఘటన భారతదేశపు మత చరిత్రనే మార్చివేసిందనవచ్చు: రామానందుడు తన బోధన ప్రారంభించాడు. 'రామవత్' శాఖని స్థాపించాడు. దీనినే 'రామానంద' శాఖ అని కూడా అంటారు. ఈ శాఖ సిద్ధాంతాలకీ రామానుజాచార్యుడు సిద్ధాంతాలకీ పెద్ద వ్యత్యాసం లేదనవచ్చు కాని రామానుజుడు సంస్కృతంలో బ్రాహ్మణుల కోసం రాస్తే, కర్మకాండకి ప్రాముఖ్యత ఇస్తే; రామానందుడు అందరు మనుష్యులూ తన మతంలో చేరవచ్చునన్నాడు ముందు పన్నెండు మంది శిష్యులని పోగుచేసుకున్నాడు వీరిలో కబీర్ అనే మహమ్మదీయుడు, రాయిదాస్ అనే చర్మకారుడు, సేనా అనే మంగలి, ఇద్దరు స్త్రీలు ఉన్నారు. సంపూర్ణమయిన భక్తి, (అంటే భగవంతుడి మీద ప్రేమలో మునిగిపోవటం); భక్తుల భ్రాతృత్వం ఇవి రెండూ రామానందుడి బోధనల మూల సిద్ధాంతాలు. రామానందుడి శిష్యుడు కబీర్ ఈ సిద్ధాంతాలని తులసీదాస్‌కి అందచేశాడు. అవి ఆయన ద్వారా సర్వలోక ప్రసిద్ధమయి పోయాయి...

కుల వ్యత్యాసాలని వదులుకుని పంక్తి భోజనం చెయ్యటం ఎందరికో నేర్పాడు రామానందుడు తన మత ప్రచారం వల్ల. ఆడవారిని కూడా మగవారితో సమానంగా చూశాడు ఆయన. ముఖ్యంగా రామానందుడూ, కబీర్ వీరి బోధనలవల్లనే హిందీ ప్రాంతీయ భాషలలో ఒకటి 'సాహిత్యం స్థాయి'ని అందుకొన్నది.

రామానందుడు తన 111వ ఏట మరణించాడని అంటారు.

—ఎస్

లో పోలీసువారి కాల్పులవల్ల ఇద్దరు చనిపోయి, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారట. ఈసంఘర్షణలో 40 మంది పోలీసులూ గాయపడ్డారట వారూ మనుష్యులేగా!

* * *

'సీజన్ టికెట్టు చూపు' అని అడిగినందుకు ఇంటర్మీడియట్ కాలేజి (మహేంద్రంలో) ప్రాంతంలో జనవరి 5 న ఒక విద్యార్థి కండక్టరును కొట్టాడట. ఆ విద్యార్థి మీద చర్యతీసుకోవాలని బస్సులవారు ఓమూడుగంటలు సమ్మె చేశారు. బస్సులు తీసేసి సమ్మె చేశారు. [illegible]

ఒకవారం విపరీతం

మీద బస్సులు తిరిగి నడక ప్రారంభించాయి.

దొంగల వేటకి కొత్త పద్ధతి

కారుదొంగలను, జేబుదొంగలను పట్టుకోడానికి లండన్ పోలీసుశాఖ కొత్త పద్ధతిని కనిపెట్టింది. జనసమ్మర్దమైన చోట్ల రహస్యంగా [illegible] కెమెరాలు అమర్చి [illegible] కళ్ళారా చూసి, ఆనక పట్టుకుంటున్నారట. దీనివల్లో ముప్ఫయిమంది దొరికారట. అయితే ఇది ఖర్చుతో కూడిన వ్యాపారం కాదూ. అయితే ఏం? డబ్బున్న దేశంకదా!

* * *

దొంగవాళ్లలో మహాదొంతులు ముప్పావు ఇంట్లో పని మనుష్యులే చేస్తున్నారనీ, కనుక పని మనుషుల పేర్లను, వివరాలను దగ్గర పోలీసు స్టేషనులో రిజిస్టరు చేసుకోవడం మంచిదని ఢిల్లీ పోలీసు హెచ్చరించిరట. ఎవరికి? ఢిల్లీ కాపులకు.

—[illegible]



'తిక్కశంకరయ్య'లో రామారావు, కృష్ణకుమారి.

సినిమా

"చిక్కడు–దొరకడు" చిత్రాన్ని నిర్మించిన లక్ష్మీనారాయణ ఫిలింస్ "కదలడు–మెదలడు" చిత్రాన్ని నిర్మిస్తారు. శ్రీ టి. వి. రాజు సంగీత సారథిగా వ్యవహరిస్తారు. ఈ సంస్థనుండి ఒకేసారి రెండు చిత్రాలు రాగలవేమో! "చిక్కడు–దొరకడు" విజయానికి ముఖ్యకారణం జయలలిత గ్లామరే నని ప్రేక్షకులు పదే పదే చిత్రాన్ని చూచి కనకవర్షాన్ని కురిపించారు.

* * *

ప్రముఖ నేపథ్యగాయకులయిన శ్రీనివాస్, జానకి డిసెంబరు 30 తేదీన ఒక కళాశాల భవన నిధి సహాయార్థం కొచిన్‌లో మూడు గంటలసేపు సినిమా సంగీత కచ్చేరీ చేసి పదివేల ప్రజల హర్షధ్వానాలను అందుకున్నారు. ప్రతి మంచి కార్యానికి యీ తెలుగు గాయకులు ఇతోధికంగా సహాయపడుతున్నారు.

* * *

"సుడిగుండాలు" చిత్రాన్ని పూర్తిచేసిన ఆదుర్తి, అక్కినేనిగార్లు తమ రెండవ చిత్రానికి కావలసిన కథను యెన్నుకుని సంభాషణలను వ్రాయిస్తున్నారు. చక్రవర్తి సంస్థద్వారా సామాజిక వికాసానికి కావలసిన కథలను యెన్నుకుంటాము అని యిటీవల ఆదుర్తిని కలిసినప్పుడు చెప్పారు.

* * *

గౌరి ఆర్ట్సు పిక్చర్స్ 'సర్కార్ ఎక్స్‌ప్రెస్' చిత్రాన్ని నిర్మించడం మీకు తెలుసుగా! కానీ దాని షూటింగు యిటీవల కుంటుపడింది. దీనికి కారణం శ్రీ ఎస్. భావనారాయణకుమార్తె అకాల మరణమే. శ్రీ ఎస్. భావనారాయణ పడుతున్న బాధ, చెందుతున్న మనోవ్యథను చూస్తే మన మనస్సే కరిగిపోతుంది. ఇంతటి దుఃఖాన్ని యెలాగో దిగమ్రింగుకొని 'సర్కార్ ఎక్స్‌ప్రెస్' షూటింగును ఫిబ్రవరి 1 నుండి మరలా ప్రారంభించారు.

తెనాలి, భీమవరం ప్రాంతాల్లో 'సర్కార్ ఎక్స్‌ప్రెస్' ఔట్‌డోర్ దృశ్యాలు చిత్రీకరించబడ్డాయి. ఇందులో కృష్ణ, విజయనిర్మల, రాజ్‌బాబు, విజయలలిత గాక గుమ్మడి పాల్గొంటారు. శ్రీ ఎం. కృష్ణన్ నాయర్ డైరెక్టు చేస్తున్నారు.

* * *

శ్రీ ఛాయచిత్ర 'దేవకన్య' షూటింగు వాసూ స్టుడియోలో జరుగుతూవుందని తెలిసి అక్కడికి వెళ్ళాను. సెట్టులో వికృతాకారంలో కాంతారావు, మునికన్యగా కాంచన నట్టడివిలో వుండడం చూచి దర్శకులు హేమాంబధరరావును 'ఏమిటీ కాంతారావుకు యీ పరిస్థితి యేర్పడింది' అని ప్రశ్నించాను. దీనికి దర్శకులు యిచ్చిన వివరమిది:

'కాంతారావు, కాంచన ప్రేమించుకుంటారు. కానీ కాంచనను రాజపాలి బలాత్కరించ పూనుకుంటాడు. ఆమె అక్కడినుండి పారిపోయి నిగ్రహానందస్వామి సన్నిధికి చేరుకుంటుంది. కామవాంఛ పూరితుడయిన ఆ దుష్టముని కాంచనను పొందాలనుకుంటాడు. ఆమె తిరస్కరిస్తుంది. ఆ ముని వేషం ధరించిన త్యాగరాజు కాంచనను యిలా శపిస్తాడు. 'నేను పొందని నీ అందాన్ని యెవరు తాకినా, అతడు వికృత స్వరూపుడవుతాడు' దీని పర్యవసానమే కాంతారావుకు యీ రూపం వచ్చిందండీ' అన్నారు, దర్శకులు. ఇప్పటికి 13 రీళ్ళు తయారయినట్లు నిర్మాత శ్రీ రామరాజు వ్యక్తపర్చారు. సంగీతాన్ని శ్రీ టి. వి. రాజు సమర్పిస్తున్నారు.

* * *

తమిళంలో యిప్పుడు విజయవంతంగా ప్రదర్శింపబడుతున్న 'అన్రుకండ ముగం' చిత్రాన్ని వెంకటసత్యనారాయణ పిక్చర్స్ తెలుగులో నిర్మిస్తున్నారు. శ్రీ టి. వి. రాజు సంగీత దర్శకత్వంలో 'విజయా గార్డెన్స్'లో పాటల రికార్డింగ్ జరుగుతూవుంది. శ్రీ రవిచందర్, నాగేష్, జయలలిత, అశోకన్ నటించిన యీ చిత్రంలో ప్రేక్షకులు ఆశించే ఫైటింగులు, రొమాన్స్, సస్పెన్సు అన్నీ వున్నాయి. ఈ చిత్రాన్ని శ్రీ ఎస్. వి. కృష్ణారావు నిర్మిస్తున్నారు.

* * *

మంజులా సినీ సిండికేట్ 'నిలువు దోపిడి' మొన్న రష్ చూడడం తటస్థించింది. చిత్రం మొదటి 'ఫ్రేం' నుండి క్లయిమాక్స్ వరకు సాఫీగా, హుషారుగా, సాగిపోయింది. ఈ చిత్రం జనవరి 25వ ఉదయం ఆటతో ప్రారంభమైంది.

* * *

చిన్ని బ్రదర్స్ ఫిబ్రవరిలో 'కుంకుమ భరిణె' అనే సాంఘిక చిత్రాన్ని శ్రీ వేదాంతం రాఘవయ్య దర్శకత్వంలో ప్రారంభించదల్చినట్లు యిటీవల 'అప్సరా' చిత్రం చూడడానికి వచ్చిన శ్రీమతి అంజలీదేవి వ్యక్తపర్చారు. జూనియర్ సముద్రాల సంభాషణలు వ్రాశారు. శ్రీ ఆదినారాయణరావు సంగీతాన్ని విన్పిస్తారు. ముఖ్యపాత్రలను అంజలీదేవి, శోభన్‌బాబు, పద్మనాభం, విజయలలిత పోషిస్తారు. నాయికగా రాజశ్రీ వుంటుంది.

* * *

జనరంజని 'అప్సరా'ను తెలుగులో నిర్మిస్తారు. శ్రీ తాతినేని రామారావు దర్శకత్వం నిర్వహించే యీ చిత్రాన్ని శ్రీ సుబ్బయ్యచౌదరి, చలపతిరావులు నిర్మిస్తున్నారు. జమున, అంజలీదేవి, గుమ్మడి, హరనాథ్, ప్రభాకరరెడ్డి ముఖ్యపాత్రల్ని పోషిస్తారు. శ్రీ చలపతిరావు సంగీతాన్ని విన్పిస్తారు.


'పద్మశ్రీ' బిరుదు నందుకున్న నటద్వయం

25 సంవత్సరాలుగ ఆంధ్ర చిత్రరంగంలో దేదీప్యమానంగా ప్రకాశించే మన వెండి తెర కథానాయకులయిన శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, శ్రీ ఎన్. టి. రామారావులకు భారతప్రభుత్వం 'రిపబ్లిక్‌డే' మహోత్సవ దినాన 'పద్మశ్రీ' బిరుదాన్నిచ్చి సత్కరించింది. ఈ యిద్దరూ యీ బిరుదానికి అన్ని విధాలా అర్హులు.

శ్రీ అక్కినేని యెక్కువ విద్యాభ్యాసం చెయ్యకపోయినా, స్వయం శక్తితో, కృషితో అన్ని భాషలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. 'నటన'లో 'ఓవర్' అనేది కన్పడకుండా యెంతటి బరువయిన పాత్రనయినా సునాయాసంగా నటించే ప్రతిభ గలవారు. మద్రాసునుండి హైద్రాబాదుకు తరలివెళ్లి, భాగ్యనగరంలో ఫిలింపరిశ్రమ అభివృద్ధి చెందేందుకు అవిరళ కృషిచేసారు. ఎన్నో విద్యాసంస్థలకు విరాళాలిచ్చివున్నారు. భారతప్రభుత్వం తరఫున అమెరికాకు వెళ్లి వచ్చిన కళాకారుడు. ఇంతటి ఔన్నత్యంగల నటుడికి 'పద్మశ్రీ' యివ్వడం హర్షణీయమే.

ఎన్. టి. రామారావు ప్రపంచంలో యే నటుడు చెయ్యని కార్యాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నారు. ఇతడు నటించని పాత్రంటూ లేదు. ఒకే చిత్రంలో నాయక, ప్రతినాయక భూమికలను ప్రతిభావంతంగా పోషించిన ధీమంతుడు. రాయలసీమ క్షామ నిధికి, విజయవాడ అగ్నిబాధితులకు, జాతీయ రక్షణనిధికి తన ట్రూపుతో వూరూర తిరిగి కొన్ని లక్షలు ప్రభుత్వానికి ప్రోగు చేసియిచ్చిన వుత్తముడు. ఇప్పుడు హైద్రాబాదులో సుందరమయిన ఎస్టేటును బ్రహ్మాండమయిన స్టుడియోను కడుతున్నారు. ఇన్ని యోగ్యతలుగల్గిన ఎన్. టి. ఆర్. కు యీ గౌరవం సమంజసమే.

'పద్మశ్రీ' యిద్దరికీ యివ్వడానికి కారణం లేకపోలేదు. గత ఆరుసంవత్సరాలుగ యీ నాయకుల మధ్య యేర్పడిన తగాదా త్వరలో సమసిపోయి ఒకే కుటుంబంగా ఉండాలని ఆకాంక్షిస్తూ మన ప్రభుత్వం యిద్దర్ని ఒకే సారి సత్కరించింది.





పద్మశ్రీ బిరుదు నందుకున్న తెలుగుతెర నాయకులు

మధుమతి క్లబ్ డాన్స్

ప్రముఖ హింది నర్తకి మధుమతి పాప కోసం చిత్రంలో క్లబ్ డ్యాన్సు చేస్తున్నట్లు విని, వాహిని మొదటి ఫ్లోర్‌లోకి వెళ్లాను. లోపల అడుగు పెట్టగానే కెమెరామన్ వెంకటరత్నం 'డోన్‌ట్ బెన్‌డ్‌సోమచ్' అన్నాడు మధుమతితో. ఎస్, టేక్ అన్నాడు నృత్యదర్శకుడు కె. ఎస్, రెడ్డి. ఎస్. రన్నింగ్ అనడంతో పాట ప్రారంభమైంది.

'నన్నే, నన్నే, చూడూ
వున్నాను పైజోడూ,
క్రై వేవానూ
నిన్నే దోచేనూ'

అన్న నారాయణరెడ్డి పాటను ఎల్. ఆర్. ఈశ్వరి కమ్మగా పాడింది. పాటకు తగ్గట్టు మధుమతి తన శరీరపు వంపుసొంపులను పయ్యారంగా తిప్పింది. ఈ సన్నివేశం 'పాప కోసం' చిత్రంలో మీరు చూస్తారు. ముగ్గురు దొంగల్లో మూడవవాడు పోలీసులనుండి తప్పించుకొని పరుగెత్తుతూ వచ్చి యీ 'క్లబ్బు'లోకి దూరుతాడు.



'నిలువు దోపిడీ'లో జయలలిత.

ఈ చిత్రాన్ని ఫిబ్రవరి నెలాఖరుకు విడుదల చెయ్యదల్చినట్లు రామానాయుడు వెల్లడించారు. శ్రీ శేషగిరిరావు డైరెక్టు చేసే మొదటి చిత్రం యిదే.

* * *

శ్రీ రంగారావు, రాజనాల కాంబినేషన్‌లో పిక్చర్లు రావడం అరుదయిన విషయం. కానీ, యిప్పుడు శ్రీ ఎస్ వి. ఆర్. నిర్మించే చిత్రంలో విలన్ పాత్రకు రాజనాలను ఎన్నుకొనడం విచిత్రంగా వుంది కదూ!



'బ్రహ్మచారి'లో రమాప్రభ.

క్యారెక్టరు నటులేగాక మంచి దర్శకుడిగా మొదటి చిత్రంలోనే పేరు తెచ్చుకున్న శ్రీ రంగారావే రెండవ చిత్రమయిన 'బాంధవ్యాలు'ను డైరెక్టు చేస్తారు. తమిళంలో విడుదలయిన 'కన్ కండ దైవమ్'లో ధరించిన భూమికనే తెలుగులో కూడ ధరిస్తున్నట్లు వ్యక్తపర్చారు. శ్రీమతి సావిత్రి, పద్మనాభం, ధూళిపాళ ముఖ్య తారాగణం. చిత్రం యొక్క షూటింగు ఫిబ్రవరిలో ప్రారంభమౌతుంది.

నవరసాలు నిండిన పాత్ర

రవీంద్ర కృష్ణమూర్తి నిర్మిస్తున్న సాంఘిక చిత్రంలో శ్రీ అక్కినేని ధరించే



'లక్ష్మీనివాసం'లో వాణిశ్రీ, కృష్ణ.

పాత్ర నవరసాలతో నిండినదని ఆ రసాలను మన మనస్సుల్లో నిలిచిపోయేవిధంగా అక్కినేని నటిస్తున్నట్లు, దర్శకులు శ్రీ సి. ఎస్. రావ్ ఒక్క నిమిషం కూడ వృథా చెయ్యకుండా షూటింగును జరుపుతున్నట్లు చెప్పారు. ఇందులో నాగేశ్వరరావుకు ప్రేయసిగా భారతి, చెల్లెలిగా విజయనిర్మల, బావమరిదిగా కాంతారావు నటిస్తున్నారు. శ్రీ చలపతిరావు ఆరు పాటలకు స్వరకల్పన చేసారు. ఇప్పటికి 8 రీళ్ల చిత్రం తయారైంది.

* * *

సూర్యకాంతం యింట్లో లేని తెరిసిన ఫ్లాస్కు పండుగరోజు కదా అని ఒడవసిండా



'రణభేరి'లో గీతాంజలి, లక్ష్మి.

శాకా తాచి, తన అన్నయ్య సత్యనారాయణను, వదిన పుష్పకుమారిని, తాగమంటాడు. వారిద్దరూ —'నా కెందుకు'రా అంటే, నా కెందుకు అని తాగమంటారు. అంతలో సిసింద్రీ రమాప్రభ వచ్చి ఆ గిన్నెలో కాఫీనంతా గుటగుటా మింగేస్తుంది. ఈ రసవంతమయిన సన్నివేశాన్ని కల్పనాచిత్ర నిర్మించే 'అత్తగారు కొత్తకోడలు' చిత్రానికి గాను, శ్రీ అక్కినేని సంజీవరావు సహజంగా చిత్రించారు. మొదటి షెడ్యూలులో పాతిక



'బ్రహ్మచారి'లో రమాప్రభ, జయలలిత.



'సతీ అరుంధతి'లో గుమ్మడి, గీతాంజలి.

పిక్చర్ అయిపోయింది. భీమవరంలో ఔట్ డోర్ దృశ్యాలను చిత్రీకరించనున్నట్లు నిర్మాత శ్రీ బాబూరావు వెల్లడించారు.

*　　*　　*

'సత్యమేజయం' నిర్మాత టి. సి. సుబ్బన్న అంతా కొత్త తారలతో 'జన్మభూమి' అనెడి వుద్యల సాంఘిక చిత్రాన్ని ఏప్రిల్‌లో ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ కథను

సినిమా

గిడుతూరి సూర్యం వ్రాసారు. ఆయనే సంభాషణలు, దర్శకత్వం నిర్వహిస్తారు. శ్రీ కోదండపాణిచేత ఫిబ్రవరిలో పాటల రికార్డింగ్ జరిపించదల్చుకున్నట్లు సుబ్బన్న వెల్లడించారు.

సినిమా డైరీ

- ప్రముఖ సినిమాతారలయిన నాగేశ్వరరావు, రామారావు, సునీల్‌దత్, వైజయంతిమాలలకు యీ సంవత్సరం "పద్మశ్రీ" బిరుదును భారత ప్రభుత్వం యిచ్చి సత్కరించింది.
- ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ నిర్మించిన "బ్రహ్మచారి" ఫిబ్రవరి 2 న విడుదలయింది.
- పి. ఎస్. ఆర్. పిక్చర్స్ "రణభేరి" ఫిబ్రవరి 9 న తేదీన విడుదలవుతుంది.
- సినిమాతారలలోకెల్లా ఎక్కువ ఆదాయపు పన్ను కట్టేనటుడు రాజకపూర్.
- ప్రముఖ విలన్ శ్రీ రాజనాల యిటీవలనే 25 వేల రూపాయలు విలువ చేసే నల్ల రంగు షెవర్‌లెట్ కారును కొన్నారు.
- "పద్మశ్రీ" ఎన్. టి. రామారావుకు స్థానిక ఉడ్‌ల్యాండ్స్ హోటలులో ఫిబ్రవరి 1 న ఘనమయిన సన్మానం, విందు జరిగింది. పరిశ్రమలోని పెద్దలందరూ పాల్గొన్నారు.
- "పద్మశ్రీ" బిరుదాన్ని ప్రముఖ దర్శక, నిర్మాత శ్రీ వి. శాంతారాం స్వీకరించడానికి నిరాకరించారు.
- కొంతకాలంవరకు తమిళ కథలను కొనడం మానుకున్నట్లు బొంబాయి నిర్మాతలు నిర్ణయించారు.
- బొంబాయిలో తమిళ చిత్రాల ప్రదర్శన రద్దుచేయబడింది.
- శ్రీ ఆదుర్తి దర్శకత్వంలో తయారయ్యే "మన్‌-కే మీత్" చిత్రంలో మధుమతి వాల్క నివిషాలు నృత్యాన్ని చేసింది.
- విజయా— సురేష్ కంబైన్స్ "పాపకోసం" చిత్రాన్ని తమిళంలో నిర్మిస్తారు.
- "వార్ అండ్ పీస్" చిత్రంలో నటించిన లుడ్‌మిల్లా సవేత్‌యీవా రాజకపూర్ నిర్మిస్తున్న "జోకర్" చిత్రంలో సర్కస్ నాయికగా నటిస్తుంది.
- ఎ. వి. ఎం. నిర్మించిన "దో కళ్యాన్" జనవరి 2 న సెన్సారు అయింది.
- జి. పి. సిప్పీ— ఎస్. ఎస్. వాసన్ నిర్మిస్తున్న రంగుల చిత్రంలో నాయకీ, నాయకులుగా వహీదారెహ్మాన్, రాజేంద్రకుమార్ నటిస్తున్నారు.

సినిమా పరిశ్రమకే అంకితం

శ్రీ సుబ్బన్న ప్రొద్దుటూరునివాసి మంచి గుణ, గణాలు గలవారు. డబ్బు, హోదా గలవాడు. ఉన్న డబ్బును సవ్యంగా ఖర్చు పెట్టగలిగితే, మన పరిశ్రమకు మరొక మంచి నిర్మాత దొరుకుతాడు. రెండు చిత్రాలను నిర్మించినా, చేతికి ఒక పైసా ఆదాయం రాలేదు. ఇప్పుడు డిస్ట్రిబ్యూషన్ సంస్థను కూడ ప్రారంభించాడు. మున్ముందయినా జాగ్రత్తగా ఖర్చుపెట్టి మంచి చిత్రాలను నిర్మించగలరని ఆశిస్తున్నాం: ఇప్పుడు రయాన్ వ్యాపారాన్ని పూర్తిగ మానుకుని, తన దృష్టిని కేవలం సినిమా పరిశ్రమకే అంకితం చేస్తున్నట్లు. యెలాగయినా యిక్కడే అభివృద్ధిలోకి రావాలనే నమ్మకం తనకున్నట్లు వ్యక్తపర్చడంలోనే అతని పట్టుదల అర్థమవుతుంది.

*　　*　　*

కృష్ణకుమారి వేకువజామునలేచి వాకిట ముందర ముగ్గువేస్తూ, తన నిత్యజీవితం సుఖసంతోషాలతో నిండివుండాలంటూ ఒక తియ్యటి పాటను పాడుతూ, ఉదయం జరగవలసిన కార్యక్రమాన్ని చకచకా చేసుకుపోతుంది.


'తొలి కోడికూసింది—తెలతెల
వారింది!
వెలుగులో జగమంతా జిగేలు
లాడింది! దూరాల ఆకాశ
తీరాల బంగారు హారాలు
వేసేనూ కిరణాలు!

యీ పాటను నారాయణరెడ్డి వ్రాయగా సుశీల, రాజు సంగీతదర్శకత్వంలో కృష్ణకుమారికి 'తిక్కశంకరయ్య' చిత్రంలో పాడుతుంది. శ్రీ యోగానంద్ డైరెక్టుచేసే యీ చిత్రం మార్చి మొదటి వారంలో విడుదలవుతుందని నిర్మాత డి. వి. ఎస్. రాజు చెప్పారు.

ఇద్దరు కథానాయకులు

నటుడు అయిన రావికొండలరావు యిప్పుడు సంభాషణ కర్త కూడ అయ్యాడు. జనరంజని నిర్మించే సాంఘికచిత్రానికి డైలాగులను వ్రాయవల్సిందిగా నిర్మాతల్లో ఒకరయిన చలపతిరావు కోరారు.

*　　*　　*


పాలకన్న తీయనిది - మంచుకన్న తెల్లనిది - ఆమె మనసు.
ప్రతికన్నె - ప్రతి ఇల్లాలు - ఆమెలో తన ప్రతిబింబాన్ని చూసుకోగలదు!
నిగ్గు తేరిన స్త్రీత్వానికి నిర్వచనమే ఈ చిత్రం!
గౌరి ప్రొడక్షన్స్ సమర్పించు
పాలమనసులు
నిర్వహణ: S. భావనారాయణ, దర్శకత్వం: S.S.R. శర్మ
మాటలు: పాలగుమ్మి పద్మరాజు పాటలు: C. నారాయణరెడ్డి - ఆత్రేయ
సంగీతం: సత్యం ఫోటోగ్రఫీ: R.N.K. ప్రసాద్ నృత్యం: A.K. చోప్రా
రాజశ్రీ రిలీజ్
MOULIS

సినిమా

మాధవి పిక్చర్స్ నాగేశ్వరరావును నాయకుడిగా పెట్టి నిర్మించే సాంఘిక చిత్రానికి శ్రీ కె. ఎస్. ప్రకాశరావు దర్శకులు. ఆచార్య ఆత్రేయ రచన సాగిస్తున్నారు. షూటింగు హైద్రాబాదులో జరుగుతుంది. డెకాయిట్ల సబ్జెక్టు యిది. 'జిస్‌దేశ్‌మే గంగాబహతీహై' లాగ వుండగలదని నిర్మాత ప్రసాద్ వెల్లడించారు. ఈ చిత్రంలో యిద్దరు కథానాయికలు వుండగలరని, మాడరన్ గర్ల్‌గా జయలలిత, డెకాయిట్ గర్ల్‌గా వాణిశ్రీ వుండొచ్చునని కూడ చెప్పారు. మిగతా పాత్రలను రంగారావు, గుమ్మడి, కాంతారావు, రాజనాల ధరించడానికి యేర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

* * *

హరనాథ్ దురదృష్టవశాత్తు కొండ మీదనుండిపడి కాలు విరగగొట్టుకుంటాడు. ఓడమీద విశ్రాంతి తీసుకుంటూవుంటాడు. ఒకరోజు— జమున తమ్ముడు గిరి హరనాథ్ దగ్గరికి వస్తాడు. ఆ పాపను చూడగానే హరనాథ్‌కు ముద్దు పెట్టుకోవాలనిపిస్తుంది. ఆ చిన్నాడ్ని ప్రేమగా పిలుస్తాడు. ఆ పసివాడు మొదట్లో 'రాను' అంటాడు కొంతసేపటికి పరిగెత్తుతూవచ్చి హరనాథ్ ఒడిలో వాలిపోతాడు. ఈ దృశ్యాన్ని వంటింట్లో వున్న కిటికీద్వారా జమున చూస్తుంది. ఒక ప్లేటు టిఫిన్ తీసుకుని హరనాథ్ దగ్గరికి వస్తుంది.

జమున 'మీరు గిరిని ముద్దు పెట్టుకున్నారని, చూడకపోయినా నా కర్థమైంది.

మీకు తెలుసా?

శ్రీ నాగేశ్వరరావు ఉదయం మజ్జిగ మాత్రమే తీసుకుంటారు.

శ్రీ ఎన్. టి. రామారావు వేకువ జామున నిద్ర లేవగానే టీ, బిస్కట్లు సేవిస్తారు.

శ్రీ జగ్గయ్య తీరిక దొరికినప్పుడల్లా ఇంగ్లీషునవలలు చదువుతారు.

శ్రీమతి సావిత్రి గణేష్ ప్రతిరోజు తన స్వగృహంలో వుండే తోటలో ఒక అరగంట షికారు చేస్తారు.

శ్రీమతి జమున ప్రతినెలా వెంకటేశ్వరస్వామిని దర్శిస్తారు.

కుమారి కాంచన చిత్రీకరణలో నడుమ కాస్త టీ తీసుకుంటారు.

ప్రముఖ హాస్యనటుడు నాగేష్ యెప్పుడూ సిగిరెట్లు కాలుస్తూ వుంటారు

శ్రీమతి జయంతికి గోధుమలంటే చాలా యిష్టం.

శ్రీమతి విజయనిర్మలకు తమాషా కబుర్లంటే మహాయిష్టం.

శ్రీ పి. బి. శ్రీనివాస్‌కు జోక్స్ వినరడమంటే మంచినీళ్ళప్రాయం.

కుమారి రమాప్రభకు యెప్పుడూ యేదో ఒకటి నములుతూ వుండడం పరిపాటి.

శ్రీ ఎం. జి. రామచంద్రన్ ధూమపానం నిత్యజీవితంలో గాని, సినీ జీవితంలో గానీ చెయ్యరు.

చప్పుడు వంటింట్లోకి విన్పడింది. టిఫిన్ తీసుకోండి.'

హరనాథ్: అక్కర్లేదు.

జమున: మనసులో ఎంత కోపమున్నా శరీరాన్ని బాధపెట్టడం న్యాయంకాదు. రామ్మా, గిరీ! వెళ్దాం.

హరనాథ్ : గిరీ నా దగ్గరే వుంటాడు.

జమున: టిఫిన్ తీసుకోండి.

హరనాథ్ : అక్కర్లేదని చెప్పేనుగా!

ఈ సన్నివేశం గౌరి ప్రొడక్షన్ నిర్మిస్తున్న 'పాలమనసులు' చిత్రంలో మీరు చూడగలరు. ఈ చిత్రాన్ని శ్రీ వై. వి. రావ్, ఎస్. భావనారాయణ కుగాను



'అపాధ్యుడు'లో కృష్ణ, కె. ఆర్. విజయ.

నిర్మిస్తున్నారు. ముఖ్య పాత్రలను జమున, హరనాథ్, గుమ్మడి, చలం, పండరీబాయి, రావికొండలరావు ధరించారు. మాటలను పాలగుమ్మి పద్మరాజు, పాటలను సి. నా. రె., ఆత్రేయ రచించారు. శ్రీ బి. చలం చక్కటి సెట్లను వేసారు. శ్రీ ఎస్. ఎస్. ఆర్. శర్మ దర్శకత్వం నిర్వహించారు. ఫిబ్రవరిలో యీ చిత్రం విడుదలవుతుంది.

'ఇంత లాభాన్ని ఇస్తుందనుకోలేదు'

"పూలరంగడు" చిత్రాన్ని నిర్మించిన అన్నపూర్ణా పిక్చర్స్ తమ తదుపరి సాంఘిక చిత్రాన్ని ఆగస్టులో ప్రారంభించదల్చినట్లు, యీమధ్యలో సారధీ స్టుడియోకు ఒక చిత్రాన్ని నిర్మించి యిచ్చే బాధ్యతను స్వీకరించినట్లు శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు గతవారంలో మద్రాసులో చెప్పారు.

"పూలరంగడు" యింత లాభాల్ని యిస్తుందని అనుకోలేదు. ఇప్పటికి మా భాగానికి 10 లక్షలు వచ్చిందండీ అన్నారు


* * *

శ్రీ బి. విఠలాచార్య నిర్మించిన "అగ్గిదొర" తమిళ వర్షన్ తమిళదేశంలో చాలా బాగా ప్రదర్శింపబడింది. మద్రాసునగరంలో కూడ మూడు థియేటర్లలో నాలుగువారాల వరకు హౌస్‌ఫుల్ కలెక్షన్స్ వున్నట్లు అధికార పూర్వకంగా తెలిసింది. కాంతారావు నటించిన జానపద చిత్రానికి తమిళదేశంలో మంచి డిమాండ్ వుందని 'మాయామోహిరం' మరోసారి ఋజువు చేసింది.

కథలో కొంత మార్పు

జగపతి అధినేత శ్రీ వి. రాజేంద్ర ప్రసాద్ మార్చినుండి "అదృష్టవంతులు" చిత్రాన్ని శ్రీ వి. మధుసూదనరావు దర్శకత్వంలో హైదరాబాదు సారధి స్టుడియోలో ప్రారంభిస్తారు. జనవరిలోనే యీ చిత్రం సెట్సుకి వెళ్లాల్సింది. కానీ, కథలో కొంత మార్పు చెయ్యవలసివచ్చినందువల్ల యీ ఆలస్యం జరిగింది. ఈ చిత్రంగాక శ్రీ మల్లికార్జునరావుతో కలసి శ్రీ విఠలాచార్య దర్శకత్వంలో ఒక జానపదచిత్రాన్ని కూడ నిర్మించే ప్రయత్నాలు చేస్తున్నారు. చక్కటి యితివృత్తంగల కుటుంబ చిత్రాలను నిర్మించే ఉత్తమ నిర్మాణ సంస్థ జగపతి సంస్థ కాబట్టి యీ సారి కూడ మంచి కథనే యెదురు చూడవచ్చు.

—శ్రీనివాస్



'రణభేరి'లో వాణిశ్రీ, కాంతారావు, రాజశ్రీ.



పద్మశ్రీ బిరుదు నందుకున్న నర్తకి కుమారి యామినీ కృష్ణమూర్తి.

పుస్తకాలు

శ్రీమతి పవని నిర్మలప్రభావతి కథాసాహిత్యం:

మూడు సంపుటాలు: 1. అనాధ (12 కథలు 206 పేజీలు). 2. స్త్రీ (11 కథలు— 200 పేజీలు). 3. భగవాన్ — నేనేమీ కోరను) 8కథలు— 207 పేజీలు). మూడు సంపుటాల్లోను మొత్తం ముప్పయ్యొక్క కథ. క్రౌన్ సైజు. ఒక్కొక్క సంపుటి వెల నాలుగేసి రూపాయిలు. ప్రచురణ బృందావన్ పబ్లిషింగ్ హవుస్, మారిస్‌పేట, తెనాలి.

ఒకేకలంనుండి వెలువడిన కథల నన్నింటినీ ఒకే విధంగా మెచ్చుకోవడం సాధ్యం కాదు. ఫలానా కథలు బలేగా వున్నాయి, ఈకథలూ బాగానే వున్నాయి ఇవి ఒక మోస్తరు— అంటూ ఒకదానితో ఒకటి పోల్చి, తర— తమ భేదాలతో విభజించక తప్పదు ఈ౦టిరులో శ్రీమతి ప్రభావతి కథా సంపుటాలను అవలోకిద్దాం.

"నాయనా ప్రతి కన్నీటి బొట్టుకూ ఒక్కో అనాధను రక్షించ గలిగే శక్తి ఇవ్వు...., తల్లీ" అంటూ అనాధ బాలిక— సరోజను గురించి కన్నీటిబొట్లు రాల్చింది. , 'అనాధ'లో లలిత.

కథలో ఒక పాత్రచేతా, పాఠకులచేతా అశ్రువులు కురిపించటమే కాదు కథల సంపుటికి 'అనాధ' పేరు పెట్టి, ఆ 'అనాధను' అనాధ పసిపాపలకు అంకిత మిచ్చి, సంపూర్ణమయిన సానుభూతిని వెల్లడించారు, రచయిత్రి.

"స్త్రీ జీవితమే ఒక వింత. అనురాగమూ, త్యాగమూ, దుఃఖమూ, సహనమూ, అవమానమూ, స్వార్థమూ, పరార్థమూ— వీటన్నిటినీ సమిశ్రిత స్వరూపమే స్త్రీ"— అనే ప్రభోధమే పార్వతమ్మ సామగడ.— (స్త్రీ)

పార్వతి ఒక సామాన్య గృహిణి. ఐశ్వర వంతురాలైన సరోజ ఇంటికి వెళ్ళి రాగానే ఆమెలో గొప్ప మార్పు వచ్చేసింది. సరోజ సన్నాగం పారింది.

పార్వతి సంసారంలో తుఫాను.—

'కమల' కాగడా అయి వెలగ్గానే, తుఫాను వెలిసింది. నిజానిజాలు బయట పడ్డాయి. పార్వతి మళ్ళీ ఈలోకంలో పడింది. ఆశలూ, పేరాశలతో మిధ్యా భవనాలను నిర్మించుకున్న పార్వతి 'భగవాన్!— నేనేమీ కోరను. నాకీ స్వర్గం చాలు' నంటూ సంతృప్తి పడింది.— (భగవాన్ నేనేమీకోరను.)

ఈకథా సంపుటాలు మూడింటిలో రచయిత్రుల కథలు మూడు— అనామిక, కలిసిరాని కవిత, అభాసురాలు. రాజేశ్వరిలోని ప్రజ్ఞను అన్న తన సొంతం చేసుకుంటే, రాధలోని కవితను ఆమె భర్త చంపివేస్తాడు. పోతే— ఇక గాలిలో మేడకథ 'అభాసురాలు'.

సినీ తారలకథలు: తమ్ముడూ— ప్రణ(ళ)యాంబోధి, తెరవెనుక, అభిమాన సినీతార, అమ్మా!— నువ్వు నాకొద్దు. కథపేరు కాస్త తికమకగా వున్నా, ఇందులో 'తమ్ముడూ— ప్రణళయాంబోధి' చక్కగా వుంది. శేఖరానికు తార నేర్పిన గుణపాఠం ఎంతయినా గొప్పది.

'చేదు నిజాలు', 'పరిధి'— ఈ రెండూ కొత్తగా పెళ్ళయిన అబ్బాయిలూ అమ్మాయిలూ చదువుకుంటే, ముందు జాగర్త పడవచ్చు. 'వివాహం'లో కమల స్వయంవరమూ, 'కీనీడ'ల పార్వతి నిర్ణయమూ పాఠకుల్ని ఆశ్చర్యచకితుల్ని చేస్తాయి.

బాల్యంలో స్త్రీ ఊహలు వేరు. యౌవ్వనంలో ఆమె కోరికలు వేరు. మాత అయాక ఆమె ఆలోచనలు వేరు. జీవితంలో పరిపూర్ణత సిద్ధించిన తరువాత ఆమె అభిప్రాయాలు వేరు. వృద్ధాప్యంలో ఆమె ఆకాంక్ష వేరు.

అయినా— స్త్రీమూర్తిలోని నిశ్చితం ఒక్కటే, ఆకాంక్ష ఒక్కటే. ఎక్కడ వున్నా, తన బిడ్డలు సుఖంగా, సంతోషంగా, ఐశ్వర్యంలో, అభివృద్ధితో కలకల్లాడుతూ ఉండాలనేది. 'స్త్రీ' కథాసంపుటిలోని ఒక్కొక్క కథలో స్త్రీ ఒక్కొక్క భంగిమలో మనకి ప్రత్యక్ష మవుతుంది

'స్వయం కల్పితాలు' లో కమల గురువు. 'మరీచిక'లో లలిత జ్ఞాన చక్షువు. 'మానవుడా— దానవుడా'లో పాప బాలయోగిని. 'అనామిక'లో శారద బేల, 'నమ్మలేని నిజం'లో మహాలక్ష్మి దెయ్యం కాదు, దేవత. 'తెరవెనుక'లో పార్వతి ఒక మిధ్యాబింబం. 'సమాంతర రేఖల'లో లలితమ్మ స్వార్థత్యాగి.

పాత్రల సృష్టి, పేర్లు పెట్టడం, సంవిధానం— కథకు జీవమైన ఈ హంగులు శ్రీ ప్రభావతి కథల్లో ఒక సామాన్య ధోరణిలో నడుస్తాయి. ప్రత్యేకత కనిపించదు. సరోజ, కమల, పార్వతి, విశ్వనాధం వంటి పేర్లే మళ్ళీ మళ్ళీ వాడటంతో పాఠకులకు ఆసక్తి తగ్గుతుంది. పైగా ఒక కథను మధ్యలో ఆపి, మళ్ళీ చదవవలసి వస్తే, ఇప్పుడు ఏకథలో ఉన్నాము? అని తబ్బిబ్బు పడటానికి సావకాశముంది.

పాత్రల పేర్లేకాదు, 'ప్లాట్ల'కీ కరువొచ్చిందా అనిపించే ఒక ఘట్టము, - 'భగవాన్!— నేనేమీ కోరను' సంపుటిలో 'వక్రరేఖలు' కథ (పేజీలు 179 నుంచి 190 వరకు) చదివాక, 'స్త్రీ'లోని 'ఆద్యంతాలమధ్య' కథను చదవటం అనవసరం. కారణం— పేర్లూ, వగైరాలుగా మినహా కథంతా అదీ ఇదీ ఒకటే. రచనలో ఇదొక పెద్ద లోపమనక తప్పదు.

కావాలని రచన పెంచుకుపోవటం, అవసరమైనవీ కానివీ వివరాలను ఎక్కడ పడితే అక్కడ గుప్పించడం— కథను కుంటు పరుస్తుంది. బిగి తగ్గించి, జగుప్స కూడ కలిగిస్తుంది. ఉదాహరణకు 'అనాధ' సంపుటిలోని 'వివాహం' కథలో—

"ఒళ్లంతా బడలికగా వుంది ఆమెకు. 'లావెట్రీ'లోకి వెళ్ళొచ్చి కళ్లు మూసుకు పడుకుందామె సన్నగా నిద్రకగాడా పట్టింది" (పేజీ 134) ఈ వివరాల వల్ల ప్రయోజనం? — 'దాసోహం' కథలో మరణ వేదనను పాఠకులు తట్టుకో లేరు.

ఈ రచయిత్రిలో ఒక చిత్రమైన అలవాటు (మేనరిజమ్) కనిపిస్తుంది— "మరో ఆరేళ్ళు గిర్రున తిరిగి పోయాయి. వరలక్ష్మి వరలక్ష్మమ్మగా మారింది" (భగవాన్!— నేనేమీకోరను'. పేజి 201) "మరో నాలుగేళ్ళు గడిచిపోయాయి. విశ్వం విశ్వనాధంగా మారి పోయాడు. పార్వతి పార్వతమ్మగ మారింది!!" ('స్త్రీ': పేజీ 38).

శ్రీమతి ప్రభావతి కలం— — మొత్తంమీద సనాతనత్వం, ప్రాచీన సంప్రదాయాల వేపు మొగ్గు చూపుతుంది. ఏ సంస్య తీసుకున్నా కథావస్తువు తిరిగి తిరిగి చివరికి ఆ గూటికే చేరుతుంది, అభ్యుదయ రచనలను సాగిస్తున్న నేటి రచయిత్రులకగా శ్రీమతి ప్రభావతికీ ఇదే తేడా.

— శివకుమారి

దట్టంగా పెరిగిఉన్న గడ్డం! బక్కచిక్కిన శరీరం! నాలుగేళ్ళనాడు విడిచిన పంచె, పల్చని లాల్చీ! ఆ వేషం ఏమంత దర్పమైనదికాదు. దయనీయమైనదే. ఐనా అడిగితే తప్పేముంది? అడగడం న్యాయమే అధర్మమేమీకాదు. అనుమానాన్ని వదలి ఆ వీధి మొగుదల యింటిముందే నిలబడి అడిగాడు. ఆ ఇల్లాలు అన్నపూర్ణ కాకుంటే ఆకు నిండుకూ అన్నం తెచ్చిపెడుతుందా! ఆశ్చర్యమే మరి! వేడుతున్నది తిరుపతికైనపుడు ఏడుకొండలవాడికామాత్రం కరుణలేకుండా ఉంటుందా? ఎంతో హాయిగా ఆరుబయట వెన్నెల్లో పడుకొన్నాడా రాత్రి. మూడవజాములోనే మేలుకొని చకచకా నడక సాగించాడు సమాధి స్థితిలోని క్రమాను గత సోపానముల వంటి ఏడుకొండల దారివాడు అదృష్టవశాత్తు దైవానుగ్రహంతో ఉన్నట్టుండి ఆత్మసాక్షాత్కారం లభించే మార్గంవంటి దగ్గరి దవదారి. మంగాపురందోవ. శ్రీవారిమెట్టు. అలా అలాపైకివెళ్ళిపోయాడు. అలసట కన్పిస్తేనా! ఆవెప్పుడే ఆహ్వానించింది బంగారుకోనేరు. తలనీలా లివ్వడానికి కష్టం? బిచ్చమెత్తితే తప్పా! భిక్షాటనతో యాత్ర చేసిన వారెందరు లేరు! గంట సేపటికే కష్టానికి కావలసినంతకంటే ఎక్కువ పైసలే లభించాయి. మిగిలిన పది పైసలకు కర్పూరం. చాలు. అదే పదివేలు. తలనీలాలు సమర్పించి బంగారుకోనేరు వద్దకు వచ్చాడు. ఎందరున్నారక్కడ? వారి విశ్వాసాన్ని ఏమనాలి? తానూ వారిలో ఒక్కడు. కోనేటిలో మునిగాడు. ధర్మదర్శనం లభించింది; ఎంత చక్కనివాడు ఏడుకొండలవాడు! సరస్వతి పక్కనే నిల్చొని పాడుతున్నది. అదే పాట. ఆ వీణారవమే! భ్రమా! తిరిగి చూచాడు. ఆమె లేదు. ఎందుకు లేదు? ఉంది. ఉంది. ఆ భావనతోనే హుండీవద్దకు వచ్చాడు. సరస్వతి అన్నదికదా హుండీలో కానుక వెయ్యమని! పెళ్ళినాడు అత్తగారిచ్చిన ఆ ముద్దుటుంగరాన్ని అందుకే ఉంచుకొన్నాడేమో! భానుమూర్తి ఉంగరాన్ని హుండీలో వేశాడు. సరస్వతి చిరునవ్వుతో సాక్షాత్కరించింది. ఎంత మదినమిది!

ఆకాశగంగ

(23 వ పేజీ తరువాయి)

ఇంకేముంది? ఆకాశగంగ! అన్నంమాటనే మరచిపోయాడు. ఆకలి ఉంటేనా? ఒక్క ఊపుతో ఆ దిక్కుకేసి నడిచాడు. అదే... ఆ.. ఆకాశగంగ! ఆ చిన్నిజలపాతస్వరం సరస్వతి మధురగళాన్నే గుర్తుకు తెస్తున్నది. 'సరస్వతీ! స్నానంచేస్తున్నాను. ఆకాశగంగలో స్నానంచేస్తున్నాను. అన్ని పాపాలు పోయినట్లేనా?' అన్నాడు ప్రయత్నంగా భానుమూర్తి. సరస్వతి కిలకిలమని నవ్వుతున్నది. ఆకాశగంగ గలగలమని దుముకుతున్నది. ఆమె శ్రుతులను మీటి ఆలాపిస్తున్నది, 'ఏడుకొండలవాస' అదే పాట.

భానుమూర్తి బట్టలు పిండుకొన్నాడు. లాల్చీ నాలుగు గోచీలైంది. అక్కడే అతి సమీపంలో వటవృక్షచ్ఛాయలో ఆశీనుడయ్యాడు. ఎవరో యాత్రికులు ఆ ముందుంచిన దేదో తనకు తోచినపుడు తింటాడు. ఉదయ సంధ్యల్లో నియమంతప్పక ఆకాశగంగలో మునుగుతూ నేవుంటాడు. పాపం! ఆ తల్లితండ్రు లెలా ఊహించార్లో? జైలునుండి వెళ్ళిపోయాడని తెలిసి పసిబట్టినట్లు ఏడుకొండల నెక్కి వేంకటేశ్వరుని దర్శించి ఆకాశగంగలో సుస్నాతులై ఆ పరిసరాలను గాలిస్తున్నారు

భానుమూర్తి వచ్చాడు. స్నానం చేస్తున్నప్పుడే గుర్తించి కౌగలించుకొన్నది తల్లి. చక్రపాణి ఎంతో ఆప్యాయంగా పలకరించాడు. అతడు మాట్లాడలేదు. ఎంత బ్రతిమలాడినా మాట్లాడితేగా? ఆ సమీపంలో కూర్చున్న సాధువు చెప్పారు, 'ఆయన మహాయోగి. ఎందుకు ఇబ్బంది పెడతారు? ఎవరితోనూ మాట్లాడడని. 'నేను తల్లినే, నేను తండ్రినే' అని మొత్తుకొన్నారిద్దరూ. ఎవరో బిచ్చగాడు తంబుర మీటుతున్నాడు.

'తల్లి ఎవరో తండ్రి ఎవరో తనయుడెవరో మనసా!

తాను ఎవరో దైవమెవరో కానగలమా మనసా!

ధర్మమేదో న్యాయమేదో సత్యమేదో మనసా' పాట విన్పిస్తూనేవుంది. ఆకాశగంగ ప్రణవస్వరంలో క్రమక్రమంగా లీనమవుతున్న ఆ పాటతోపాటు చక్రపాణి మంచు కరిగినట్లు ద్రవించిపోతున్నాడు. జానకమ్మ సెలయేరు ప్రవహించినట్లు స్రవించిపోతున్నది.

పద్మాసనాశీనుడైన భానుమూర్తి దక్షిణామూర్తి భాతి జ్వాజ్వల్యమానుడై భాసిస్తున్నాడు వటవృక్షచ్ఛాయలో.

సరస్వతి కంఠస్వరం మాత్రం ఆకాశగంగ గలగలారవములో స్పష్టంగా విన్పిస్తున్నది.

'ఏడుకొండలవాస శ్రీ వేంకటేశ

అలిమేలుమంగా ఓ ఆకాశగంగా! ఆకాశగంగా! ఆకాశగంగా.'



ప్రపంచ రికార్డును సృష్టించిన భారత క్రికెట్ బృందం

జనవరి 27, శనివారంనాడు ఇండియా—ఆస్ట్రేలియా క్రికెట్ టెస్టు కామెంటరీ రేడియోమీద వింటున్నాను. నాతోపాటు వింటున్న వారితో గెలుపు వస్తుందా రాదా అని చర్చిస్తున్నాను. అప్పటికి మనజట్టు 160 కి రెండు వికెట్లు పోగొట్టుకుంది. అయినా మా స్నేహితుడు ఒకతను మనవాళ్ళు 180 కే అందరూ అవుటు అయినా ఆశ్చర్య పడనక్కరలేదన్నాడు! మనవారి బాటింగ్ అంత వింతగా ఉంటుంది. ఒక్కొక్కసారి బాగాఉంటుంది, మరోకసారి మరీ అధ్వాన్నంగా ఉంటుంది. చివరికి భారతదేశపుజట్టు 268 కి కాళ్ళు జాపేసింది.

అసలు ఈ మొత్తమయినా పాటవుడీనవాబు, జయసింహాలు బాగా ఆడటంవల్లనే సాధ్యం అయింది.

జయసింహాని మొదటి జాబితాలో వెయ్యకపోవటం అన్యాయం. తర్వాత బదిలీగా తీసుకువెళ్ళి ఆడమన్నందుకు అతను తన యోగ్యతని బ్రహ్మాండంగా రుజువుచేసుకున్నాడు. ఈ టెస్టులో అతనొక్కడే శతం చేశాడు.

భారతదేశపుజట్టు కలిసి కట్టుగా పనిచెయ్యటం లేదు-ఎప్పుడో అబీద్ ఆలీ, సుర్తీ, వడేకర్, పాటవుడీలు ఉజ్వలంగా ఆడేస్తూ ఉంటారు. ఇదే ఒకపద్ధతిలో జరిగితే మనజట్టు ప్రపంచంలో ఏజట్టుతోనయినా సరితూగ గలదనటంలో సందేహం ఏమిటి? బాటింగ్ చేసేటప్పుడూ కొంచెం నిదానం అవసరం, మన ఆటగాళ్ళకి.

మదరాసులో ఒకసారి ప్రపంచంలో కెల్లా గొప్పజట్టుని, వెస్టిండీస్ జట్టుని, భారతదేశంటీమ్ ఓడించి ఉండేది. మన ఆటగాళ్ళు అతిముఖ్యమయిన కాచ్‌లు కొన్నిటిని వదిలేశారు. ఇక సిడ్నీ టెస్టులో జయసింహా, సుర్తీలు ఒకరితో ఒకరు సహకరించలేదు సరికదా చాలా అసహ్యంగా ఆడారు. కూపర్ 40 లో ఉండగా అతనికాచ్ ఒకటి వదిలేశారు. అతను కాస్తా 165 చేసి మరీ నిష్క్రమించాడు.

కొందరు భలేగా బాట్‌చేసి వెళ్ళిపోతే చాలదు. అందరు ఆటగాళ్ళూ ఒకరి నొకరు అర్థం చేసుకుని పట్టుదలతో ఆడాలి.

అసలు జట్టుని ఎన్నుకొనటంలోనే ఎన్నో అవకతవకలు; మంచి 'స్పిన్'కల ప్రసన్నతో బాటు ఎస్. వెంకటరాఘవన్‌నికూడా తీసుకుని ఉంటే బాగుండేది. అతన్ని జయసింహాని తీసుకుని శాస్త్రి నా సుబ్రహ్మణ్యాలని వదిలేసి ఉండవచ్చు.

ఇక మన ఫీల్డింగ్ సంగతి సరేసరి.

సిడ్నీ టెస్టులో ఆస్ట్రేలియా 317, 292 చెయ్యగా భారతదేశం 268, 177 చేసింది.

నాలుగు టెస్టులనీ పోగొట్టుకుని భారతదేశం మంచి ప్రపంచ రికార్డునే సృష్టించింది. న్యూజిలాండులో 4 టెస్టులు ఉన్నాయి. ఏమవుతుందో చూడాలి...

* * *

ముఖర్జీ కన్నా ప్రేమ్‌జిత్‌లాల్ గట్టి ఆటగాడని నేనెప్పుడూ అంటూనే ఉంటాను. నేషనల్ చాంపియన్‌షిప్‌లో రుమేనియా దేశపు టిరియాక్‌ని ఓడించి నా అభిప్రాయాన్ని బలపరిచాడు లాల్! డబుల్స్‌లో లాల్, ముఖర్జీలు టిరియాక్ వస్తానెలతో ఓడిపోయారు.

మూడవసారి వరుసగా జూనియర్ బిరుదుని ఆనంద్ అమృతరాజ్ (మదరాసు) గెలుచుకున్నాడు.

—కె. ఎస్. నరసింహన్



పశ్చిమ జర్మనీలో ఏటా జరిగే తాతయ్యల పరుగు పందెం (5000 మీటర్ల) లో ఈ యేడు ఆస్ట్రియా, స్విట్జర్లాండ్, స్వీడన్, కొలంబియా, ప. జర్మనీలకు చెందిన 55-75 యేళ్ల వృద్ధులు పాల్గొన్నారు. విజయవంతంగా నిర్వహించబడుతున్న ఈ తాతయ్యల పరుగుపందేన్ని పురస్కరించుకొని, పశ్చిమ జర్మనీ అమ్మమ్మల—బామ్మల పరుగుపందాన్ని నిర్వహించటానికి నిర్ణయించింది.

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

